Vol IX

No. 6

16th July, 1960

(Saturday)

25th Ashadha 1882

ANDHRA PRADESH LEGISLATIV ASSEMBLY DEBATES

Official Report

PART II-Proceedings other than Questions and Answers.

CONTENTS

	PAGES
Business of the House	415
Calling attention to matters of urgent Public importance.	
re: Supply of water from Musi Project.	416
re: Breaches in the Madannapeta tank bund. ...	417-4
re: Redressing grievances of the people of Satyavedu Taluk	419-4:
re: Death of a patient and ten other patients becoming unconscious in Sarojinidevi Hospital .. .	421-4.
Papers laid on the Table of the House ...	424
re: Notification issued under Section 11 (1) of the Madras Motor Vehicles Taxation Act, 1931	
re: Notification issued under Section 11 (1) of the Madras Motor Vehicles Taxation Act, 1931	
Presentation of the Eleventh Report of the Committee on Estimates.	424
Presentation of the Second Report of the Committee on Government Assurances.	425
Government Bills:	
The Hyderabad Municipal Corporations (Andhra Pradesh Amendment) Bill, 1960. — Not concluded ...	425-45
Message from the Council:	
re: The Hyderabad Municipal Corporations (Andhra Pradesh Amendment) Bill, 1960. ...	455
Government Bills:	
The Hyderabad Record of Rights in Land Regulation (Andhra Pradesh Amendment) Bill, 1960. — Referred to the Regional Committee. ...	455-46
The Andhra Pradesh Tenancy Bill, 1960. — Referred to the Joint Select Committee. ...	463-47

Note:—* at the commencement of the speech denotes confirmation not received in time from the Member.

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[*Part II – Proceedings other than Questions and Answers*]

OFFICIAL REPORT

Twentieth day of the Tenth Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Saturday, the 16th July, 1960.

The House met at Half Past Eight of the Clock.

(*Mr. Speaker in the Chair*)

[Questions and Answers.]

(See Part I.)

BUSINESS OF THE HOUSE

ఒక గౌరవ సభ్యుడు : గుంటూరు మార్కెటింగ్ సొసైటి గురించి ఒక గంట discussion allow చేయమని కోరాము అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ :- లేదు. కొట్టేశాము. High schools లోను, Colleges లోను చదివే పిల్లలకు జీతం 6 మాసాలది చెల్లించవలసి వస్తోందనో ఏదో మౌలా సాహెబ్ గారు అన్నారు. అది మంత్రిగారికి refer చేశాను. అందువల్ల మౌలా సాహెబ్ గారు వెళ్ళి విద్యాశాఖా మంత్రిగారిని కనుక్కోవలసినదని చెపుతున్నాను. ఇక్కడ మళ్లీ వేరే అక్కరలేదు.

*శ్రీ కె. యల్. నరసింహారావు (ఎల్లందు-జనరల్) :- విద్యార్థులను 6 నెలలు జీతము కట్టమని వత్తిడి చేస్తున్నారు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ :- చూస్తారు. కావలసిన వారు వెళ్లి మంత్రి గారిని అడగండి. తరువాత మూసీ ప్రాజక్టు-నీటి సరఫరా తీర్మానము గురించి 74 వ నిబంధన క్రింద బి. నరసింహారెడ్డి గారు మాట్లాడుతారు.

Calling Attention to Matters of Urgent Public Importance: re: Supply of water from Musi Project.

*శ్రీ బి. నరసింహారెడ్డి (సూర్యాపేట-జనరల్):- అధ్యక్షా, మూసీ ప్రాజక్టు 1954లో ఆరంభమయినది, ఇది medium size project. 1956లో పూర్తి చేయవలసినది ఇంతవరకు పూర్తి కాలేదు. ప్రతి సంవత్సరం కొన్ని వేల ఎకరాలకు నీరు ఇస్తామని ప్రభుత్వము వారు చెప్పడం, దాని వల్ల రైతులు వందల కొలది ఎకరాలను సేద్యమునకు సిద్ధము చేసుకొని తయారుగా వుండడము, తరువాత నీరు అందక పోవడము వల్ల ఆ సేద్యమంతా పాడై పోయి రైతులు నష్ట పడడము గత 5 సంవత్సరాలుగా నడుస్తున్న వ్యవహారము. ఈ సంవత్సరం కలెక్టరు ప్రకటన ప్రకారము కనీసము 10 వేల ఎకరాలకు నీరు ఇవ్వవలసి వుంటుంది. ఇటీవల కలెక్టరు అధ్వర్యాన అక్కడున్న అధికారులు సమావేశమై ఈ ప్రాజక్టు క్రింద జూన్ 8 నాటికి కనీసము 10 వేల ఎకరాలకు నీరు అందిస్తామని చెప్పారు. రైతాంగము పెద్ద ఆశతో సేద్యానికి సిద్ధము చేసుకొన్నారు. ఇంతకు ముందు మెట్ట సేద్యము చేస్తున్న భూములు అవి. మెట్ట సేద్యము ఆపివేసి తరి కోసము గట్లు కట్టుకొని సిద్ధముగా వున్నారు. కాని నీరు అందడములేదు. ఏమైన నీరు అందుతున్నట్లయితే ఇంతకు ముందు సహజముగా వున్న-పరే కాల్వలు అంటాము-పరే కాల్వలనుంచి నీరు అందు తున్నది. కాని ప్రాజక్టు కట్టలో reserve చేయబడిన నీరు అందడంలేదు. ఈ పరే కాల్వల నుంచి వచ్చేనీరు సరిపోవడంలేదు. దీనికి కారణము ఏమిటని ఈ మధ్య మేము కొంత రము అక్కడకు వెళ్ళినపుడు చూడడము తటస్థించింది. అక్కడితలుపులు నిర్మాణము పూర్తి కాలేదు. ఆ తలుపుల నిర్మాణము పూర్తి కానందువల్లనీరు reserve చేయబడి వుండలేదు. ఈ మధ్య ఆ కాల్వలను బాగు చేశారను కోండి. చేసినప్పటికి ఈ పరే కాల్వలు మాటి మాటికి చెడి పోవడము, అవసరానికి ఏ మాత్రము సరిపోవక పోవడము జరుగుతున్నది. కాబట్టి తలుపుల నిర్మాణము వెంటనే పూర్తి చేయాలి.

*పబ్లిక్ వర్క్స్ శాఖ మంత్రి (శ్రీ ఎ. సత్యనారాయణరాజు) :- అధ్యక్షా, ఈ statement చదివేటప్పుడు ఒక్క మాట మాత్రము వారికి తమ ద్వారా మనవి చేస్తున్నాను. వారు అన్నట్లు క్లిష్ట పరిస్థితి, ప్రమాద పరిస్థితి మాత్రం ఏమీలేదు. మూసీ ప్రాజక్టు పని జరుగు తున్నది. ప్రస్తుతమున్న కొద్ది నీటి యొక్క నిల్వ సాగుకు ఉపయోగపడుతున్నది. 1958-59 లో 2500 ఎకరాలకు, 1959-60లో 6 వేల ఎకరాలకు నీరు ఇవ్వడం జరిగింది. అసలు 10 వేల

ఎకరాలకు నీరు సప్లయి చేయవలసిన అవసరమున్నది. **1959–60**లో ఇంత తక్కువ విస్తీర్ణానికి నీరు లభించుటకు కారణము నదిలోకి నీరు ఆలస్యముగా రావడమే తప్ప మరొకటి కాదు. కుడివైపు కాల్వకు **27-6-59**న, ఎడమ వైపు కాల్వకు **12-7-59** న నీరు వదిలి నప్పటికి **21-8-59** వరకు supply position చాలలేదు. కారణము ఏమంటే నదిలోకి నీరు **20-8-59**న మాత్రమే వచ్చింది. ఆ కాలము నాటికి ఎంత విస్తీర్ణమునకు నీరు సరిపోతుందో అంత విస్తీర్ణమునకే నీటిని పరిమితి చేయవలసిన అవసరము కల్గింది. **1960–61**లో గత సంవత్సరము కంటె ఎక్కువ నీటిని నిల్వచేయ వచ్చునని భావించ బడుతోంది. జులై మాసములో కురిసిన వర్షము వల్ల నదిలో నీటిస్థితి అభివృద్ధిగా ఉంది. కాని దరిమిలా కొంత నీరు తగ్గిపోయింది. నదిలో ప్రవాహం అభివృద్ధి అయిన ఎడల **15** వేల ఎకరాలకు నీరు ఇవ్వవలెనని అంచనా వేస్తున్నారు. రిజర్వాయరు పెద్ద కాచ్‌మెంట్, ఇంటర్‌సెప్టెడ్ కాచ్‌మెంట్ కలిగి వుండటం వల్ల నదిలో ప్రవాహం ఆగష్టు నెలలో కొంత అభివృద్ధి కావచ్చునని ఆశించబడుతున్నది. ప్రాజెక్టు యొక్క డైవర్షన్ పని బాగా నడుస్తోంది. అందుచేత నదిలో ప్రవాహం సిద్ధంగా వున్నప్పుడు సాగుబడి అభివృద్ధి అవుతుంది. డామ్ నిర్మాణము పూర్తి అయినప్పుడు రైతులకు వారు పైరులు సకాలంలో వేసుకొనటానికి ప్రభుత్వం చాలినంత నీరు ఇవ్వగల్గుతుందనేది సుస్పష్టం.

re : *Breaches in the Madannapeta Tank Bund.*

*శ్రీ ఎన్. వి. కె. ప్రసాద్ (చెన్నూరు):- వరంగల్లు జిల్లాలో మూడు లేక్స్ వున్నాయి; తరువాత బిగ్గెస్ట్ టాంక్ మాదన్నపేట చెరువు, నరసంపేట తాలూకాలో వుంది. దీని క్రింద **3** వేల ఎకరాలు సాగుబడి అవుతుంది. దానికి గత సంవత్సరం కొన్ని బలహీనతలు ఏర్పడటంవల్ల రిపేర్లు చేయాలని నిర్ణయించారు. దానిని కంట్రాక్టు ఇస్తే ఆ కంట్రాక్టరు నుంచి బినామీ కంట్రాక్టరు రాధాస్వామి అనే ఆయన నిర్వహిస్తూ వచ్చారు. ఆయన రిపేరు చేయటానికి మెట్ట కాలువ యొక్క తూమును బద్దలు కొట్టి రిపేరు చేయకుండా అదే విధంగా వుంచటం జరిగింది. దానిని రిపేర్ చేయటం కోసం మట్టిని త్రవ్వి రిపేరు చేయక పోవటమే కాక ఆ గోతులు పూడ్చటం కూడ జరగలేదు. జులైలో పెద్ద వర్షం పడటం వల్ల మెట్టకాలువ యొక్క తూము కొట్టుకు పోవటమే కాక మత్తడికి కూడ చాల నష్టం కల్గింది. మెట్ట కాలువ తూము కొట్టుకు పోవక నీరు ప్రవహించకపోతే అసలు చెరువుకే ప్రమాదం ఏర్పడే పరిస్థితి వుండేది. ప్రభుత్వం తరఫున, డిపార్టుమెంటు వారు రాధాస్వామి అనే బినామీ కంట్రాక్టరు

తరఫున పని చేస్తున్న వారికే తిరిగి పని అప్పగించారు. వారు సక్రమంగా చేయరని రైతులు ఆందోళన చెందుతున్నారు. మెట్ట కాలువ ద్వారా సక్రమంగా నీరు రాకపోవటం వల్ల దాదాపు 700 ఎకరాలు నష్ట పడినవి. పెద్ద వర్షం పడితే చె వు కూడ దెబ్బ తినే ప్రమాదం వుంది. ప్రభుత్వం వారు అవసరమైన చర్యలు తీసుకోవాలి. దానికి అసలు బాధ్యులెవరో విచారణ చేయించి వారిపై తగిన చర్యలు తీసికోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. సత్యనారాయణరాజు : మాదన్నపేట పెద్దచెఱువు అత్యవసర మరమ్మత్తుల కోసమని **20,700** రూపాయలు అంచనా మంజూరు చేయబడింది. ప్రస్తుతం వున్న నిబంధనల ప్రకారం సదరు పని పంచాయితీబోర్డు ప్రెసిడెంటు గారికి ఇవ్వబడింది. పంచాయితీబోర్డు తరఫున ఒక ఆయకట్టుదారు పని చేయు చున్నాడు. అంచనాలో నమోదు చేయబడిన పని వర్షాకాలం రాకముందే పూర్తి చేయుటకై **2-5-60**న మార్క్ అవుట్ చేయబడింది. పంచాయితీబోర్డు ప్రెసి డెంట్ తరఫున పని చేసే ఆయకట్టుదారు ఈ క్రింద ఉదహరించిన పనులను **25-6-60** తేదీలోగా చేయగలిగినాడు.

1. **494** యూనిట్లకు గానూ **250** యూనిట్లకు పైగా పాత రివెట్ మెంట్లు తీసివేసి కొత్త రివెట్ మెంట్లు అమర్చటం జరిగింది.

2. రెండవ నెంబరు తూము దగ్గర మరమ్మతు చేయటం, కట్టింగ్, మరియు తిరిగి కూర్చటం కూడా జరిగింది.

3. మూడవ నెంబరు తూము దగ్గర కట్టను త్రవ్వటం **12-6-60** నాటికి పూర్తయినది.

4. మాన్‌సరీవర్క్ చేయటానికి మట్టి, రాయి, సున్నము వగైరా మెటీ రియల్ ప్రోగుచేయటం జరిగింది. త్రవ్విన భాగం దగ్గర ఒక రింగ్ బండ్‌ను నిర్మించటం కూడా పూర్తి అయినది. **26-6-60** తేదీ రాత్రి 8 గంటల నుండి **10** గంటలవరకు ఎన్నడూ అనుకోనంత పెద్ద వర్షం దాదాపు **4** అంగుళముల వర్షం ఆ ప్రాంతంలో కురి సింది. ఇంత పెద్ద వర్షం కురియటంవల్ల తూము ముందు వేయబడిన రింగ్ బండ్ కొట్టుకుపోయింది. దానివల్ల కట్ట యొక్క గండి ఎక్కువ వెడల్పు అయినది. కట్ట మొదట త్రవ్వినప్పుడు గండి క్రింద భాగం **10** అడుగుల వెడల్పు, పై భాగం **30** అడుగుల వెడల్పువుంది. ఈ వర్షంవల్ల పై భాగం వెడల్పు **60** అడుగులు అయినది. ఈ విషయం

తెలియగానే మహబూబాబాద్ ఇరిగేషన్ అసిస్టెంట్ ఇంజనీరు పనిని స్వయంగా తనిఖీచేసి 27-6-60 నాటికి మరల రింగ్‌బండ్‌ను వేయించారు. దానికి కారణం పెద్ద వర్షం కురియుటం తప్ప వేరుకాదు. పంచాయితీబోర్డు ఏజెంట్ డిపార్టుమెంటువారు కదేపదే ఇచ్చిన ఆదేశాలను పాటించకపోవటంవల్ల, ఆ కారణం చేత ఆయకట్టును రక్షించు నిమిత్తం తన స్వంత ఖర్చుతో రింగ్‌బండ్‌ను వేయవలసింపెగా కోరటం అయినది. వరంగల్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు 28-6-60వ తేదీని, 2-7-60వ తేదీని పనిని తనిఖీచేసి ఆయకట్టు సురక్షితంగా వుండటానికి అన్ని కట్టుబాట్లు, అనగా రింగ్‌బండ్‌ను వేయుటకు ఏజెంట్ ఏర్పాట్లు చేసినాడని రిపోర్టు పంపించారు. దాని వల్ల జరిగిన నష్టం యొక్క అంచనా, దరిమిలా జరిగిన మరమ్మతుల అంచనా చీఫ్ ఇంజనీరుగారు ఇంకా పంపలేదు, పంపిన వెంటనే అవసరం అయితే సభవారికి తెలియజేస్తాము.

re: Redressing Grievances of the People of Satyavedu Taluk

*శ్రీ పి. గోపాలురెడ్డి (సత్యవీడు-జనరల్):- అధ్యక్షా, తమకు బాగా తెలుసు. 1-4-60న సత్యవీడు తాలూకా ఆంధ్రప్రదేశ్‌లో చేరినప్పుడు ఆ ప్రాంతంలో మీరు వున్నారు. డిప్యూటీ చీఫ్ మినిష్టరు గారు, ఎ. సి. సుబ్బారెడ్డి గారు వున్నారు. 7 ఏండ్లనాడు విడిపడిన పిదప ఆంధ్ర రాష్ట్రంలో చేరాము. ఇక 'మాకు కావలసిన సౌకర్యాలు మాకు వస్తాయి' అని ఆ ప్రాంతంలోని ప్రజలందరు తమ ముందు ప్రదర్శించిన ఉత్సాహాన్ని తమకు జ్ఞాపకం చేస్తున్నాను. వారు మీకు సమర్పించింది పూలమాలలు కావు. వారు తమ ఉత్సాహాన్నే ఆ రూపంలో ప్రదర్శించారు. ఆ సమయంలో తమరు, డిప్యూటీ చీఫ్ మినిష్టరు గారు ఆ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తమకు, ప్రభుత్వానికి జ్ఞాపకం చేయవలసివుంది. వారి కోర్కెలను సవినయంగా విని కలెక్టరు ద్వారా తగు రిపోర్టులు వెంటనే పంపినట్లయితే కావలసిన పద్దులను ప్రభుత్వం శాంక్షన్ చేసి వెంటనే పనులు జరిగేటట్లు చేస్తుందని ఆనాడు చెప్పారు. ఆ ప్రకారం జిల్లా కలెక్టరు రెండు సమావేశాలు జరిపి ఏప్రిల్, మే నెలలో తగురీతిగా ఆరోగ్యం గురించి కాని, ఎగ్రికల్చరల్‌కు సంబంధించినవి కాని, లేదా ప్రజలకు ఇతరత్రా కావలసిన సౌకర్యాల గురించి ఒక రిపోర్టును పూర్తిగా పంపటం జరిగింది. అది ప్రభుత్వానికి పంపి సుమారు రెండు నెలలు దాటినది. పి. డబ్ల్యు. డి. మంత్రిగారు నిన్న మొన్న జరిగిన సమావేశాల్లో అర్నియార్ ప్రాజెక్టు సిటివిభాగం విష

యంలో ఒక సమావేశంలోనే స్థిరమైన స్థాయికి తీసుకు వచ్చినందుకు వారిని నేను అభినందిస్తున్నాను. విద్యా మంత్రిగారు, జిల్లా పరిషత్ అధ్యక్షులు కోరిన కోర్కెపై రెండు మిడిల్ స్కూల్స్ ఇవ్వటం జరిగింది. అందుకు వారిని కూడ అభినందిస్తున్నాను. కాని వారు ఒక విషయం అంగీకరించకుండా వుండటం శోచనీయం. ఒకేసారి హైస్కూలు కావాలని మంగలాపురంవారు ఇచ్చిన విజ్ఞప్తిని పునః పరిశీలించి ఉత్తర్వులు జారీ చేస్తారని నమ్ముతున్నాను.

మద్రాసు రాష్ట్రము, ఆంధ్రరాష్ట్రము వేరువేరు అవుతాయని ఆరేడు సంవత్సరములుగా ఆందోళన సాగుతూ వచ్చిన సందర్భములో సత్యవీడు, వరదాయపాలెం ప్రాంతములో కొన్ని గ్రామాలు అటు పోతాయో, ఇటు వస్తాయో తెలియక అక్కడ ఒక బావి గాని, స్కూలుగాని, రోడ్డుగాని, co-operative society ఏర్పాటు చేయడముగాని ఏదీ చేయకుండా చాల అనాదారణతోను, అనుమానముతోను విడిచి పెట్టిన ప్రాంతాలు వున్నవి. అందులో ముఖ్యంగా సత్యవీడుతాలూకాలో నాలుగు ఫిర్కాల గ్రామాలకు అలాంటి పరిస్థితులు ఏర్పడినవి. నేను ఆ ప్రాంతములో పర్యటన చేసిన సమయములో ఈ విషయములు అన్నీ నాకు తెలిసినవి. 1953 వ సంవత్సరములో ఆంధ్ర రాష్ట్రము ఏర్పాటు చేయకముందే electricity విస్తరణ కోసము lines వేయడము, స్థంభములు పాతడము, తీగలు లాగడమువరకు జరిగింది. Transformers మాత్రము ఏర్పాటు చేయలేదు. ఆంధ్రరాష్ట్రము ఏర్పడిన తరువాత ఆ electric స్థంభాలు, లైనులు ఇప్పటి దాకా అట్లాగే విడిచి పెట్టారు. ఆ గ్రామాలు ఎంతటి అనాదరణతో విడిచి పెట్టబడినవో మంత్రి వర్గము గుర్తిస్తారని ఆశిస్తున్నాను. మొన్న నేను తిరుత్తని నుంచి వస్తుంటే అక్కడ ప్రజలు మొరపెట్టుకున్నారు. ఇరవై లక్షల దాకా electricity క్రింద, agriculture loans క్రింద ఖర్చు మద్రాసు ప్రభుత్వమువారు ఆ రాష్ట్రమునకు చెందిన గ్రామాలకు ఖర్చు చేస్తూ ఉంటే, మన ప్రభుత్వము అక్కడ ఏలాంటి improvement చేయకుండా ఉండడము చాల అన్యాయముగ ఉన్నది. ప్రభుత్వానికి ఎన్నో పిటీషనులు కూడ పంపుకున్నారు. ఇంతవరకు ప్రభుత్వము ఏలాంటి చర్య కాని, శాంక్షనుగాని చేయలేదు. ఇలాంటి పరిస్థితులు ఉండడమువల్ల ప్రజలు ఎంతో నిరుత్సాహముతో ఉంటున్నారు. వారు పంపిన పిటిషన్సు మీద ప్రభుత్వము ఎందువల్ల చర్యతీసుకో లేదో అర్థము కాలేదు. ప్రభుత్వోద్యోగులు ప్రభుత్వమువారి శాంక్షను కోసము ఎదురు చూస్తున్నారు. ఏలాంటి improvements చేయాలన్నా ప్రభుత్వానికి డబ్బు ప్రధానము గనుక, ఈ విషయములో special allotment అయినా

యంలో ఒక సమావేశంలోనే స్థిరమైన స్థాయికి తీసుకు వచ్చినందుకు వారిని నేను అభినందిస్తున్నాను. విద్యా మంత్రిగారు, జిల్లా పరిషత్ అధ్యక్షులు కోరిన కోర్కెపై రెండు మిడిల్ స్కూల్స్ ఇవ్వటం జరిగింది. అందుకు వారిని కూడ అభినందిస్తున్నాను. కాని వారు ఒక విషయం అంగీకరించకుండా వుండటం శోచనీయం. ఒకేసారి హైస్కూలు కావాలని మంగళాపురంవారు ఇచ్చిన విజ్ఞప్తిని పునః పరిశీలించి ఉత్తర్వులు జారీ చేస్తారని నమ్ముతున్నాను.

మద్రాసు రాష్ట్రము, ఆంధ్రరాష్ట్రము వేరువేరు అవుతాయని ఆరేడు సంవత్సరములుగా ఆందోళన సాగుతూ వచ్చిన సందర్భములో సత్యవేడు, వరదాయపాలెం ప్రాంతములో కొన్ని గ్రామాలు అటు పోతాయో, ఇటు వస్తాయో తెలియక అక్కడ ఒక బావి గాని, స్కూలుగాని, రోడ్డుగాని, co-operative society ఏర్పాటు చేయడముగాని ఏదీ చేయకుండా చాల అనాదారణతోను, అనుమానముతోను విడిచి పెట్టిన ప్రాంతాలు వున్నవి. అందులో ముఖ్యంగా సత్యవేడుతాలూకాలో నాలుగు ఫిర్కాల గ్రామాలకు అలాంటి పరిస్థితులు ఏర్పడినవి. నేను ఆ ప్రాంతములో పర్యటన చేసిన సమయములో ఈ విషయములు అన్నీ నాకు తెలిసినవి. 1953 వ సంవత్సరములో ఆంధ్ర రాష్ట్రము ఏర్పాటు చేయకముందే electricity విస్తరణ కోసము lines వేయడము, స్థంభములు పాతడము, తీగలు లాగడమువరకు జరిగింది. Transformers మాత్రము ఏర్పాటు చేయలేదు. ఆంధ్రరాష్ట్రము ఏర్పడిన తరువాత ఆ electric స్థంభాలు, లైనులు ఇప్పటి దాకా అట్లాగే విడిచి పెట్టారు. ఆ గ్రామాలు ఎంతటి అనాదరణతో విడిచి పెట్టబడినవో మంత్రి వర్గము గుర్తిస్తారని ఆశిస్తున్నాను. మొన్న నేను తిరుత్తని నుంచి వస్తుంటే అక్కడ ప్రజలు మొరపెట్టుకున్నారు. ఇరవై లక్షల దాకా electricity క్రింద, agriculture loans క్రింద ఖర్చు మద్రాసు ప్రభుత్వమువారు ఆ రాష్ట్రమునకు చెందిన గ్రామాలకు ఖర్చు చేస్తూ ఉంటే, మన ప్రభుత్వము అక్కడ ఏలాంటి improvement చేయకుండా ఉండడము చాల అన్యాయముగ ఉన్నది. ప్రభుత్వానికి ఎన్నో పిటిషనులు కూడ పంపుకున్నారు. ఇంతవరకు ప్రభుత్వము ఏలాంటి చర్య కాని, శాంక్షనుగాని చేయలేదు. ఇలాంటి పరిస్థితులు ఉండడమువల్ల ప్రజలు ఎంతో నిరుత్సాహముతో ఉంటున్నారు. వారు పంపిన పిటిషన్ను మీద ప్రభుత్వము ఎందువల్ల చర్యతీసుకోలేదో అర్థముకాలేదు. ప్రభుత్వోద్యోగులు ప్రభుత్వమువారి శాంక్షను కోసము ఎదురు చూస్తున్నారు. ఏలాంటి improvements చేయాలన్నా ప్రభుత్వానికి డబ్బు ప్రధానము గనుక, ఈ విషయములో special allotment అయినా

చేసి శాంతను చేయవలసిందిగా కోరుతున్నాను. నేను ఈ విషయము కొరకే special గా motion ఇచ్చాను గనుక ముఖ్యమంత్రిగారు శీఘ్రంగా పరిశీలించి ఉత్తరువులు పంపిస్తారని, అక్కడ ప్రజలకు సహాయము చేస్తారని ఆశిస్తున్నాను. ప్రభుత్వము మీద ప్రజలకు నమ్మకం కుదరవలెనంటేముందు ఈ పనులు చేయించవలసిందిగా కోరుతూ ఈ motion ను ప్రతిపాదిస్తున్నాను.

**The Chief Minister (Sri D. Sanjivayya):* Mr. Speaker, Sir, the hon. Member, Sri P. Gopalu Reddy is well aware of the fact that most of the villages of the newly constituted Satyaveedu taluk were transferred from the Madras State on 1-4-1960, i. e. only three months ago, to Andhra Pradesh under the Andhra Pradesh-Madras (Alteration of Boundaries)Act, 1959. Thus, it would not be possible to take up the actual execution of development works within a short period as any development must inevitably take some time. The Collector of Chittoor reported that most of the demands of the people of that taluk could be met from the funds allotted for Chittoor district. He has also submitted proposals to the concerned departments. All the concerned departments have been asked to give immediate attention to these proposals. Thus, there is no delay on the part of the Government in dealing with such proposals. And it has not been brought to my notice so far that some of the officers and village officers serving in Satyaveedu taluq have not been receiving their salaries. The Collector is however being asked to arrange payment of the salaries of any employees who for some reason may not have received them.

re: Death of a Patient and Ten other Patients becoming unconscious in Sarojinidevi Hospital.

మిస్టర్ స్పీకర్ :—ఈ విషయమును గురించి reconsider చేశాను. Hospital లో ఏదో injection వల్ల ఎవరో ఒకరు చనిపోయినారని తెలిసింది. But we should not create a scare against an efficient and leading Doctor. ఇది మంత్రిగారి ఎదుట ఉన్నది గనుక దీనినిగురించి ఏమి చేయతగినది వాళ్లే చూచుకుంటారు. అక్కడికి విశ్వేశ్వరరావు వెళ్ళితే

ఈ విషయమును గురించి ఎవరో చెప్పారట. ఎవరో చెప్పిన మాటలు వినివచ్చి ఈ motion ను ఇక్కడ ఇచ్చారు. దానికి మంత్రిగారు సమాధానము చెప్తారు. We should not create a scare efficient and leading doctors.

**The Minister for Public Health and Medical (Sri P.V. G. Raju)*:-I am prepared to read a statement, if you agree.

Sri V. Visweswara Rao (Mylavaram):- Mr. Speaker, Sir, I have a personal explanation in this matter.

Mr. Speaker :- No, please take your seat. ఇలాంటి విషయములను గురించి మీరు ఇంకా ఏమీ చెప్పనక్కరలేదు. ఎవరో ఏదో చెప్పారు. మీరు వినివచ్చిన మాటలు చెప్పగలుగుతారుగాని, మీరు కళ్ళారా చూచిన విషయము కాదుగనుక, ఇంకా ఏమి చెప్పినను ప్రయోజనములేదు. నేను ఈ motions విషయములో general గా ఒక covention పెట్టాను. ఇలాంటివి వినివచ్చిన కేసులను గురించి అల్లరి పనికిరాదు. మంత్రిగారు చెప్పవలసినది చెప్తారు. ఇకమీదట ఏమీ అక్కరలేదు.

Sri P. V. G. Raju : Sir, I will read a statement because it is better, and it also improves my administration if the things are brought to the notice of the public.

Mr. Speaker : Yes.

Sri P. V. G. Raju : Dr. P. Ramachander, Superintendent, Sarojini Devi Hospital, Hyderabad, started eye operations at 9-00 A.M. on 11-7-1960. Local Anesthesia was given by two assistants as per routine. The first two cases were taken into the operation theatre and operations were started by the Superintendent. When the third case was wheeled in, the facial akinisia was not working and it was noticed that the patient was having twitchings. The patient was watched for about two minutes when more twitchings and unconsciousness was noticed. By this time the patients who were waiting outside and were already injected started feeling fainted and within 10 to 15 minutes all the twelve cases fell unconscious. It was thought that they

are getting procane reaction; hence oxygen was started for all of them whithin 15 minutes. They were also given at the same time Coramine 1 Amp, and Synopen 1 Amp., to stimulate. After attending to all the cases, the Superintendent contacted the Chief Anaesthetist of the Osmania General Hospital. As he was not available, Dr. S. Ramachnder-Rao, the Visiting Physician of the Hospital, was requisitioned to see the cases. By the time the cases showed signs of atropine poisoning. Hence morphia was given to all of them. Dr. S. Ramachander Rao prescribed the necessary treatment.

The Superintendent personally took the remaining Procane solution to the Chemical Examiner for Chemica- analysis who informed that the solution and powder conl tained atropine. The Compounder who prepared the solut- ion has been suspended for gross negligence and endanger- ing the lives of the patients, pending further enquiry.

One patient by name Sai Reddy, aged 84 years, turned bad at about 4- 30 P. M. on 11-7-1960 and inspite of all efforts, expired suddenly at 6. 40 P. M. The rest of the patients are making good progress.

An inquest was held by the Coroner and the investigation is proceeding.

The Superintendent and his staff, and the consultants, Dr. S. Ramachander Rao, and Dr. Abul Hasan Siddiqui, gave all the necessary treatment and were in attendance whenever required to attend the cases.

All the other cases are progressing satisfactorily. This is an unfortunate accident that took place by the mixture of Atropine in the Procane solution. The compounder who prepared the solution is under suspension. The matter is under further enquiry. The Senior Assistant Director of Medical Services has been appointed as the Enquiring Officer to enquire into the full circumstances of the case on the 16th July, 1960, and to submit a report.

**Sri V. Visweswara Rao* : I have a personal explanation, Sir.

మిస్టర్ స్పీకర్: అక్కరలేదు కూర్చోండి. You have gone there and done some service to the people. That will do. Thank you for doing service to the people.

PAPERS LAID ON THE TABLE

Notification issued under Section 11 (1) of the Madras Motor Vehicles Taxation Act, 1931

The Minister for Education (Sri S.B.P. Pattabhi Rama Rao): Mr. Speaker, Sir. I beg to lay on the Table under sub-section (2) of section II of the Madras Motor Vehicles taxation Act, 1931 (Madras Act III of 1931) a copy of the Notification issued under section 11 (1) of the said Act published at page 1279 of Part-I of the Andhra Pradesh Gazette dated the 11th June, 1959.

Mr. Speaker : Paper laid on the Table.

Notification issued under Section 11 (1) of the Madras Motor Vehicles Taxation Act, 1931.

Sri S. B. P. Pattabhi Rama Rao : Mr. Speaker, Sir, I beg to lay on the Table under sub-section (2) of section 11 of the Madras Motor Vehicles Taxation Act, 1931 (Madras Act III of 1931) a copy of the Notification issued under section 11 (1) of the said Act published at page 1559 of Part-I of the Andhra Pradesh Gazette dated the 2nd July, 1959.

Mr. Speaker : Paper laid on the Table.

PRESENTATION OF THE ELEVENTH REPORT OF THE COMMITTEE ON ESTIMATES

**Dr. M. Chenna Reddy (Vicarabad-General)*: Mr. Speaker, Sir, I beg to present the Eleventh Report of the Committee on Estimates on the Nagarjunasagar Project.

Mr. Speaker : Report presented.

PRESENTATION OF THE SECOND REPORT OF THE COMMITTEE ON GOVERNMENT ASSURANCES

**Sri P. V. Narasimha Rao (Manthani)* : Mr. Speaker, Sir, I beg to present the Second Report of the Committee on Government Assurances.

Mr Speaker : Report presented.

GOVERNMENT BILLS.

The Hyderabad Municipal Corporations (Andhra Pradesh Amendment) Bill, 1960.

Mr. Speakar:– There is some confusion no doubt. It was due to some confusion and also it is a debatable point– Opinions differed. అందువల్ల వచ్చింది ఇది అంతా. అసలు Legal Department లోనే opinions differ అయినవి. లెజిస్లేటివ్ కౌన్సిల్ నుంచి వచ్చిన message ఇలాఉంది.

"In accordance with Rule 174 of the Andhra Pradesh Legislative Council Rules, I transmit a copy of the Hyderabad Municipal Corporations (Andhra Pradesh Amendment) Bill, 1960 (L. A. Bill No. 10 of 1960) as passed and agreed to by the Legislative Council on the 15th July, 1960, withought any amendment and signed by me."

ఇలా వ్రాయబడి Legislative Council నుంచి తిరిగివచ్చింది. ఈ హైదరాబాదు కార్పొరేషను బిల్లును Legislative Council వారు pass చేయటానికి ముందు మనకు తిప్పి పంపించారు. ఇప్పుడు మనము ఏ stage లో ఉన్నాము అంటే, దీనిని Regional Committee వారు pass చేయవలసియున్నది. ఇండియన్ యూనియన్ ప్రెసిడెంటుగారు ఈ రీజినల్ కమిటీకి సంబంధించిన ఆర్డరులో అయిదవ క్లాజు ప్రకారము ఈ విధముగా చేయవలసి ఉంది.

"Every Bill affecting the Telangana region which is not a Money Bill and contains mainly provisions dealing with any of the scheduled matters shall, upon introduction in the Assembly, be referred to the regional committee."

ఇది clear గా local self-government కు సంబంధించినది. అయితే "shall be referred" అని అన్నప్పటికిని, refer చేయకుండా అందరు కూడ unanimous గా pass చేస్తే అది చెల్లుతుందా ? లేకపోతే invalid అవుతుందా ? అనే విషయములో కొంత doubt వచ్చింది. అయినా ఫరవాలేదు అని అనుకుంటున్నారు. Therefore it is a fundamental point ఇది మన రూల్సుకు సంబంధించినది కాదు.

Select Committee కి పంపించుకోవడంలో తప్పేమీలేదు గాని, Contitution లో fundamentals ను వ్యతిరేకించేటప్పటికి కష్టం వస్తుంది. Because it is a notification made by President in Pursuance of the Constitution. అందువల్ల, ఈ "shall" అనేది వర్తిస్తుందేమో అనేటటువంటి భయం ఉన్నది. ఇప్పుడు ఈ stage లో నేను ఏమి చేయాలనేది question. రెండు points ఉన్నాయి patent error దిద్ద వచ్చునని ఒకటి ఉన్నది. రెండవది extra-ordinary powers ఉన్నాయి. residuary powers. కాని, మళ్లీ రేపు ప్రొద్దున meet అయ్యేటట్లుగా వుంటే నేను ఏమీచేయడం మంచిదికాదు. అందువల్ల it is now settled that you should all assemble to-morrow afternoon. కనుక రేపుమధ్యాహ్నం వుంటుంది. ఈ లోపల Regional Committee కి పంపి వారి రిపోర్టు తెప్పించు కొంటె మళ్లీ అది మీకు pass చేయాలి అనేటటువంటి మోస్తరుగానే యిప్పుడు చేయవలసి యుంటుంది. అదే report matter లేకపోతే చెడిపోతుందని legal department Secretary గారు అభిప్రాయ పడుతున్నారు. అందువల్ల రేపు మధ్యాహ్నం అసెంబ్లీ వుంటుంది. It is like that.

శ్రీ డి. సంజీవయ్య :— రేపు ఉదయం Council వుంది. ఇక్కడ Regional Committe meet అవుతుంది. కాబట్టి రేపు సాయంత్రం 3 గంటలకు అసెంబ్లీ పెట్టవచ్చు.

మిస్టర్ స్పీకర్ :— కనుక ఇది Regional Committe కి మళ్లీ పంపించడానికి నిశ్చయించు కొంటున్నాను.

*శ్రీ ఎ.బి. నాగేశ్వరరావు (రాజమండ్రి) : ఇది మొన్ననే Regional Committe కి పంపించవలెనని ఒక సూచనచేస్తే తమరు అక్కరలేదని తోసి వేశారండి.

మిస్టర్ స్పీకర్ :— నేను తోసిపారేయలేదు. Dont say so. ఎవరూ లేచి నిలుచోలేదు. నేను వారికి పంపించాను. ఈ వేళ యిది నేను ఇవ్వడంలేదు. వారే చెప్పకుంటున్నారు అలా ఏదైనా motion వుంచే దానిపైన ఆర్డర్ యిస్తాను. కాని nobody raised a motion. నేను ఏమిచేయను? నాకు doubt తోచి నేను వారికి పంపించాను. పంపిస్తే ఫరవాలేదని మా legal department వారు చెప్పారని వారు అన్నారు. So, please dont say that I have done anything.

శ్రీ ఎ. బి. నాగేశ్వరరావు:- పంపించమన్నమాట నిజమేనండి అప్పుడు Public opinion కు పంపించమనే వుద్దేశ్యం వున్నపుడు కనీసం Regional Committee కైనా పంపించాలి కదా?

మిస్టర్ స్పీకర్:- అది special గా raise చేయాలి. Public opinion లేకపోతే మానే, Regional Committee కైనా పంపవద్దా అంటే అది పనికిరాదు. Regional Committee కి పంపవలెనని ఒక motion నా దగ్గర పెట్టితే అది అవునా, కాదా, అని నేను రూలింగ్ యిస్తాను గాని, కేవలం ఉపన్యాసంలో ఆ సూచన చేశారంటే దానికి నేనేమి చేయగలను? ఇప్పుడు ఈ motion నేను చేసింది కాదు. గవర్నమెంటు వారే అడుగుతున్నారు. కాబట్టి నా దగ్గర ఏదైనాగాని clear గా పెట్టాలి. అంతేగాని వూరికే లేని పోనిది చెప్పడం మంచిదికాదు. అందువల్ల నేనే point out చేశాను. ఈ difficulty వున్నదేమోనని వారు legal opinion బట్టి అన్నారు. వూరికే lectures యిస్తే ఏమి ప్రయోజనం. Public opinion కు, Regional Committee కి ఏమి సంబంధం? Public opinion వేరు, Regional Committee వేరు, Select Committee వేరు, కనుక అది పద్ధతికాదు. యిప్పుడు it will go to the Regional Committee.

**Sri Gopal Rao Ekbote(High Court)*:Mr.Speaker,Sir, before we take any decision, whether we should send the Bill at this stage when we have completed all the three readings of the Bill here as well as in the Upper House, we have to consider whether it is Constitutional or not to send the Bill to the Regional Committee at this stage, and even if we send the Bill at this stage, what will happen to the entire procedure which we have followed and whether it will be necessary to follow the same procedure again and send the Bill back to the Regional Committee and then send the

Bill to the Governor after following the rest of the procedure. Before we take any decision, I would like to make a submission that it is not necessary at this stage to consider that question at all, because, as you very well know, Sir, according to the Andhra Pradesh Regional Committee Order, the Telengana region has been defined in Section 2(h) in this way: 'Telengana region' means the territories specified in clauses (a) to (g) of sub-section (1) of section 3 of the States Reorganisation Act, 1956. Now, if you see section 3 of the states Re-organisation Act, the Telangana region means all the 9 Districts which formerly formed part as Telangana region. Now, if you go on to Section 5 of the Regional Committee Order, which is a substantive provision under which we are obliged to send the Bill to the Regional Committee, it reads thus: 'Every Bill affecting the Telangana region which is not a Money Bill and contains many provisions dealing with any of the scheduled matters shall, upon introduction in the Assembly be referred to the regional committee.' So, all those Bills which affect the Telangana region alone are obliged to be sent to the regional committee. Now, this Bill which is confined only to Hyderabad and Secunderabad does not affect the Telengana region. *(Laughter From Opposition Benches)* Please hear me and not laugh it away. I am making a substantive suggestion to the House, because if we have committed one mistake, let us not commit hundred other mistakes in order to avoid one. Therefore, I think, this also can be one of the interpretations. It is not my interpretation which I am putting here. I am trying to analyse Section 5 of the Regional Committee Order in order to arrive at a conclusion which the House can follow. Section 5 merely says that Telangana region.

Mr. Speaker : But many of the members do not know what you are saying.

Sri Gopal Rao Ekbote : But I want them not to laugh at the suggestion, but to pay serious attention.

Mr. Speaker : Therefore, let not the ignorant people laugh.

Sri Gopal Rao Ekbote : My submission is, if I am allowed to say so, it will be a slur on the whole House 2

after having gone through all the procedure, we accept at this stage that what we have done is a mistake and nobody pays attention to the matter and we again get into series of other mistakes. Therefore, I hope, they will kindly give me a patient hearing and after that either agree to follow the procedure suggested by you or to take my suggestion also into careful and sober consideration.

I was analysing Section 5 of the Regional Committee Order which states 'Every Bill affecting the Telangana region which is not a Money Bill and contains mainly provisions dealing with any of the scheduled matters shall upon introduction in the Assembly be referred to the regional committee.' Now, whether Telangana region means the whole of the region or a part of it is a matter to be considered. The words 'Telangana region' is not used in ordinary parlance in the Act but it has been made a specific, technical word which is specifically defined in the Act. All the lawyers know very well that when a particular word is defined in a particular Act, whatever may be the ordinary, normal meaning in common parlance or common colloquial terms, that specific meaning which is attributed in the Act itself, whether we agree with that or not, will have to be accetped for the purposes of interpreting the Section. Now, Telangana region, as I said earlier, has been specifically defined to mean, not Hyderabad and Secunderabad. but the entire area. It has not been mentioned in Section 3 of SRC Act or Section 5 of the Order that Telangana region means Hyderabad and Secunderabad. Telangana region means all the 9 Districts: that is the definition given in Section 3 of SRC Act. Therefore, by casually overlooking or ignoring it, we thought that Telangana region also means Hyderabad or Secunderabad. The definition contained in Section 2 (h) does not specifically say that. Telangana region is described in Section 3 of SRC Act as comprising the 9 Districts which formerly constituted the Telangana region. Now, the wording used in Section 5 of the Order is that all the Bills affecting the Telangana region alone shall be sent to the Telangana region. However, one difficulty which I myself feel is not with regard to Section 5 or the definition, because that is very clear and I am quite willing to support

House, but the Schedule. The Schedule creates some suspicision. In the Schedule it is said: 'Local self-government, that is to say, the constitution and powers of muncipal corporations.' Now, evidently, we have got these two Corporations alone and when the Schedule uses that word, the point for consideration is whether the Schedule over-rides the express provision of Section 5. I do not wish to go into these technicalities at all at the moment, but assuming that Corporations are also expected to fall within the ambit of Telangana region or the provisions which affect the Telangana region, it is not difficult to visualise such provisions which affect the entire Telangana region vis-a-vis the Corporation; it is only then that the Bill shall go: that is one interpretation. As suspicion arises, I would invite the attention of the House to Rule 128-A of the Assembly Rules which can be invoked in this case. This is a substantive suggestion which I am making and this interpretation has got a very solid and substantial foundation. You have already given a ruling in one or two cases that as the Bill does not affect the entire Telangana region, it need not go to the Regional Committee. Keeping in view the previous decisions, keeping in view the specific wording, keeping in view the specific definition of 'Telangana region' both in this Order and the SRC Act, one interpretaion which has got a substantive strength is that when the whole of Telangana is not affected by this Bill, but only Hyderabad and Secunderabad is affected, it need not be sent to the Regional Committee. But the Schedule creates a doubt whether the Corporations also come within the ambit of Telangana region or not. I would suggest that we should exercise the powers vested in the House under Rule 128-A of the Assembly Rules which says: 'Not withstanding anything contained in Rules 104 to 128, the provisions hereinafter made in relation to regional Bills shall apply to all such Bills, and if any question arises whether a Bill is a Regional Bill or not, the question shall be referred to the Governor and a certificate issued by him in this behalf shall be final.' So, let the Governor decide this question, because once both the Houses having considered this Bill and having passed all the three readings, it is a point for consideration whether at this stage the House has got any right to declare the entire procedure which we have followed as vitiated or

ultra vires or void; then go back to the Second Reading; then send it to the Regional Commttee; then get it back; then pass the Second and Third readings; and then send it to the Upper House and so on. I would make a submission that this Bill might go to the Governor for assent, but at the same time, the Speaker might send this question, as it is a matter of doubtful interpretation and it can be interpreted in both ways, to the Governor and if the Governor is satisfied with the first interpretation which I am trying to put which has got some substantial foundation he will issue the certificate and give his assent to the Bill and there will be absolutely no delay. On the other hand, if the Governor feels that this Bill ought to have gone to the Regional Committee, he will not give his assent but refer the Bill back taking note of the objection, and it will then be correct for us to send it to the Regional Committee. That is the submission which I wanted to make to the House.

**Dr. M. Chenna Reddy*: Mr. Speaker, Sir, I quite appreciate the embarrassment in which we are placed, but the way-out that has been suggested, I am afraid, would not be considered as proper, either legally or constitutionally. My hon. friend, Sri Ekbote, referred to the definition of the Telangana region as given in the SRC Act as comprising the 9 Districts of Telangana, but I may mention that for all election purposes the Hyderabad District has been recognised by the Election Commission as including Hyderabad and Secunderabad Cities. So, the very section to which he has made a reference makes it obligatory to refer this Bill which is concerned with the Municipal Corporation to the Regional Committee. It is not only because of reference or inclusion of the Corporations in the Schedule, but even otherwise to refer this Bill to the Regional Committee. So, I am personally convinced that this is a regional bill because the very basis on which my friend had made the suggestion is negatived by the fact that the Hyderabad District for election purposes- even for administrative purposes the Hyderabad District includes the Hyderabad and Secunderabad Cities and the Governmental records show- that includes the twin cities. Therefore, it is incumbent and indeed necessary for this House to find a way out and, as you have suggested, Sir, the best solution is to refer the Bill to the Regional Committee. There may be still another

difficulty. After passing the Bill in both the Houses, will this reference to the Regional Committee satisfy this particular clause is a matter which has to be examined and on which I would not feel competent to express any view, but all the same this might in a way be a justification to meet the spirit of the provision contained in the President's Order. I therefore would like to endorse the attitude that the Chief Minister or ultimately you have taken, Sir, in arranging to call a meeting of the Regional Committee. This is the only way out; otherwise, the Government will be forced to issue an Ordinance immediately after the Assembly is adjourned. Under the circumstances, I feel that the suggestion for the Regional Committee to meet to-morrow morning and the Assembly to meet to-morrow afternoon would satisfy to a great extent the lacunae that has been now created.

Sri R. Lakshminarasimham Dora (Tekkali): Mr. Speaker, Sir, I would like to suggest a way-out. I will take up the argument where Mr. Ekbote left it The spirit of the President's Order is that the consent of the Telangana region must be obtained for all Bills enumerated in the Schedule. Now, it is no longer a Bill or it has passed the stage of the Bill; it is still awaiting the consent of the Governor. The Governor at this stage may refuse consent saying that it is a regional bill and that without the Regional Committee's consent it cannot be made a law. With such an endorsement from the Governor, it may be put to the Regional Committee to-morrow morning and it may be brought to the House in the afternoon and we shall make it a law. The Governor will say 'I don't give consent to it.' So, all the work which we have done ends there. It will again come afresh as a Billto the Regional Committee which may endorse it in the morning and either in the afternoon or day after tomorrow we shall take it up and pass it to avoid all these legal quibbles and difficulties.

*శ్రీ పి. సుందరయ్య (గన్నవరం):- అధ్యక్షా, ఈ రూల్సులో మీరు చెప్పినది extra precaution క్రింద తీసుకొంటే తీసుకోవాలి గాని ప్రెసిడెంట్సు ఆర్డర్ ప్రకారం యింతవరకు జరిగిన ప్రొసీజరు నా దృష్టిలో illegal కాదని మనవి చేస్తున్నాను. ఎక్బోటేగారు చెప్పినట్లు హైదరాబాదు, సికింద్రాబాదు

కార్పొరేషన్సు తెలంగాణా రీజియన్ కాదు కాబట్టి, యిది వర్తించదు అనే వాదన నాది కానే కాదు. ఇది తెలంగాణా రీజియన్‌లో ఒక భాగం. తెలంగాణా రీజియన్‌కు effect అయ్యే ఏ బిల్లు అయినా ఇక్కడ వర్తిస్తుందని భావిస్తున్నాను. కాని ప్రెసిడెన్షల్ ఆర్డరు యొక్క క్లాజు 5 లో ఉన్నది యిది:-

"Every bill affecting the Telangana Region which is not a money bill and contains mainly provisions dealing with any of the scheduled matters shall upon introduction in the Assembly be referred to the Regional Committee for consideration and report to the Assembly"

ఈ క్లాజును interpret చేయుటలో యిది mandatory అని ఏ బిల్లు వచ్చినా introductory stage లో తప్పనిసరిగా తెలంగాణా రీజియనల్ కమిటీకి యివ్వాలని దీని అర్థము. దీనికి ఎటువంటి qualifying clauses లేవని లీగల్ డిపార్ట్‌మెంట్ interpretation తీసుకు వస్తోంది. కాని అది సరైనది అవునా కాదా అనేది final గా నిర్ణయించే శక్తి High Court కు ఉన్నప్పటికీ కూడ ఈ ప్రెసిడెన్షల్ ఆర్డరులో, సర్వకాల సర్వావస్థలలో, ఎటువంటి పరిస్థితులలో నైనాసరే, ఏ condition లేకుండ regional bill అయితే Regional Committee కి పంపించాలి-upon introduction in the Assembly, అని చెప్పబడింది. ఈ రూల్సు 1st schedule, 2nd schedule, 3rd schedule కూడ presidential order లో భాగం. ఈ మూడు schedules ఆ ఆర్డరులో mention చేయబడి ఉన్నవి. Signed on behalf of the President అని సంతకం చేయబడిఉన్నవి. ఈ పరిస్థితులలో యీ క్లాజు 5ను ఏరకంగా interpret చేయాలని అనుకొంటున్నారనేది ఆ schedule లో rules ను బట్టి చూడాలి ఆ సందర్భంలో 128 (b) చూడండి. Motion for introduction of regional bills. When a Regional Bill is introduced or on some subsequent occasion, the member-in-charge may make one of the following motions in regard to this Bill, namely: (a) that it be referred to the Regional Committee, or (b) that it be circulated for purposes of eliciting opinion thereon by a date specified in the motion: provided that no such motion as aforesaid shall be made by any member other than the member-in-charge except by way of amendment to the motion made by the member-in-charge. అందుచేత 128 (b) రూలులో 5వ క్లాజుకు కొన్ని qualifications యిచ్చారు. ఎందుకంటే,

So, either on introduction or on some subsequen occasion, it can be referred. It is not necessary to refer the same immediately upon introduction; it can be referred even on some subsequent occasion.

అది ఒకటి మినహాయించారు. దీని ననుసరించి ముందు జాయింట్ సెలెక్టు కమిటీకి పంపించి అది యిక్కడకు వచ్చిన తరువాత రీజియనల్ కమిటీకి పంపించిన ఉదాహరణలు ఉన్నవి. ఈ సర్క్యులేషన్ రెండు రకాలుగా చేయాలి.

(1) Be referred to the regional committee, or

(2) Be circulated for the purpose of eliciting public opinion.

ఈ బిల్లు రీజియనల్ కమిటీకి పోవాలని ప్రతిపాదన చేయవచ్చు. లేక public opinion కు పంపమని తీర్మానం తేవచ్చు. నిన్న మన శాసనసభలో ఇలాగే సభ్యులు తెచ్చారు. ఆ తీర్మానం పోయింది. లేక ప్రజాభిప్రాయానికి పంపమని చెప్పిన తర్వాత దానిని రీజియనల్ కమిటీకి పంపమని సవరణ కోరవచ్చు. ఈ రెండూ ఇచ్చారు.

ఈ బిల్లును పబ్లిక్ ఒపీనియన్‌కు పంపించకుండా "టేకెన్ ఫర్ గ్రాంటెడ్"గా భావించి మన ముందుకు ప్రభుత్వం తీసుకు వచ్చింది. క్లాజు 5 ప్రకారంగాని, క్లాజు 128 (బి) ప్రకారం గాని, అది ఇల్లీగల్ అవుతుందా కాదా అన్నది సమస్య. 128 (సి) లో ఈ విధంగా ఉంది—

128-C. Discussion on principle of Regional Bill: "(1) On the date on which one of the motions referred to in Rule 128-B is made, or on any subsequent day to which the discussion thereof is post-poned, the principle of the Bill and its general provisions may be discussed, but the details shall not be discussed further than is necessary to explain its principles"

రెండవ సబ్ క్లాజులో ఈ విధంగా ఉంది—

"(2) Where a motion that a Bill be circulated for the purpose of eliciting opinion thereon is carried and the Bill is circulated in accordance with that direction and the opinions are received thereon, the member-in-charge, *if*

he wishes to proceed with the Bill thereafter, may move that the Bill be referred to the Regional Committee."

బిల్లును పబ్లిక్ ఒపీనియన్‌కు పంపిన తర్వాత, పబ్లిక్ ఒపీనియన్ ఎలిసిట్ చేసి, తిరిగి అసెంబ్లీముందుకు వచ్చిన తర్వాతకూడ—

"the member–in–charge, if he wishes to proceed with the Bill thereafter, *may* move that the Bill be referred to the Regional Committee." అని అన్నారు. అక్కడ "may" అని క్లియర్‌గా ఉన్నది. పంపితే పంపవచ్చును. లేదా—

"he may move that the Bill be taken into consideration." అని చెప్పేదానికి కూడ దాంట్లో ప్రొవిజన్ ఉన్నది. 128–బి–లో స్పష్టంగా యీ విధంగా చెప్పారు—

"128–B. Motion for introduction of Regional Bills:– When a rigional Bill is introduced or on some subsequent occasion, the member–in–charge may make one of the following motions in regard to his Bill, namely,

(a) that it be referred to the regional Committee, or

(b) that it be circulated for purposes of eliciting opinion thereon by a date specified in the motion."

అంటే రీజినల్ కమిటీకి రిఫర్ చేయవచ్చును, లేదా పబ్లిక్ ఒపీనియన్‌కు పంపవచ్చును అని అన్నారు.

పబ్లిక్ ఒపీనియన్ ఎలిసిట్ చేసిన తర్వాత 128-సి2లో

"Where a motion that a Bill be circulated for the purpose of eliciting opinion thereon is carried, and the Bill is circulated in accordance with that direction and the opinions are received thereon, the member-in-charge, if he wishes to proceed with the Bill thereafter, may move that the Bill be referred to the Regional Committee"

అని చెప్పారు. "It must be referred automatically to the Regional Committee" అన్నది ప్రెసిడెంట్ ఆర్డర్ యొక్క ఉద్దేశ్యం కాదనేది 128-బి-సి ల యొక్క ప్రొవిజన్స్ బట్టి అర్థం అవుతుంది. అయితే 128-బి

ప్రకారం ఆ బిల్లును పబ్లిక్ ఒపీనియన్‌కు పంపించామా అంటే లేదు. సామాన్యంగా మనం అనుసరిస్తున్న ప్రొసీజర్ ఏమిటంటే,—అసెంబ్లీలో ఆ బిల్లుపై చర్చ జరుగుతున్నప్పుడు, ఏ ఒక మెంబరైనా, ఏ స్టేజీలోనైనా యీ బిల్లును రీజినల్ కమిటీకి పంపించాలని రిజెన్‌గా అమెండ్‌మెంట్ రూపంలోగాని, మోషన్ రూపంలోగాని ప్రతిపాదిస్తే ఆ మోషన్ అసెంబ్లీలో చర్చకు వచ్చి, ఆ బిల్లును రీజినల్ కమిటీకి పంపటమో, పంపకపోవటమో నిర్ణయించబడుతుంది. కాని అసెంబ్లీలో ఆ బిల్లుపై చర్చ జరుగుతున్నప్పుడు ఏ ఒక్క మెంబరు కూడ దీనిని రీజినల్ కమిటీకి పంపించాలని (ఉపన్యాసాలలో చెప్పటంకాదు) వ్రాత పూర్వకంగా తెలియజేయలేదు. ఆ బిల్లు ఇక్కడ పాస్ అయినది. మనమంతరము దానిని దాదాపు ఏకగ్రీవంగా పాస్ చేశాము. కౌన్సిల్‌కూడ పాస్ చేసింది. అటువంటి సందర్భంలో ఏ ఒక రీజినల్ కమిటీ మెంబరుగాని, ఏ ఒక అసెంబ్లీ సభ్యుడుగాని, దీనిని రీజినల్‌కమిటీకి పంపించాలని కోరనపుడు, అసెంబ్లీ ఏకగ్రీవంగా దీనిని పాస్ చేసినపుడు "దీనిని రీజినల్‌కమిటీకి పంపనిదే చట్టంకాదు; రీజినల్‌కమిటీకి పంపకుండా చట్టం చేయటం ప్రొసీజర్‌కే వ్యతిరేకమని" వాదన తీసుకురావటం సబబుకాదు. ఏ ఒక్క సభ్యుడైనా "ఆ బిల్లును రీజినల్‌కమిటీకి పంపించి వారి ఒపీనియన్ తీసుకున్న తర్వాతనే పాస్ చేయాలి; లేకపోతే నష్టంవస్తుంది" అని అభిప్రాయపడి, రీజినల్ కమిటీకి దానిని పంపాలని మోషన్ మూవ్‌చేస్తే మీరుగాని, గవర్నమెంట్‌గాని తప్పనిసరిగా రీజినల్‌కమిటీకి పంపించాలనేది ప్రెసిడెంట్ ఆర్డర్ ఉద్దేశము. ఆ విధంగా—ఆ బిల్లును రీజినల్‌కమిటీకి పంపవలెనని మోషన్ ఏ స్టేజ్‌లోను ప్రతిపాదించనపుడు, యీ బిల్లుకు రీజినల్‌కమిటీ ఆమోదము కూడ ఉన్నదనే ఉద్దేశముతో మనం ప్రొసీడ్ కావచ్చును. అయితే మన అసెంబ్లీరూల్సులో పేజి 37 లో

"R. 147-A. Submission of Bills for Assent: When a Bill which has been introduced in the Assembly has been passed or is deemed to have been passed by both Houses of the Legislature, it shall be signed by the Speaker and the Chairman and shall be submitted to the Governor for his assent" అని ఉన్నది. అది నార్మల్ ప్రొసీజర్ అనుకోండి ఇప్పుడు యీ బిల్లును రెండు హౌసులు పాస్‌చేసినవి. ఇప్పుడు ఇది మీ దగ్గరకు వచ్చింది. అయితే-నార్మల్‌గా మీరు చేయవలసింది ఏమిటంటే-యీ బిల్లుపైన మీరు సైన్‌చేసి గవర్నర్‌కు పంపించాలని రూల్సులో ఉన్నది. అయితే యీ స్టేజిలో యీ బిల్లును రీజినల్‌కమిటీకి పంపాలంటే మీరు ఎక్స్‌ట్రాఆర్డినరీపవర్స్ ఉపయోగించాలి. షెడ్యూల్డ్ మేటర్స్‌లో తమకు అన్యాయం జరిగిందని తెలంగాణాప్రాంతంవారు అనుకో

కుండా ఉండటానికి వాటిని రీజనల్ కమిటీ ఆమోదించాలి అన్నది ప్రెసిడెంట్ ఆర్డర్‌లో ఉన్నటువంటి స్పిరిట్. ఆ స్పిరిట్ కేకి అయినదా లేదా అన్నది ప్రత్యేకంగా గవర్నర్ చూడాలి అన్నారు. 10 వ సెక్షన "The Governor shall have special responsibility for securing the proper functioning of the Regional Ccmmittee in accordance with the provisions of this Order" అని అన్నారు. అయితే ఎక్స్‌ట్రా ప్రికాషన్ క్రింద, ఎక్స్‌ట్రా ఎటెన్‌డెండ్ కాషన్ క్రింద-మీరు యీ బిల్లును గవర్నర్‌కు సబ్‌మిట్ చేసేదానికిముందు రీజనల్ కమిటీకి ఒపీనియన్‌కు పంపవచ్చును. అది నార్మల్ ప్రొసీజర్ కాకపోయినా, ప్రత్యేక ప్రొసీజర్ క్రింద రీజనల్ కమిటీ ఒపీనియన్ కొరకు దీనిని మీరు పంపించుటకు అవకాశము ఉన్నది. ఆవిధంగా యీ బిల్లును రీజనల్ కమిటీకి పంపి, వారి అభిప్రాయము తీసుకొనవచ్చును. రీజనల్ కమిటీనుండి తిరిగి అసెంబ్లీముందుకు యీ బిల్లు రావలసిఉండును. రీజనల్ కమిటీ మనం పాస్‌చేసిన బిల్లును ఏ మాత్రం మార్చదనే ఆశించవచ్చును. మనం పాస్‌చేసిన బిల్లును రీజనల్ కమిటీ ఒకవేళ త్రోసివేస్తే, ఆ రీజనల్ కమిటీ అభిప్రాయాలను తిరిగి అసెంబ్లీ చర్చించి, దానిని అంగీకరించటమో, నిరాకరించటమో చేసి, రీజనల్ కమిటీ ఒపీనియన్‌తో సహా గవర్నర్‌కు యీ బిల్లు పంపితే, గవర్నర్ తన డిస్క్రిషన్ ఉపయోగించి నిర్ణయంచేస్తారు. కాబట్టి మీరు ఎక్స్‌ట్రాపవర్స్ ఉపయోగించి యీ బిల్లును రీజనల్ కమిటీకి పంపవచ్చును కాని 128-బి-లో చెప్పినట్లు "మెంబర్ ఇన్‌చార్జి" ఇప్పుడు దీనిని రీజనల్ కమిటీకి పంపవలసిందిగా మూవ్ చేయటానికి వీలుండదు. ఈ బిల్లు మూడురీడింగ్స్ అయిపోయినవి కాబట్టి వారు మూవ్ చేసే అవకాశం లేదు. 128-బి-లో "when a Regional Bill is introduced or on some subsequent occasion" అని అన్నారు కాబట్టి "on some subsequent occasion" అంటే బిల్లు ఇంట్రొడ్యూస్ చేసిన దగ్గర నుండి గవర్నర్ ఆమోదం పొందేంతవరకు - అని అర్థం అవుతుంది కాబట్టి యీ స్టేజిలో తమరు ఎక్స్‌ట్రాపవర్స్ ఉపయోగించి యీ బిల్లును రీజనల్ కమిటీకి పంపవలసిందిగా "the member-in-charge" మీ దృష్టికి తేవచ్చును. మీరు రీజనల్ కమిటీకి యీ బిల్లును పంపవచ్చును. ఎవరైన పట్టుబట్టి మాకు అన్యాయం జరుగుతోంది అంటే Regional Committe కి పంపించాలని rule యొక్క అర్థం. పట్టు పట్టినప్పుడు అందరు ఏకగ్రీవంగా అంగీకరిస్తున్నా Regional Committe కి పంపించి తీసుకురావాలనేది spirit కానేకాదు. President గారి Order లోనే exceptions లో యిది కూడ ఉన్నది. మనం అందరము అంగీకరించింది పోవనవసరం లేదు అని ఇంకొక understanding కూడ మనం

యిదివరకే proceed అయ్యాము. కాని abundant legal precaution కోసం మీ special power ను ఉపయోగించి Regional Committe కి పంపించి నట్లయితే మధ్యాహ్నం మనం ఎట్లాగు Assembly పెట్టుకుంటున్నాము గనుక తరువాత గవర్నరుకు పోతుంది. గవర్నరు Regional Committe కి refer చేయడమనేది సాధ్యం కాదు. గవర్నరు refer చేయగలరని లక్ష్మీ నరశింహం దొరగారు చెప్పారు. Governor cannot refer it to the Regional Committee. Regional Committee opinion తీసుకోలేదు కాబట్టి I can not agree it. I am sending it back to the Assembly to refer it to the Regional Committee అని అది మళ్లీ మనదగ్గరకు వచ్చి regional Committee కి పోవలసి ఉంటుంది. అందుచేత మీ యొక్క special power ను ఉపయోగించి దాదాపు అందరు ఏకగ్రీవంగా అంగీకరించిన బిల్లును Regional Committee కి పంపించి వాళ్ళ యొక్క opinion తీసుకుంటే President order కు వ్యతిరేకం కాదు అనే అభిప్రాయం వారికి ఉంటుంది. Strict గా, legal గా చూస్తే పంపించాల్సిన అవసరం లేదు. Amendment లేదు అనే position ను maintain చేస్తూ, Court లకు వెళ్ళి నెలలకొద్దీ అవస్థలు పడేదానికన్న extra abundant precaution కోసం Regional Committee కి పంపించి తరువాత గవర్నరుకు పంపించడం సరైన పద్ధతి అని అనుకుంటున్నాను.

ఆర్థికమంత్రి (శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి) : సుందరయ్య గారు చెప్పిన సారాంశం నాకు అర్థం కాలేదు. If he makes the proposition clearly so that we can know his point of view..........

Mr. Speaker : I entirely agree with him. Therefore I shall explain. At present, I am in complete agreement with him.

Sri K. Brahmananda Reddy : It is very good that the learned Speaker agrees. But we should know what he is agreeing to.

మిస్టర్ స్పీకర్ :— ఇది Regional Committe కి పోయి తీరవలెనా, లేదా అనేది question. Regional Committee అంటే whole region గాని, part of the region కాదని చెప్పడానికి ఎక్కోటేగారు ప్రయ

త్రించారు. I don't agree with him. Defence Lawyer argue చేసి నట్లు చేసినారు గాని legislator argument కాదు. Legislator argument లో మనం Judges గా కూర్చుంటాము. Legal గా argue చేసే టప్పుడు మేము చాలసార్లు వాదించాము. తప్పుఅయినా, ఒప్పు అయినా గెలవదని తెలిసి కూడ వాదిస్తూ ఉంటాము. వారికి ఏదో చెప్పాలని తంటాలు పడతాము. Judge గనుక పొరపాటు పడితే మట్టి కూడ కొడతారు కళ్ళల్లో. అందులో ఏమి భయం లేదు. (Interurption) నేను చెప్పిన తరువాత చెప్పండి. ఇప్పుడు Regional Committee కి పంపించాలనే question ఉన్నది. (Interruption) Ruling మాట సరే. ముందు నేను చెప్పుతాను, తరువాత ఎక్కడ doubt ఉన్నదో అక్కడ చెప్పండి. వారికి అర్థం కాలేదు అంటున్నారు. వారూ లాయరే, మీరూ లాయరే. వారు Law Minister కూడాను. He holds the key position for this whole House. ఆయన కాళ్ళం తిప్పితే ఉన్నది, లేక పోతే లేదు. 371 of the Constitution క్రింద Regional Committee order pass అయింది.

"Notwithstanding anything in this Constitution, the President may, by order made with respect to the State of Andhra Pradesh or Punjab, provide for the constitution and functions of regional Committees of the Legislative Assembly of the State......"

Constitution functions కూడ చెప్పారు. Regional Committee order clause (5) లో "every Bill affecting Telangana Region shall be referred" అని ఉన్నది. తెలంగాణా రీజియన్ అంటే general గా ఎక్స్ప్లెయిన్ చేస్తే గారు చెప్పింది రైటే; కాని Schedule లో

Local Self-Government, that is to say, the Constitution and powers of Municipal Corporations, Improvement trusts, District Boards and other local authorities for the purpose of local self-government or village administration. The words 'Improvement trusts' are there. How can 'trusts' be taken to cover the whole of Telangana ?

అందువల్ల తెలంగాణాలో ఉన్న ఆయా భాగాలకు వర్తింప చేయాలి అని clear గా ఉన్నది. Corporations, Improvement Trusts, District Boards,

Village administration–మొదటైనవి వచ్చినప్పుడు it comes under the purview of Regional Committee order. అందులో ఏమి సందేహం లేదు. 'shall be sent' అనేది అక్కరలేదు. May move అని సుందరయ్యగారు అన్నారు.

When a regional Bill is introduced, or on some subsequent occasion, the member-in-charge may make one of the following motions in regard to his Bill, namely:-

(a) that it be referred to the Regional Committee

Member move చేయక పోతే, 'any body may move as an amendment' అని procedure లో ఉన్నది.

The member in charge may move that the Bill be referred to the Regional Committee. If the Member does not move, but goes on in the ordinary way, any other member may move by way of amendment that it should be referred to the Regional Committee. ఇక్కడ member move చేయలేదు; amendment గా కూడ ఎవరూ move చేయలేదు. కాబట్టి యిందులో ఏమీ తప్పులేదు. Move చేయనంత మాత్రాన - will it become invalid? Mr. Sundarayya thinks it is not invalid. ఎవరు move చేయలేదు; move చేయనందువల్ల వచ్చే నష్టం ఏమి లేదు. Constitution ప్రకారం అది regional bill అవుతుందా, కాదా, ఆ subjects క్రిందకు వస్తుందా, రాదా అని ఆలోచించుకుంటే అది రీజినల్ బిల్లే.

The whole House has passed over the question of referring it to the Regional Committee. Neither the member in charge nor any other member has moved that the Bill should be referred to the Regional Committee. When the Regional Committee stage is passed over, the question is, would the Bill become invalid?

(At this stage, Sri Latchanna stood up in his seat, and began to speak).

Mr. Speaker : Will you please sit down, Mr. Latchanna ?

లక్ష్మన్న ఊరికే confused గా చెబితే లాభం లేదు. Schedule లో ఉన్న subjects లో Corporation ఉన్నది. So if anybody says it should go to the Regional committee, it is right, ఎవరు move చేసినంత మాత్రంచేత invalid కాదని అన్నారు. Constitution Article 200 లో—

"When a Bill has been passed by the Legislative Assembly of aState or, in the case of a State having a Legislative Council, has been passed by both Houses of the Legislature of the State, it shall be presented to the Governor......"

మధ్యలో ఏమి చేయకూడదనే అభిప్రాయం ఒకటి ఉన్నది. There is nothing preventing the Speaker exercising his extraordinary powers. అని ఆయన అంటారు. patent lrrors ఏవైనా ఉంటే అవి దిద్దడం అనేది ఒకటి ఉన్నది. రెండవది extraordinary powers అని ఒకటి ఉన్నది. But if there is any difficulty the Speaker can exer cise the residuary powers.

దాని క్రింద by way of abundant precaution అని extraodi nary power ను excercise చేయవచ్చునని ఆయన అన్నారు. I dont think it is necessary at this stage to refer to the Governor for his opinion 'referring to the openicn' అనేది నాకేమి అక్కర కనబడడం లేదు. ఊరకనే పంపిస్తే ఆయనే మళ్లీ మనకు పంపించవచ్చు.

Sri R. Lakshminarasimham Dora : It will not become law, unless he signs. At that stage, if it is referred to him, he will send it back.

Mr. Speaker : For that, I am not going to refer for his opinion.

అది ordinary course లో పోతుంది. అంతే.

If at all I have no power to meddle with the matter or to interfere with the matter or at this stage it is unconstitutional to interfere, then it will go automatically to the Governor. When he considers the whole thing he may refer it back on the ground that it ought to have gone to the Regional Committee. It will then come up before the Assembly; the Assembly will send it to the Regional Committee; the Regional Committee will consider it and then it will go to the Council in the usual course.

అది మామూలు position. అట్లాగాక వేరేగా గవర్నరుకు పంపించడమనే దేమీలేదు. వారి అభిప్రాయం కొరకు, information కొరకు పంపించడమనే దానిని గురించి యిందాక మీరు చెప్పారు. Question అల్లా Regional Committee కి పోదగినదా; కాదా? అనేదే. అంతకంటే మరేమి కాదు.

"I am also of the opinion that it has to go to the Regional Committee When any body moves, would the Bil be invalidated? It will not become invalid but all the same can we exercise at this stage the extraordinary power of sending it to the Governor? అదీ విషయం. దీనికి రామకృష్ణ రాజుగారు ఏమి చెబుతారు?

*శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు : అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం. ఇది ప్రిసిడెంట్ కానున్న విషయం.

మిస్టర్ స్పీకర్ : అవును.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు : మనకున్న రూల్సు అన్నీ బిల్లు మన ఎదుట వున్నప్పుడే వర్తిస్తాయి. మనచేతులు దాటిపోయిన తరువాత ఆ రూల్సు దానికి వర్తించవు. బహుశా యీ విషయంలో నేను కరెక్టుగా భావిస్తున్నానను కుంటాను. అందువలన మనచేతులు దాటిపోయి, కౌన్సిల్ చేతులు కూడా దాటి పోయిన తరువాత యీ రూల్సు, అసలు, దానికి వర్తించవు. ఇప్పుడు బిల్లు

మాఎదుట లేదుగనుక మేము ఏమిచేయడానికి వీలులేదు. అందువలన మనంచేసే procedure సరియైనదా, కాదా అనేదిమనకు అనవసరం. ఈ బిల్లు ఎప్పుడైనా కోర్టు ఎదుటకు పోయినప్పుడు గాని, గవర్నరుగారి ఎదుటకు పోయినప్పుడు గాని, మనం చేసిన procedure సరియైనదా, కాదా అను విషయం వారు నిర్ణయించవలయును గాని, మనమే నిర్ణయించడానికి రూల్ లేదు. మనకు ఆ అధికారమూ లేదు. మనం చేసిన procedure సరియైనదనే మనం భావించి చేశాం. అదే ప్రకారంగా కౌన్సిల్ కూడా భావించిచేసినది. ఇప్పుడు కౌన్సిల్ నుండి యీ బిల్లు వచ్చినది. ఇప్పుడు మీయిష్టం అయితే మీరు గవర్నరుగారికి పంపించండి. మాకు ఏమీ ఆక్షేపణలేదు. మీరు ఒకవేళ information కొరకని పంపినా పంపించవచ్చును. అప్పుడు ఎవరయినా శాసనసభ చేసింది తప్పు; యిది రీజియనల్ కమిటీకి పోవలసినబిల్లు, అని గవర్నరుగారి వద్ద తమ ఆక్షేపణను తెలుపుకొనవచ్చు. అప్పుడు మేము చేసిందితప్పు కాదని మనం వాదించ వచ్చు. వారు అంగీకరించకపోయినట్లయితే "shall" అనివుంది. మీరు చేసింది తప్పు కాబట్టి తిరిగి పంపిస్తున్నాం, దీనిని consider చేయవలసింది అని మరల గవర్నరుగారు పంపించవచ్చు. అంతేగాని extraordinary power తో మీరు పంపిచడమంటే—అదేమిటో నాకు అర్థం కావడంలేదు. ఈపొద్దు యిది జరుగు తుంది, రేపు యింకేదైనా mistake జరిగితే అప్పుడు మరల మీరు extraord-niary powers వుపయోగించి తిరిగి తీసుకరావడమా? ఇదిమాఎదుట లేదు కాబట్టి యిప్పుడు మేము consider చేయవలసింది ఏమీలేదు. అన్నీ మీ చేతుల్లో వున్నవి. మీరు కూడా—అందులోని last clause ప్రకారం - దేవాన్రిలుచేసి గవర్నరుకు పంపించడం తప్ప యితరమైన extraordinary powers మీకు ఏమీలేవు. Extraordinary powers తో గవర్నరుకు పంపించవలసిన duty కూడా మీకులేదు. బిల్లు ప్రతిపాదించేప్పుడే యిది రీజియనల్ కమిటీకి పంపించ వలసిన బిల్లు అవునా; కాదా అనేసందేహం వచ్చినప్పుడు మాత్రంమీరు పంపించ వచ్చును గాని, దానిపై గవర్నరుకు information గా యివ్వవచ్చును గాని, చెయ్యిదాటిపోయిన తరువాత చేయవలసిందేమీ లేదు. ఎవరికైనా ఆక్షేపణ వుంటే వారు గవర్నరుగారి వద్దకు వెడతారు. అక్కడఆర్గ్యుమెంటు చేయవచ్చును. మనంచేసింది తప్పు అనుకుంటే ఆయన తిరిగి మనకు పంపుతారు. అంతేతప్ప extraordinary powers నాకేమీ కనపడడంలేదు. ఆ ప్రకారంగా మీరు చేస్తే సరిపోతుందని నాకుఅనిపిస్తున్నది.

*శ్రీ యస్. కె. వి. కృష్ణావతారం (తాడేపల్లిగూడెం-జనరల్): ఈ బిల్లును రీజియనల్ కమిటీకి పంపించాలా, లేదా?

ఈ రెండు హౌస్‌లలో pass అయిన కారణంగా యీబిల్లును రీజియనల్ కమిటీకి పంపించవలయునని ఒక amendment గాని, ఆక్షేపణగాని లేనప్పుడు ఈబిల్లు రేపు సరియైన శాసనం అవుతుందనడంలో ఎట్టి సందేహంలేదు. కాని, దీనిని రీజియనల్ కమిటీకి పంపించితీరాలి. ఎక్బోటేగారి ఆర్గ్యుమెంటుపై తాను సెలవిచ్చారు. ఆ ఆర్గ్యుమెంటులో ఎంత మాత్రము పసలేదు. కొద్ది ఏరియాకే సంబంధించినది గనుక దీనిని పంపించడం అవసరంలేదనే దానిలో కూడ పసలేదు. ఈ stage లో నయినా సరే దీనిని రీజియనల్ కమిటీకి పంపించితీరాలి. లేని ఎడల ఈ హౌస్‌కే యిది చాలా అవమానకరమైన విషయం అవుతుంది. ఈ చిక్కును మనం తొలగించకుండా గవర్నరుగారికి పంపితే అక్కడ ఒక చిక్కు వస్తుంది. ఉభయసభల్లో pass అయి తిరిగివచ్చినప్పుడు చేయవలసిన procedure వుంది అది రూల్ 47-A లో వుంది. మీది, చైర్మన్‌గారిది సంతకాలు అయిన తరువాత కన్సెంట్ నిమిత్తం పంపవలయును గాని. బిజనెస్ ఆఫ్‌ది హౌస్ యొక్క రూల్సు ప్రకారం మీరు పంపితే వారు 'కన్సెంట్' యిస్తున్నాంగాని, ఇది రీజియనల్ కమిటీకి పంపవలసిన బిల్లు, పొరపాటు అయింది కాబట్టి మీరుతిరిగి పంపండి' అని వ్రాయడం, యిదంతా చాలా అవాంఛనీయమైన విషయం. అదిసరియైన విషయం కాదు.

మిస్టర్ స్పీకర్: పంపించడమా, లేదా? అనేదే ప్రస్తుతప్రశ్న.

Sri S. K. V. Krishnavataram: You are approving the Bill and submitting it to the Governor for his assent, not for any other reason, not with a request to the Governor to send back the Bill. That will be a stultifying position for us. Ours is a sovereign body. Even now it is not too late. The interpretation which Sri P. Sundarayya put does not seem to be correct. He says 'may' is optional and the word 'shall' is not there. But 'may' in a particular context also means 'shall.' What the rule says is that the Member-in-charge may move for circulation of the Bill and on some subsequent occasion, i.e. even after discussion, he may move for its reference to the Regional Committee. After reading Rule 128-A what I find is that there is an obligation on the Member-in-charge ultimately to refer it to the Regional Committee. This has got to go to the Regional

Committee. It is not late even now. The House has now found out that there is a fundamental defect violating the Constitution. In matters like this, mandatory matters, following the valid principles and the requirements of the Constitution, whether any amendment is brought by anybody or not, you as Speaker of this House have a duty to see that the House is guided on correct lines. Either the Speaker can refer the matter to the Regional Committee, or if any doubt arises the Member-in-charge can move a motion to refer it to the Regional Committee. Our Legislature is after all a sovereign body. While recognising the defect, we cannot leave it there and continue it. Before the Bill is submitted to the Governor the defect has to be remedied. So, the Bill has got to be sent to the Regional Committee either *suo motu* by the Speaker or by the Member-in-charge moving a motion, having realised the mistake, to send it to the Regional Committee.

*శ్రీ పి. వి. నరసింహారావు : అధ్యక్షా, Presidential order ఉన్నది. దానికి అనుబంధంగా Schedule ఉన్నది. అందులో Rules ఉన్నాయి. ఈ రెండింటిలో ఎక్కడైనా వైరుధ్యమున్నట్లు కనబడితే వాటిని సమన్వయంచేసి వ్యాఖ్యానించవలసి వుంటుంది. కాని, ఒకదానిని నిరాకరించడానికి, రెండవదానిని అంగీకరించడానికీ వీలు లేదు. శ్రీ సుందరయ్య గారు చెప్పిన 128 (b) తో నే నేకీభవించడం లేదు బిల్లును మొదటి సారే '(on introduction)' తప్పనిసరిగా పంపించవలసి వుంటుంది. Subsequent occasion అనేది కూడ ఉన్నది. బిల్లు రీజినల్ కమిటీకి వెళ్ళి వాపసు వచ్చిన తరువాత, వారు ఏమైనా changes suggest చేస్తే ఆ changes చేసి మళ్ళీ బిల్లు తెచ్చిన వారు (Member in charge) రీజినల్ కమిటీకి పంపించాలని కోరినట్లయితే 'may' వర్తిస్తుంది కాని 'shall' అనేది మొదటిసారి పంపించడానికే వర్తిస్తుంది. మనం ఈ రెండింటినీ సమన్వయంచేసి వ్యాఖ్యానించవలసి వుంటుంది. శ్రీ రామకృష్ణ రాజు గారు చెప్పినట్లు ఇప్పుడిక ఏమీ చేయకుండా దానిని గవర్నరుగారి assent కు పంపించవలసి యున్నది. గవర్నరుగారు బిల్లును చూచి assent with hold చేసి తిరిగి పంపించడం తప్ప ఇంక ఏ procedure ను follow అయినా మళ్లీ పొరపాట్లు చేసినవారమవుతాము. ఇప్పుడు లేని validity ని తేవడానికి

ప్రయత్నిస్తే రాదని నేనభిప్రాయపడుతున్నాను. మొదట ఒకసారి రీజినల్ కమిటీకి వెళ్ళి తిరిగి వచ్చిన తరువాత మళ్ళా పంపవలసిన అవసరంవస్తే దానిని subsequent occasion అని interpret చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

*శ్రీ ఎ. బి. నాగేశ్వరరావు:— అధ్యక్షా, శ్రీ సుందరయ్య గారు చెప్పింది అసలు మొదట బిల్లు రూపములో వుండి మొట్టమొదట introduce చేసినప్పుడే వర్తిస్తుంది.; ఇప్పుడు యీ బిల్లును అసెంబ్లీ, కౌన్సిలు కూడ pass చేయడంజరిగింది. మీయొక్క కౌన్సిలు చైర్మనుగారి యొక్కయు సంతకాలు అయినాయి, ఇప్పుడు defect ఉన్నట్లు కనుక్కున్నాము. Rules ప్రకారం, ఇద్దరూ సంతకాలుచేసిన తరువాత గవర్నరుగారికి పంపించడం తప్ప మరొకమార్గం లేదు. శ్రీ రామకృష్ణరాజుగారు చెప్పినట్లు స్పీకరుగారు గాని, అసెంబ్లీ గాని extraordinary powers తీసుకొని Regional Committee కి refer చేసేందుకు Rules లో ఎక్కడా అవకాశం లేదు. ఇప్పుడు ఇద్దరి సంతకాలు అయిపోయినాయి కనుక సరాసరి గవర్నరుగారి assent కోసం పంపించాలి. వారి assent వస్తే సరేసరి, లేకపోతే ఆ తరువాత ఏదైనా ఆలోచించాలి తప్ప అంతకంటె యిప్పుడు మరొకమార్గం లేదని మనవి చేస్తున్నాను.

**Sri Gopal Rao Ekbote* : I am sorry that a portion of my submission does not seem to have been properly appreciated. I only pointed out the two views in regard to Artcile 5 of the President's Order and the Schedule thereto, and there seems to be a doubt with regard to the procedure which we ought to have followed. There is added occasion for this in Rule 128-A of the Assembly Rules. When the Governor considers the question of giving assent, the Government may also consider whether the Bill ought to have gone to the Regional Committee or not. It is a part of the first consent itself. The only requirement of Rule 128-A which I doubt is this. Now we cannot sit in appeal over ourselves or over the Council. At this stage, neither the Speaker nor the House can say that the second reading or the third reading in this House or the entire reading inthe Council are ultra vires, void and vitiated as a particular obligatory pro

cedure has not been followed. Particularly, Art. 200 of the Constitution clearly says that after the two Houses pass the Bill, it shall go to the Governor. At the moment the only thing which we can consider is, when the matter goes for the assent of the Governor, should we or should we not refer it to the Governor under Rule 128-A, which is also a part of the President's Order, because these rules have been inserted under the Order of the President? I did not put any interpretation itself; I only put these doubts before the House for consideration. The Governor himself might, at the time of consideration of giving assent, consider whether such assent should be given or not and the Governor has to consider necessarily whether the Bill should be sent back to the Regional Committee or not. At that time if he has in view Rule 128-A let him either issue the necessary certificate or refuse to issue it. I am afraid we are nobody to decide this way or that because this is not the stage where we can formulate any opinion. The matter has gone beyond that stage. If the Governor considers that various interpretations were tried to be put by the Members or any-body else and if at all he comes to the conclusion that a certificate can be issued, all these doubts will vanish. On the other hand, if he considers that an important fact has not been considered and that it has to go back to the Regional Committee, he is the proper authority to declare the entire procedure invalid. We have no power to sit in appeal over ourselves or over the Council. We have made a mistake and the Council has also made a mistake. That is the only submission I wish to make.

Mr. Speaker: I want to hear the opinion of the Hon. Minister for Law.

ఇది Regional subject. అందులో ఏమీ Question లేదు. Regional Committee కి పంపించాలని ఎవరూ కోరలేదు. That is admitted. కోరకపోతే-ఇది valid అవునా కాదా అనేవిషయంలో doubt ఉన్నది. శ్రీ సుందరయ్య గారు ఫరవా లేదన్నారు. ఇది రీజినల్ కమిటీకి వెళ్ళితీరాలి;

invalid, unconstitutional అని కొంతమంది అన్నారు. ఈ బిల్లు కౌన్సిలుకు పోయి, గవర్నరు గారికి పంపించేందుకని నా దస్కతు కోసం వచ్చింది. The Speaker has to sign and the Chairman has to sign and send the Bill to the Governor.

మధ్య యీ stage లో రీజినల్ కమిటీకి గూడ పంపించి, ఒకరోజు ఆగి, వారి దస్కతు కూడ తీసుకొని గవర్నరు గారికి assent కోసం పంపించవచ్చా? లేక ఇప్పుడు పంపించడానికవకాశం లేదా? మళ్లీ first reading, second reading, third reading అన్నీ మళ్లా వస్తాయా? I want your help. You are the Law Minister for the Government. So, does the hon. Minister think that we can cancel the first reading, second reading and the third reading, bring it back after the report of the Regional Committee and begin consideration of the Bill again? Extra caution తీసుకుని గవర్నరు గారికి పంపించి రేపటిలోగా తెప్పించాలంటే, మేముకూడ దస్కతు పెట్టి పంపిస్తే వారుకూడ సరే నంటారేమో! రీజియనల్ కమిటీ వారు అభిప్రాయంఇస్తే దానిని బట్టి నేను, చేర్మెన్‌గారు దస్కతు పెట్టి 'బహుశా valid కావచ్చును; ఏమైనా పంపించాము; assent ఇవ్వదగినదా, కాదా.' అంటే గవర్నర్‌గారు తిరిగి రిమిట్ చేయవచ్చును. రెండవ రీడింగు, మూడవ రీడింగ్‌లో రీజియనల్ కమిటీకి పంపడానికి అవకాశం ఉందా? లేనపుడు రేపుకూడా కూర్చోడం ఎందుకు? I want the help of the Law Minister.

శ్రీ ఆర్. లక్ష్మీనరసింహం దొర: తమరు చెప్పింది అంతా కరెక్టు. అన్నీ clarify చేశారు. Why take the risk of now getting post sanction for it. The Government has the power to remit a Bill to undergo all the stages when the Governor remits the bill, we will be at the first stage. ఈ వేళ గవర్నరుగారిచేత remit చేయించుకుంటే మధ్యాహ్నం రీజియనల్ కమిటీకి refer చేస్తారు.

మిస్టర్ స్పీకర్: రీజియనల్ కమిటీ ఒపీనియన్ తీసుకుంటే ఒప్పుకోరా గవర్నరు? తీసుకుంటే పంపిద్దామా? రేపుఆగుదాము పంపిద్దామంటే. unanimous గా ఉందని తెలుస్తుంది.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు (వదమల్‌పేట్): రీజియనల్‌కమిటీ అభిప్రాయం విరుద్ధమైతే?

మిస్టర్ స్పీకర్: గవర్నరు ఇష్టం, వారు ఏమి చెప్పినా నేను మళ్లీ పంపడమే తప్ప మరల మీ దగ్గర పెట్టను.

Sri K. Brahmananda Reddy : I would like to place before you my personal opinion.

Mr. Speaker : Whatever you say, will be the opinion of the Government. I cannot help unless you go and settle in the Cabinet. You are the Law Minister.

Sri K. Brahmananda Reddy : I have no objection if you construe it as an opinion of the Law Minister or as a Hon. Member of the House. I leave it to you.

Mr. Speakar : Unless you talk as responsible Law Minister of the Cabinet, I do not want to hear you. I will go on in my own way.

Sri K. Brahmananda Reddy : It is really an unfortunate situation because if any hon. Member had raised the objection yesterday or day before on the floor of the House and if any member wanted that this Bill should be referred to the Regional Committee, the Chief Minister is bound to do so. In fact, the Chief Minister made such a statement on the floor of the House. If any hon. Member got up then and said that this should be referred to the Regional Committee, of course, he would have agreed to its being sent to the Regional Committee.

శ్రీ వందేమాతరం రామచంద్రరావు (ఆసిఫ్ నగర్): నేను చెప్పాను, that the Bill should be referred to the Regional Conmitteeఅని.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: మూడవ రీడింగులో కూడా చెప్పలేదు.

శ్రీ జి. లచ్చన్న: "If any member from Telengana" అన్నారు. Unfortunately, though I have moved this matter at the time of the third reading and pointed out the defect to

the Leader of the House, he said it is valid only if any member of the Telangana raises the objection.

Sri Vandemataram Ramachandra Rao: I have raised it. Proposition క్రింద పెట్టలేదు.

Sri K. Brahmananda Reddy: He half stood up but satdown.

మిస్టర్ స్పీకర్: I am not bound to take notice of it. పెట్టకపోతే కూర్చోండి, ఇందాక రూలింగు ఇచ్చాను – Proposition క్రింద పెట్టనిదే I am not bound to take notice అని.

Sri K. Brahmananda Reddy: I have heard with respect, Sir, to the speeches of the Hon. Members. As you have rightly pointed out, the stand taken by my good friend Mr. Ekbote is not obviously correct. There is no difference of opinion that the Bill should be referred to the Regiona Committee. That the Bill does not refer to the Telangana region in its entirety or that this bill does not refer to the Telangana region, those words are not there. Therefore it is obvious that when mention is made as 'affecting Telangana region' it obviously means affecting Telangana region in whole or in part or Telangana region only or the Andhra Pradesh, a portion of which is Telangana. There cannot be any doubt about that to my mind, and therefore it should have been referred to the Regional Committee. Now Sir, in view of the fact that no member of the Regional Committee has raised any objection at any stage, the bill was proceeded with. Luckily for us, the LegislativeCouncil also has passed without any amendment. Now the position arises as to what should be done next. There is one straight course, to send it to the Governor. The Governor will probably say that it should be referred back to the Regional Committee which should be consulted and then again the Chief Minister will make the motion and refer it to the Regional Committee, and the Regional Committee expresses its opinion

and we finish it in 2 or 3 days. That is one straight course. The second course is this. If you go to the fundamentals of the constitution of the Regional Committee, it means this. Protection to the Telangana region is the main point. If this question is to be agitated in any court of law, the point will arise whether the Telangana Regional Committee has a right to be consulted as a Regional Committee or as a member or part of this Assembly. I submit Sir, though no member of the Regional Committee of Telangana had objected in this House, still every member of the Regional Committee who might have been absent, has a right to object. Therefore the reference......

Sri S. K. V. Krishnavataram : Or any citizen. He may not necessarily be a member of this House.

Sri K. Brahmananda Reddy : Citizens have no right in the Presidential Order.

Therefore the Telangana Regional Committee members must express an opinion meeting as a Telangana Regional Committee and expressing the opinion. That is the most relevant point. Therefore what I would say is this. There is some defect. The defect is half cured by no member of the Telangana Regional Committee attending on that day or the next day not objecting to the Bill. But now, as you have read out in the beginning, we will obtain the opinion of the Regional Committee. The Telangana Regional Committee meets as such and expresses its opinion on this. Then if there is any defect which might have been committed, in my opinion it will be cured and if the opinion of the Regional Committee is also linked on to the file and sent to the Governor, the Governor also may feel that the Telangana Regional Committee not only as a Regional Committee but as a whole House has agreed to the Bill and therefore the defect if any is obviously cured. I would therefore suggest one of the two courses which you may please accept. After-

going through the proceedings for these 3 days, as you have rightly said, it may be referred to the Regional Committee and the opinion could be got and both of them sent to the Governor. But the more straight course according to the constitutional Law would be the other course which you may consider.

Mr. Speaker : I shall merely send it to the Regional Committee. You need not stay. I shall send it to the Regional Committee. I shall take their opinion and tag it on and myself and the Hon. Chairman will both sign and send it. That will be an end of the matter.

Sri R.B. Ramakrishna Raju : According to the rules, when a motion is made that it should be sent to the Regional Committee, then it can be sent. The Regional Committee suo moto cannot take up this Bill. The Regional Committee has no function to discharge unless it is remitted by this House.

Mr. Speaker : I am doubtful. When it is doubtful, I shall interpret it in favour of the powers of the Speaker.

శ్రీ డి. సంజీవయ్య : అధ్యక్షా, Law Minister గారు చెప్పినవి రెండు courses ఉన్నాయి. Why not we follow the straight course and the right course. Straight course ఏమి అంటే గవర్నరు గారికి పంపడం, వారు రీజినల్ కమిటీకి పంపలేదు అని remit చేయడం. తరువాత usual procedure అంతా జరుగుతుంది, రెండవ కోర్సు, ఈ స్టేజిలో తమరు రీజినియల్ కమిటీకి refer చేయడం, వారి ఒపీనియన్ tag on చేసి గవర్నరు గారికి పంపడం. Why not we follow the straight course and the right course.

Sri K. Brahmananda Reddy : There is absolutely no doubt about the stand taken by the Leader of the House. That is obvious, legal, straight and the Constitutional course.

శ్రీ జి. అచ్చన్న (సోంపేట) : స్పీకరుగారు చెప్పిన సెకెండు కోర్సు కాన్స్టిట్యూషనల్ కాదంటారా?

శ్రీ డి. సంజీవయ్య : అట్లా. అనుకోవడం doubtful గా ఉంటుం దేమోనని.

శ్రీ కె. అచ్యుతరెడ్డి (కొడంగల్) : రీజనల్ కమిటీకి పంపం చాలా, లేదా అనేవిషయంపై ఆర్గ్యుచేయవలసిన అవసరంలేదు. అది డెఫినిట్‌గా క్లియర్‌గా ఉంది. పంపించేటప్పుడు స్టేజి ఏమిటి? రీజనల్ కమిటీ విచారణ చేసేది ఏమిటి? రిజల్యూషన్ను ప్యాసుచేయాలంటే కావలసినన్ని ప్యాసు చేయ డానికి అవకాశం ఉంది. రిజల్యూషను ప్యాసు చేయవచ్చును. దానికి ఏమీలేదు. అసలు అవకాశం ఎప్పుడంటే బిల్లు ఇంట్రొడ్యూస్ అయినప్పుడు పంపించాలి. మేము బిల్లును కన్సిడర్ చేసేవాళ్లమేగాని అట్టి అయిన తరువాత చేసేవాళ్లం కాదు.

మిస్టర్ స్పీకర్ : అట్టి కాలేదు కనుక.

శ్రీ కె. అచ్యుతరెడ్డి: ఈ సభవారు ప్యాసుచేసిన తరువాత కాదు మేము కన్సిడర్ చేయడం.

మిస్టర్ స్పీకర్ : ఏం ఎందుకు చేయకూడదు?

శ్రీ కె. అచ్యుతరెడ్డి : మేము సవరణ పంపిస్తామనుకోండి.

మిస్టర్ స్పీకర్ : అది వేరు. మీరు ఒప్పుకుంటారనే ప్రిజమ్షన్‌తోనే పంపిస్తున్నాం. లేకపోతే పోనీయండి. ఏవరేమిచేస్తారు.

శ్రీ కె. అచ్యుతరెడ్డి : రీజియనల్ కమిటీ చేసిన సూచనలు మళ్లీ శాసనసభలో కన్సిడర్ చేయడానికి అవకాశం ఉండాలి.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు గవర్నరు గారికి పంపిస్తాను.

శ్రీ కె. అచ్యుతరెడ్డి : పంపించండి. దీనిలో డిఫెక్టు ఉంది గవర్నరు గారికి 'రిఫర్ చేయాలని వ్రాసినా సరే, అభ్యంతరం లేదు. That is the correct

position, legal procedure and Constitutional procedure ఇంకే పద్దైనా కాని మమ్ములను ఎందుకు ఎంబరాసింగ్ పొజిషన్‌లో పెడతారు? మమ్ము లను ఏమిచేయమంటారు. ఎట్లాఉన్నది అక్షరానికి అక్షరం అట్లా పంపించ మంటారా? అదికాదు కనుక హైకోర్టు ప్రకారం గవర్నరు గారికి పంపిం చండి. అక్కడనుంచి వచ్చిన తరువాత—

Mr. Speaker : What does the Leader of the House say?

శ్రీ డి. సంజీవయ్య : నేను ఇందాక చెప్పానుకదండి.

Mr. Speaker : I shall send it to the Governor and let us take the chance.

శ్రీ డి. సంజీవయ్య : తమరు వెంటనే పంపిస్తే యివ్వాళ సాయం కాలంలోగా వచ్చేటట్లు చేసి రేపు ఉదయం 8–30 గంటలకు మనం meet అయి రీజియనల్ కమిటీకి పంపిస్తాం. రీజియనల్ కమిటీ 11 గంటలకు సమావేశం అవుతుంది. The Regional Committee may meet at 11 A. M. We can meet at 3–30 or 4 P. M., and then pass it and then we have to send it to the Legislative Council. కౌన్సిల్‌వారు రేపు ఉదయం పది గంటలకు meet అవుతున్నారు. మళ్లా సాయంకాలం 5 గంటలకు పెట్టుకుంటే ఇక్కడ 10 నిముషాలు అక్కడ 10 నిముషాలతో అయిపోతుంది.

Mr. Speaker : We shall keep the House pending the opinion of the Governor till tomorrow.

శ్రీ యం. సత్యనారాయణరాజు (చీపురుపల్లి—జనరల్) : రీజియనల్ కమిటీ ఎట్లా సమావేశం అవుతుంది; కొంతమంది absentee members ఉంటారు. నోటీసు పంపించాలి. వారు రావలసి ఉంటుంది. రేపు ఒక్కరోజులో ఎట్లా సాధ్యం అవుతుంది?

మిస్టర్ స్పీకర్ : దానితో నాకు సంబంధంలేదు. నేను గవర్నరు గారికి పంపిస్తాను. At the same time I shall adjourn the House to tomorrow afternoon. We shall meet tomorrow at 8–30 A. M.

శ్రీ బి. యల్లారెడ్డి : ఒక సందేహం. బిల్లును గవర్నరుగారు refer back చేస్తే దానిని ఎవరు రీజియనల్ కమిటీకి పంపుతారు ?

మిస్టర్ స్పీకర్:— అసెంబ్లీ.

శ్రీ డి. సంజీవయ్య : ఇక్కడ మోషన్ మూవ్ చేయబడుతుంది.

శ్రీ బి. యల్లారెడ్డి : మరి రీజియనల్ కమిటీయొక్క సమావేశం ముందు పెట్టారేం ?

శ్రీ డి. సంజీవయ్య : గవర్నరుగారినుంచి ఇక్కడకు వస్తుంది. ఇక్కడ మరల ఇంట్రడ్యూస్ చేసి రీజియనల్ కమిటీకి పంపించబడుతుంది. రీజియనల్ కమిటీ సమావేశం అవుతుంది. రీజియనల్ కమిటీనుండి అసెంబ్లీకి వస్తుంది. ఇక్కడ pass అయిన తరువాత కౌన్సిలుకు పోతుంది.

శ్రీ పి. గోపాలురెడ్డి : రేపు మధ్యాహ్నం 3 గంటలకు సమావేశమవుతామా ?

మిస్టర్ స్పీకర్ :— రేపు ఉదయం 8-30 గం॥లకు సమావేశం అవుతాము. We shall go to the next item in the Agenda.

MESSAGE FROM THE COUNCIL :

The Hyderabad Municipal Corporation (Andhra Pradesh Amendment) Bill, 1960.

Mr. Speaker: I have received the following message from the Hon. Chairman of the Legislative Council:

"In accordance with rule 174 of the Andhra Pradesh Legislative Council Rules, I transmit herewith a copy of the Hyderabad Municipal Corporation (Andhra Pradesh Amendment) Bill, 1960 (L.A. Bill. No.10 of 1960)as passed and agreed to by the Legislative Council on 15th July 1960 without any amendment and signed by me.

GOVERNMENT BILL :

THE HYDERABAD RECORD OF RIGHTS IN LAND REGULATION (ANDHRA PRADESH AMENDMENT) BILL 1960.

**The Deputy Chief Minister (Sri K.V. Ranga Reddy)*: Sir, I move:

"That the Hyderabad Record of Rights in Land

Regulation (Andhra Pradesh Amendment) Bill 1960 be read a first time".

Mr. Speaker: Motion moved.

శ్రీ కె. వి. రంగారెడ్డి: ఇంతకు పూర్వం హైదరాబాదు స్టేటు ఉన్నప్పుడు స్టాంపులేకుండా కొన్ని ట్రాన్స్ఫరు చేసే అవకాశం యిచ్చి ఉంటిమి. అవన్నీ invalid అని తరువాత తెలినది. అవి valid చేయవలె. అనేకమంది బీదవారు భూములను కొనుక్కున్నారు. వారికి నష్టం కలిగే విధముగా రూల్సు ఉన్నందున భూస్వాములు వారిని తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. ఎగ్జిక్యూటివు ఆర్డరు ఇచ్చినప్పటికి కోర్టులో దావాలుచేసి sale deed చెల్లదని డిక్రీలు పొందుతున్నారు. బీదవారికి నష్టం కలుగుతున్నది కనుక valid చేయవలసినదని యీ బిల్లు ప్రవేశపెట్టబడినది. ఈ బిల్లు గురించి ఎవరికీ భేదాభిప్రాయం లేదనుకుంటాను. దీనిని అంగీకరిస్తారని నేను భావిస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య: అధ్యక్షా, దీనిని రీజియనల్ కమిటీకి పంపించడంలో మాకు ఏమీ అభ్యంతరం లేదు, దానికి సంబంధించిన బిల్లు కాబట్టి పంపించండి.

శ్రీ కె. వి. రంగారెడ్డి: పంపించాలని నేను కోరలేదు. వారు పంపించాలంటే చెప్పవచ్చు.

శ్రీ పి. సుందరయ్య: రీజియనల్ కమిటీకి పంపించి తీరాలి, లేకుంటే యీ మూడుగంటల చర్చ మళ్ళీ జరగవలసి ఉంటుంది.

శ్రీ కె. వి. రంగారెడ్డి: దానికి దీనికి సంబంధంలేదు. వారు చెబితే నేను జవాబు యిస్తాను.

శ్రీ పి. సుందరయ్య: రీజియనల్ కమిటీకి పంపించాలా లేదా అని మంత్రిగారికి అనుమానంగా ఉంది. షెడ్యూలులో sale of lands అని clea గా ఉంది. తెలంగాణాలో భూముల అమ్మకానికి సంబంధించిన ఏ చట్టం వచ్చినా అది రీజియనల్ కమిటీకి పంపించాలని యిందులో clear గా ఉంది.

ఇదివరకు కొనుక్కొన్నవాటిని validate చేస్తున్నాము. ఇది తెలంగాణాలో భూములు అమ్మకానికి సంబంధించిన బిల్లు. మంత్రిగారు మంచి ఉద్దేశముతో ఈ బిల్లును తెస్తున్నపుడు technical objections ఏమీ లేకుండా వుండేటందుకుగాను ఎవరైన High Court కు ఈ బిల్లు చెల్లదనే చెప్పేదానికన్న clear గా schedule లో వున్నట్లుగా Regional Committee కి పంపించడము అవసరం. Consideration లోకి తీసుకోమనా లేక Regional Committee కి పంపించమనా వారి motion, అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- ఇది First Reading. Second Reading లో సవరణలు ఏమైనావుంటే తీసుకొని రావచ్చు.

The question is :

"That the Hyderabad Record of Rights in Land Regulation (Andhra Pradesh Amendment) Bill, 1960 be read a first time"

The motion was adopted.

Sri K. V. Ranga Reddy:— I beg to move:

"That the Hyderabad Record of Rights in Land Regulation (Andhra Pradesh Amendment) Bill, 1960 be read a second time.

Mr. Speaker : Motion moved.

(Pause)

Mr. Speaker :The question is :

"That the Hyderabad Record of Rights in Land Regulation (Andhra Pradesh Amendment) Bill, 1960 be read a second time".

The motion was adopted.

శ్రీ పి. సుందరయ్య:— "That the Hyderabad Record of Rights in Land Regulation (Andhra Pradesh Amendment) Bill, 1960 be referred to the Andhra Pradesh Regional Committee" అనేది నాయొక్క సూచన అనుకోండి. Schedule లో clear గా వ్రాసివుంది. దీనిని Regional Committee కి పంపించాలని. ఇక్కడ Regional Committee లో వున్న ప్రతి సభ్యుడు ఆమోదించినప్పటికి కూడ వారు Regional Committee గా కూర్చొని చూడాలని ఇంతసేపు నుంచి చర్చిస్తున్నాము. కాబట్టి ఎవరూ వ్యతిరేకించక పోయినాసరే Regional Committee కి పంపించి Procedure ప్రకారము పోవాలని నా అభిప్రాయమనుకోండి. దీనిలో validation 14 మే 1957 వరకు ఇచ్చారు. Record of rights లో వున్న entries అన్నికూడ 14 మే 1957 వరకు అంటే హైదరాబాద్ టెనెన్సీ ఆక్టులోని 47, 48, 49 క్లాజుల ననుసరించి

కలెక్టరు దగ్గర అనుమతి లేకుండా చేసినాసర్లే లేక registered deed తీసుకొని దానిలో stamp కట్టకుండా వున్నాసరే record of rights లో వున్న entries అన్నికూడ illegal కావు. అవన్నీ valid అవుతాయి అనే మంచి ఉద్దేశముతో దీనిని మంత్రిగారు తెస్తున్నారు. అట్లా record of rights లో వ్రాయక పోయినా గవర్నమెంటు అథారిటీస్ ముందు ఏదైనా రిపోర్టుగాని, అప్లికేషనుగాని వుండి, వారినుంచి final order ఏమీ లేకపోయినా హైదరాబాదులోని టెనన్సీ ఆక్టులోని 47, 48, 49 క్లాజులకు వ్యతిరేకముగా వుందనే కారణముచేత తగినంత stamp fee లేదనే కారణము చేత record of rights లో తోసివేయకూడదు అని చెప్పివున్నది. అది 14 మే 1957 కాకుండా at the date of commencement of this Act అనేది వుండాలని మా సవరణ. అంటే Regional Committee కి పోయి, pass అయి గవర్నరుగారి సంతకము తీసుకొని అమలులోకి వచ్చేనాటి వరకు చేసుకొన్న entries అన్నీ validate చేయాలని మా సవరణ. Record of rights లో చేర్చమని అప్లికేషనులు వున్నాసరే అమలులోకి వచ్చేనాటి వరకు valid చేయాలని మా ఉద్దేశము, అధ్యక్షా. "14 మే 1957 వరకు చాలా మంది పేద ప్రజలు కలెక్టరు permission తీసుకోలేదు. Stamp కట్టి registration చేసుకోలేదు. అట్లా చేసుకోకపోయినా records వస్తాయని మేము ప్రకటనలు చేసినందువల్ల, ప్రజలకు రెవెన్యూ ఉద్యోగస్తులకు అనుమానము కలిగి ప్రజలు stamp fee లేకుండానే మామూలు కాగితాల మీద వ్రాసుకొన్న వాటన్నిటిని record of rights లో చేర్చారు, వాటన్నిటిని valid చేయబోతున్నాము" అని మంత్రిగారు చెప్పారు. సంతోషము. పేద ప్రజలు భూస్వామికి డబ్బుకట్టి భూములను కొనుక్కొన్నారు. అలాకొనుక్కొని సాగు చేసుకొంటున్నప్పుడు ఆ భూమి మీద హక్కు కొనుక్కొన్న పేద ప్రజలదేనని ప్రకటించి కోర్టులకు వెళ్లి ఋజువు చేసుకొని ఆ విధముగ నష్టపడేదానికన్న వారు ఎలాగు 14 మే 1957 వరకు valid చేస్తున్నారు కాబట్టి ఈ బిల్లు అమలులోకి వచ్చేదాక valid చేయమని మనవి చేస్తున్నాను. 1956 లో ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడింది. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన ఆరు నెలల తరువాత ఇక ముందు "అట్లా కలెక్టరు permission లేకుండాగాని stamp duty కట్టి సరియైన registration చేసుకోక పోయినాగాని valid కావు అని ప్రకటించాము, ప్రకటించనంతకాలము జరిగిన sales ను గుర్తిస్తాము. తరువాత జరిగిన sales ను గుర్తించము" అని మంత్రిగారు ఒక వాదన తెస్తున్నారు. 1957 లో ప్రభుత్వము ఆర్డరు ప్రకటిస్తే ప్రకటించి వుండవచ్చు. గెజిట్ లో ప్రకటించి

వుండవచ్చు. ఉద్యోగులకు ఆ ఆర్డర్లను పంపించి వుండవచ్చు. విశాలాంధ్ర ఏర్పడిన తరువాత ఈ రకముగా మేము ఆర్డరు pass చేశామని గ్రామగ్రామాన ప్రజానీకానికి తెలిసేటట్లు టముకులు వేయించి రైతులకు అది తెలియ చేశారా అంటే తెలియ చేయలేదు. ప్రతివారికి తెలిసేటట్లు ప్రచారము చేయాలి. ఈ మూడు సంవత్సరాలలో పలి వేలకొలది రైతాంగము భూములు కొనుక్కొని సాగుచేసుకోవడము జరుగుతోంది. అందుచేత 14 మే 1957 వరకు recognise చేస్తాము. తరువాత recognise చేయము అనిఅనడము సబబుకాదు, పేద ప్రజలకు లాభము చేయాలనే ఉద్దేశముతో సవరణను తెచ్చారు. కాబట్టి ఈ బిల్లు అమలులోకి వచ్చేవరకు వున్న entries అన్నింటిని valid చేయాలని కోరుతున్నాను. అయితే మంత్రిగారు "భూస్వాములు భూసంస్కరణల చట్టం నుండి తప్పించుకొనటానికి తమ కొడుకుల పేర, బంధువుల పేర ట్రాన్స్ఫర్ చేస్తున్నారు కాబట్టి అప్పుడు పేద ప్రజలకు భూమి పంచడానికి లేకుండా పోతున్నది కాబట్టి ముందుగా కలెక్టరు పర్మిషన్ తీసుకోకుండా వారు ట్రాన్స్ఫర్ చేసుకొంటే చెల్లవు కనుక దీనిని 1960 వరకు ఎక్స్టెండ్ చేస్తే ఉపయోగంగా వుంటుంది" అనిచెపుతారు. తెలంగాణాలో సీలింగుబిల్లు 1951 లో పాసైనది. భూస్వాములు ట్రాన్స్ఫర్ చేసుకొన్నా, బినామీ చేసుకొన్నా 6 సంవత్సరాలలో పూర్తిచేసుకొనే వుంటారు, బినామీ ట్రాన్స్ఫర్ చేసి సీలింగునుండి భూస్వాములు తప్పించుకొనటానికి ప్రయత్నించారు అనేదే మంత్రిగారి అభిప్రాయమైతే మొన్న సీలింగ్ బిల్ తెచ్చినప్పుడే బినామీ ట్రాన్స్ఫర్స్ అన్నింటినీ రద్దుచేయాలనే సవరణ తెచ్చి, దానిని అంగీకరించివుంటే ఈ చిక్కు వుండేదికాదు. కాని భూస్వాములకు అనుకూలంగా వుంటుందని ఈ బిల్లును 60 వరకు పొడిగిస్తే భూస్వాముల మద్దతుకూడ లభిస్తుంది. ఏ భూస్వామి అయినా, ఏ రకంగానైనా సరే ట్రాన్స్ఫర్ చేస్తే వాటిని వాలిడేట్ చేయమని చెప్పండి. మామూలు ప్రజానీకం డబ్బుపెట్టి కొనుక్కొన్నప్పుడు, అవి రికార్డులో వున్నప్పుడు, అది బినామీ కాకుండా వున్నప్పుడు వాటిని వాలిడేట్ చేయటం సరైన పద్ధతిగా వుంటుంది. ఈ చట్టం ఎప్పుడు వస్తుందో తెలియదు. ఉదాహరణకు చట్టం ఆగస్టు ఒకటికి వస్తుందనుకోండి. అంటే ఆగస్టు ఒకటి వరకు వచ్చిన అప్లికేషనులు చెల్లుతాయి అంటే కొంతమందికి ఆ విషయం తెలిసివుండక పోవచ్చు. కొనుక్కొనివుండి, అప్లికేషనులు పెట్టుకోక పోతే చెల్లవా అని అడుగుతున్నాను. గవర్నమెంటు ఇంకా ఉదారంగా ప్రవర్తించి చట్టం పాసైన ఆరు మాసాల వరకూ స్టాంప్ ఫీ లేకపోయినా నిజంగా కొనుక్కొని అనుభవిస్తుంటే ఇన్వాలిడ్ చేయవలసిన అవసరంలేదు. ఈ చట్టం రాకముందు నేను కొనుక్కొన్నాను అని

రుజువు చేస్తే వాటిని కూడ రికార్డ్ ఆఫ్ రైట్స్‌లో నమోదు చేయటం బాగుం టుందని నా అభిప్రాయం. పేదలను దృష్టిలో పెట్టుకొని, వారు కొనుక్కొన్న భూములను వాలిడేట్ చేయటానికి ఈ చట్టం తెచ్చాను అని మంత్రిగారు చెప్పారు. ఈ చట్టాన్ని త్వరగా చేయవలసిందిగా మూడేండ్ల నుండి పట్టుపడు తున్నాము, ఇప్పుడు తీసుకువచ్చారు. చాలా సంతోషం. అయితే **1957** అని కాకుండా పేద ప్రజలను ఉద్దేశించి తెచ్చారు కనుక కనీసం ఈ బిల్లు అమలు లోకి వచ్చే తేదీ వరకు వచ్చిన అప్లికేషనులన్నిటిని వాలిడేట్ చేయటానికి ప్రభు త్వం ఒప్పుకొంటుందని. రీజియనల్ కమిటీలో కూడా ఒప్పించటానికి కృషిచేస్తుం దని ఆశిస్తూ ఇంతటితో సెలవు తీసుకొంటున్నాను.

* శ్రీ కె. వి. రంగారెడ్డి:— అధ్యక్షా, నేను దీనిని రీజియనల్ కమిటీకి పంపించవలసిన అవసరం లేదని ముందుగా మనవిచేస్తున్నాను. హైదరాబాద్ స్టేటులో అప్పటి కాబినెట్ కొన్ని నియమాలను రెవెన్యూ రూల్స్ పేర అంగీక రించినది. దానిలో రిజిష్టరు చేయకుండానే ట్రాన్స్‌ఫర్ చేయవచ్చు అనే అర్థం. వచ్చే అవకాశం వుంది. దానివల్ల రిజిష్టర్డ్ స్టాఫ్ లేకుండానే కొన్నివేల ట్రాన్స్‌ఫర్స్ జరిగాయి. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడగానే అక్కడి రూల్సు ఇక్కడ వర్తింపచేయబడ్డాయి. హైదరాబాద్ స్టేట్‌లోవున్న అప్పటి రూల్స్ అన్నీ రద్దు చేయబడ్డాయి. అది చట్ట ప్రకారం చేయబడ్డాయి అందువల్ల పబ్లిసిటీ కొరకని రైతులందరకు తెలుపవలసిన అవసరం లేదు. ఈ సిద్ధాంతాన్ని అంగీకరించినట్లయితే అసెంబ్లీ నుండి పాసైన ప్రతియాక్టును కూడా వారు అంగీకరించారన్నట్లుగా సంత కాలు తీసుకోవలసి వస్తుంది. అందువల్ల యాక్టు గెజిట్‌లో ప్రకటించిన తరువాత అందరకూ తెలిసిందనే అర్థం కాని ప్రతి వ్యక్తికి తెలుపవలసిన అవసరంలేదు. ఈ విధంగానే చట్టం ప్రకారం ఆంధ్ర నియమాలు అమలులోకి వచ్చాయి. తెలంగాణా నియమాలు రద్దుఅయినాయి. అందుచేత రిజిష్టర్ స్టాంప్ లేకుండా వారు ట్రాన్స్ ఫర్ చేయించటం కూడ సమాప్తమైనది. అయినా **14-5-1957** న "ఇక తెలం గాణా నియమాలు వర్తించవు. ఆంధ్ర నియమాలు వర్తిస్తాయి. స్టాంప్ రిజిష్టరు లేనిదే ఏమీ అంగీకరించబడదు." అని స్పష్టంగాప్రకటించబడింది. అందువల్లనే బిల్లులో **14-5-57** కు పూర్వం ప్రైవేటే స్టాంప్ రిజిష్టర్ లేకుండా ట్రాన్స్‌ఫర్ చేయబడ్డాయో అవన్నీ వాలిడ్ చేయాలని చెప్పాము. అప్పట్లో భూస్వాములు భూమిలేని పేదవారికి ట్రాన్స్‌ఫర్ చేశారు. నాకు తెలిసినంతవరకు కుటుంబము లోని వారు పంచుకొన్నప్పుడు రిజిష్టరు ద్వారా చేసుకొన్నారు. కాని రిజిష్టర్ కాకుండా చేసుకోలేదు. కొన్ని అట్లా కాకుండా కూడా

వున్నారేమో, అయినా ఆ తేదీలోపు వాటినన్నింటిని వాలిడ్ చేయమనే చెప్పాము. ప్రెసిడెంట్ ఆర్డర్ రీజియనల్ కమిటీకి సంబంధించి దీనిలోకివస్తుందా? రాదా? అనే విషయం వుంది. ప్రెసిడెంట్ ఆర్డర్ 1-2-1958 నాడు జారీ అయినది. అంటే 1-2-58 తరువాత వాటికే వర్తిస్తుంది. ఈ ట్రాన్స్‌ఫర్స్ సేల్ ఆఫ్ లాండ్ విషయాలన్నీ ఆ తేదీకి పూర్వపువే. ఇప్పుడు సేల్ చేసినవి కావు. ఖాస్రా ఫారమ్‌లో దేనికి సేల్ డీడ్ వ్రాసుకొన్నారో అవి వాలిడ్ అవునా? కాదా? అనేవి పూర్వం సేల్సుకు సంబంధించినవి కాని అవి రీజియనల్ కమిటీ జ్యూరిస్ డిక్షన్ క్రిందకు రావని మనవి చేస్తున్నాను. అవన్నీ రీజియనల్ కమిటీ జ్యూరిస్‌డిక్షన్ క్రిందకు వస్తే వాటికి అంతులేకుండా పోతుంది. పూర్వం జరిగిన వాటి గురించి రీజియనల్ కమిటీకి ఏమీ అధికారం వుండదు కనుక దీనిని రీజియనల్ కమిటీకి పంపే అవసరం లేదని మనవి చేస్తున్నాను. ముందు ఈ విషయమయితే తరువాత మిగిలినవాటికి, సవరణకు సమాధానం ఇస్తాను.

* శ్రీ పి. రాజగోపాలనాయుడు (తవనంపల్లి) :— Sale of land ఈ date కంటెముందు అయిందనిఅంటున్నారు. అసలు Sale of land ఏ date లో అయిందనేది కాకుండా ఈబిల్లు ఎప్పుడువస్తోం దనేది ప్రశ్న. Para 5 of the President's Orders says 'that every bill affecting the Telangana region which is not a Money Bill and contains mainly provisions dealing with any of the Scheduled matters shall, upon introduction in the Assembly, be referred to the regional committee for consideration and report to the Assembly" అనివుంది. Schedule లో sale of agricultural land అని వుంది. ఈనాడు మనము తెస్తున్న బిల్లు వల్ల ఈ sales అన్ని ఏమి కాబోతున్నాయని ప్రశ్న. ఆనాడు జరిగిన sales valid చేసేదానికి ఈనాడు బిల్లు తెస్తున్నారు, ఎప్పుడయితే sale of land కు సంబంధించి schedule లో చేర్చబడివుందో అప్పుడు దానిని తప్పని సరిగా Regional Committee కి పంపాలి, లేకపోతే యింతకుముందు బిల్లుకు పడిన స్థితిలో పడవలసి వస్తుంది. అలాంటి మాట మనకు రాకుండా చూడాలన్నట్లయితే తప్పని సరిగా దీనిని Regional Committee కి పంపించాలని కోరుతున్నాను.

* శ్రీ బి. ఎల్లారెడ్డి (బుగ్గారం):— అధ్యక్షా, రెవెన్యూ మంత్రి గారు ఇది Regional Committee కి పంపించనక్కరలేదని తెచ్చిన వాదన సరియైనది

కాదు. తమరు తెలివిచ్చినట్లు ఒక జడ్జి ముందు వాదించేటప్పుడు ఆ జడ్జిని గందర గోళములో పెట్టివేయడానికి కొన్ని వాదనలు తెచ్చినట్లుగా వుంది. ఇప్పటికి ఎన్నో sales అయిపోయినవి. అయిపోయినప్పటికి అవిఅన్నీ legal కావు అనే position వచ్చింది. ఇప్పుడు వాటిని legalise చేయడాని కొరకు, valid చేయడానికొరకు బిల్లును తెస్తున్నాము. ఈ బిల్లు చట్టమయిన తరువాత అవి legalise అవుతాయి, ఇది pass కాకపోతే అవి valid కావు. Sales అన్నీ ముందు అయిపోయినవి. అప్పటికి Regional Committee లేదు అందుచేత ఇది దాని క్రిందకు రాదు. Regional Committee కి పంపించ డానికి వీలులేదు అనిఅనడము సరియైనది కాదు. ఇప్పుడు Regional Committee వుంది, ఇప్పుడు Regional Committee కి పంపించకుండా Pass చేస్తే ఎవరైన కోర్టుకు వెళ్లవచ్చు. ఆ తరువాత ఈ చట్టము valid కాదని unconstitutional అని చెప్పి కొట్టివేయించడానికి అవకాశముంది. అప్పుడు rules అస్పష్టముగా వుండుటవలన రెవెన్యూ అధికారులు ఏదో transfer చేశారు అది జరిగిపోయింది. 1957 తరువాత rules మార్చాము. దానిలో స్పష్టము చేశాము అసలు ఏదో కాగితముమీద వ్రాసుకొంటే legal కాదు. అది registration చట్టము ప్రకారం legal కాదు. రు. 100 లకు మించి వుంటే తప్పక registration చేసుకోవలసినదే. అప్పుడే valid అవుతుంది. అప్పుడే egalise అవుతుంది అని స్పష్టముగావుంది. దానిని ఉపయోగించుకొని రెవిన్యూ రికార్డులో ఏమి నమోదు చేసినప్పటికి అవి చెల్లవని కోర్టులకు ఎక్కడానికి పూనుకొన్నారు. వాటిని రద్దుచేయడానికి కోర్టులకు కొంతమంది ఎక్కడం జరిగింది. అందుచేత 1957 కు పూర్వము జరిగిన sales నే కాకుండా తరువాత జరిగిన వాటిని కూడా valid చేయడానికి పూనుకొని ఇందులో సవరణ చేయాలి. చట్టరీత్యా ఒక defect వుందని దానిని తొలగించాలని అంటున్నారు. దీనిద్వారా తొలగిస్తున్నాము. ఆ defect తొలగించేటప్పుడు 1957 వరకే తొలగించి తరువాత తొలగించక పోవడానికి కారణమేమిటి? అందుచేత అందరికీ న్యాయము కలుగచేయాలి. కాబట్టి సుందరయ్యగారు ప్రవేశపెట్టిన సవరణను మంత్రిగారు అంగీకరించాలని మనవి చేస్తున్నాను.

* శ్రీ యస్. వి. కె. ప్రసాద్:— ఇది 46, 47, 48 సెక్షనులకు సంబంధించిన చట్టము. ఒక్క stamp, registration విషయమే కాదు. Sales కు సంబంధించినది కనుక తప్పక Regional Committee కి పంపించాలి.

మిస్టర్ స్పీకర్ :- Article 371 కి 1956 లో amendment జరిగింది. ఇక Regional Committee actual గా ఏర్పడడానికి ఆర్డరు వచ్చింది 1-2-1958 తేదీన; ఇది Constitution amend చేయబడినప్పటి నుంచి చెల్లుతుందా? లేక దరిమిలా దానికి చెల్లుతుందా? ఎప్పటినుంచి అని question కాదు. ఇప్పుడు 1957 వరకే చెల్లుతుందని ప్రభుత్వమువారు పెట్టారనుకోండి. వారి amendment pass అయ్యేట్లయితే అప్పటి వరకే చెల్లుతుందికదా. చెల్లదు అని ఎట్లా చెబుతాము. కనుక ఇవాళే నిజమైన sales అది ఎప్పుడు జరిగినా అందువల్ల ఇవాళ వర్తిస్తుంది కనుక ఇది Regional Committee కి పోతుంది అదే నా ruling. The Bill is referred to the Regional Committee.

THE ANDHRA PRADESH TENANCY BILL, 1960.

*శ్రీ బి. ఎల్లారెడ్డి :- అధ్యక్షా, ఈ Tenancy Bill మీద చాలా మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. అనేక రకాలైన సూచనలు చేశారు. సరే కొందరు అనుకూలంగా మాట్లాడారు, కొందరు వ్యతిరేకించారు కూడాను. అసలు కొందరికి ఇది చాలా defective గా ఉందని చెప్పారు. నాకుకూడా దీంట్లో కొన్ని అనుమానాలు ఉన్నాయి. అవి మీ ముందు పెడతాను. దానికి రెవిన్యూమంత్రిగారు ఏమి సలహా ఇస్తారో చూడవలసియున్నది. ఈ Protected tenants కు దీంట్లో ఏ విధమైనటువంటి protection ఇవ్వడం జరిగిందో ముఖ్యంగా చూడవలసియున్నది. దీంట్లో Sub-section (1), Sub-section (2) లో sub-clauses ఏవో ఉన్నాయనుకోండి-(a), (b) వగైరా ఉన్నాయి- కొన్ని షరతులు పెట్టారు. ముఖ్యంగా (b) లో "If he has held the land on that date as a tenant under a person owning more than 3 family holdings" అని పెట్టారు. (Interruption), Section 25 లో sub-section (1) లో (a) or (b) అని ఉన్నది. అంటే (a) అయినా చెల్లుతుంది, (b) అయినా చెల్లుతుంది. అందుచేత (b) లో "If he has held the land on that date as a tenant under a person holding more than three family holdings" అని వున్నదన్న మాట. "on that date as a tenant under a person holding more than three family holdings" అని అంటే ఇది అమలులోకి వచ్చేనాటికి అన్నమాట. ఇది అమలులోకి వచ్చేనాటికి three family holdings కు మించి ఉన్నటువంటి land holder క్రింద ఉన్నటువంటి tenant అని దీని అర్థం. అంటే ఇది pass అయి అమలులోకి వస్తే అప్పుడు దీనియొక్క అర్థం

ఇది అన్న మాట. అంతకు ముందుటిది కాదని దీనివల్ల తేలుతుంది. అది ఆంధ్ర, తెలంగాణా రెండింటికి కూడా వర్తింప చేసేటటువంటిదన్న మాట. ఆంధ్రకు వేరు విధంగా ఉంటుందని, తెలంగాణాకు వేరు విధంగా ఉంటుందని చెప్పలేదు. తెలంగాణాకు, ఆంధ్రకు ఇదే ఆ date వాడు వర్తిస్తుందన్న మాట. ఇప్పుడు కొత్త సీలింగు బిల్లు ఒకటి వచ్చింది. ఈ కొత్త సీలింగు బిల్లు అమలులోకి వచ్చినప్పుడు, కొత్త సీలింగు అంతటికి వర్తిస్తుంది. ఇది వరకు ఉండే పాత Hyderabad Act ప్రకారంగా ఉండేటటువంటి పాత సీలింగు apply కాదు. కొత్త సీలింగు apply అయ్యేటప్పుడు, అసలు ఈ tenants కు ఎంత నష్టం వస్తుంది, ఎంత ఘోరమైన అన్యాయం జరుగుతుందో చూడాలి. ముఖ్యంగా తెలంగాణాలోని పరిస్థితి చూడవలసిన అవసరం ఉన్నది. ఈ కొత్త సీలింగు బిల్లులో చాలా మార్పులు తీసుకరావడం జరిగింది. ఆ బిల్లు చర్చ సందర్భములో చాలా విషయాలు స్పష్టమైనాయి. సీలింగులో భూపరిమితి చాలా హెచ్చుగా పెంచుకోవడం జరిగిందన్న మాట. అది గనుక అమలులోకి వచ్చినట్లయితే దీని ప్రకారం అసలు ఇదివరకు తెలంగాణాలో ఉండేటటువంటి protected tenants కు చాలా అన్యాయం జరుగుతుంది. ఇంకా ఎక్కువ భూమి పోయేటటువంటి ప్రమాదం దీనివల్ల ఏర్పడుతుందన్న మాట. అందుచేత దీనిని దృష్టిలో పెట్టుకోవలసి యుంటుంది. ఆ తరువాత proviso ఉన్నాయి. Proviso (b) — "the land has been under the personal cultivation of the land holder for at least one year before the commencement of this Act" అని ఉన్నది. అంటే ఏ కారణంవల్లనైనా కానివ్వండి, ఒక protected tenant క్రింద ఉన్న land, నమోదు చేయబడినటువంటి land అయినప్పటికినీ, చేయకుండా ఉండే land అయినప్పటికినీ, మొత్తం land ఆ land holder క్రింద ఒక సంవత్సరం క్రిందటినుంచి కూడా ఆయన చేతిలో ఉన్నట్లయితే ఆయన possession లో ఉన్నట్లయితే, అది కూడాను అని వున్నదన్న మాట. దీనికి కూడా వర్తించదు అనే అర్థము. దీనిని బట్టి చూచినట్లయితే తెలంగాణాలో అనేక కారణాలవల్ల ఆ కౌలుదారు మీద చాలా వొత్తిడి తీసుకవచ్చి బాధలకు గురిచేసి తొలగింప చేసిన సందర్భాలు ఉన్నాయి. Illegal గా చట్టానికి వ్యతిరేకంగా తొలగించినటువంటి వారు చాలామంది ఉన్నారు. అట్లా తొలగించి తమ possession లో పెట్టుకొన్నారు. అటువంటి వాటికి సంబంధించి చాలా చోట్ల కేసులు కూడా జరుగుతున్నాయి. ఆ tenants కోర్టులకు వెళ్ళి కేసులు పెట్టారు. అవి విచారణ జరుగుతున్నాయన్న మాట. అయినప్పటికినీ, సంవత్సరం, రెండు సంవత్స

రాలు, మూడు సంవత్సరాల నుంచి కూడా ఆ land land holder స్వాధీనం లోనే ఉన్నదన్న మాట. కనుక దీని ప్రకారం ఏమి అవుతుంది అంటె అది ఆ eand holder కే వెంటిపోతుంది. ఆ protected tenant కు ఏ విధమైన హక్కు దానిమీద ఉండజాలదు. కనుక ఈ రకంగా చూచినప్పుడు, చాలామట్టుకు అన్యాయం జరగడానికి అవకాశం ఉన్నది. అయితే ఇవన్నీ తెలంగాణాకు వర్తిస్తాయా, లేదా అంటె, తెలంగాణాకు వర్తించవు అని చెప్పడానికి ఏలాటి ఆస్కారం లేదన్న మాట.

శ్రీ కె. వి. రంగారెడ్డి:- 25వదా, లేక 26వదా మీరు చెప్పేది.

శ్రీ వి. ఎల్లారెడ్డి:- ఇదంతా మొత్తం 25 లోనేనండి. ఇందాక చెప్పిన ప్రకారం 25 సెక్షను sub-section (1) లో proviso (b) లో t'the land has been under the personal cultivation of the land holder for at least one year before the commencement of this Act'' అని ఉన్నది. అంటే అది protected tenants కు వర్తించదనే దీని భావము. అయితే Sub-sectio (2) చూడండి. దానిలో "without prejudice to the provisions of sub-section (1), a person shall also be deemed to be a protected tenant in the Tlangana area if, at the commencement of this Act, he or she is deemed to be a protected tenant under the provisions of the Hyderabad Tenancy and Agricultural Act, 1950'' అనిఉన్నది. కనుక వారు ఒకవాదన తీసుకురావచ్చు. పైన చెప్పినవన్నీ కూడాను తెలంగాణా tenant ను cover చేయవు అనిచెప్పవచ్చు కాని ఇక్కడ "without prejudice to the sub-section (1)'' అని ఉన్నది. అంటే sub-section (1) లో ఉన్నవాటిని ఏ విధంగా కూడా prejudice చేయవు తెలంగాణాలో నుండి వచ్చినటువంటి హక్కులు అనేటటువంటి అర్థము అక్కడ ఉన్నదన్నమాట. ఇటు ఉండవలసింది, అటు ఉన్నదది. అందుకోరకు పైన చెప్పబడినది ఏమి ఉన్నప్పటికినీ, తెలంగాణాలో వున్నటువంటి tenants కు తెలంగాణా చట్టము ప్రకారం ఉన్నటువంటి హక్కులు చెల్లుతాయి అనే విధంగా ఉన్నట్లయితే బాగుండేది. అదే ఉద్దేశం ఉన్నట్లయితే "notwithstanding anything contained in sub Section (1)'' అని పెడితే ఆ అర్థం స్పష్టంగా వస్తుందన్నమాట. అది కాదంటే ఇంకోరకంగా ఇది పొరపాటు జరిగింది. తెలంగాణా చట్టములో ఈ విధంగా ఉన్నప్పటికినీ కూడా పైన చెప్పి

నటువంటివన్నీ వర్తిస్తాయి అన్నమాట. తెలంగాణా protected tenants కు వర్తించే అవకాశం కూడా ఉన్నది. దీనివల్ల చాలా నష్టం జరుగుతుంది. ఇది ఘోరమైనటువంటిదని నేను మనవి చేస్తున్నాను. తరువాత right of resumption కూడా ముఖ్యంగా చూడాలి. ఆ right of resumption లో కూడా ఇట్లాగే అస్పష్టంగా ఉన్నది. ఇప్పుడు right of resumption అంటె అక్కడ తెలంగాణా చట్టములో ఒకటి పెట్టారు. right of resumption కొరకు application పెట్టుకొన్నప్పుడు enquiry చేయవలెనన్నారు. ఈ బిల్లులో కూడా enquiry అన్నారు. కాని ఎంక్వైరీ ఏ విధంగా చేయాలో ఆ ప్రొసీజర్ అక్కడా లేదు, యిక్కడా లేదు. తెలంగాణాలో ఒకటి అనుసరిస్తున్నారు. ఎంక్వైరీ అయినప్పుడు ఆఫీసరు తన యిష్టము వచ్చినట్లు చేస్తున్నాడు. టెనెంటును పిలిచి సంజాయిషీ తీసుకొనుట, సాక్ష్యం తీసుకొనుట, ఏమీ లేకుండ తనయిష్టము వచ్చినట్లు ఆర్డర్సు ప్యాస్ చేస్తున్నాడు. కొన్ని కేసులలో యిలా చాల అన్యాయం జరిగింది, సరైన ప్రొసీజరు లేనందున యిట్లా జరుగుతోంది. ఇందులో కూడా ఎంక్వైరీ అన్నారుగాని ప్రొసీజరు ఏమీ లేదు. అందువల్ల అన్యాయం జరిగే అవకాశం ఉందికాబట్టి ప్రొసీజరు ఏమిటో స్పష్టముచేయాల్సిన అవసరం వున్నది. అసలు right of resumption కొరకు తెలంగాణా చట్టంలో ఉన్నదాని ప్రకారం 1957 సెప్టెంబరువరకు, notice యివ్వడం, రిజర్వుచేసికొనడం వగైరాహక్కు భూస్వామికి ఉన్నది. ఆ తేది దాటిన తరువాత ఆ హక్కు పోయింది, తరువాత అప్లికేషన్సు పెట్టడం, entertain చేయడం ఆ హక్కు రద్దు అయినది. అయినప్పుడు ఈ చట్టం అమలులోకి వచ్చిన తరువాత తెలంగాణాలో ఏమి జరుగుతుంది అనేది స్పష్టంగాలేదు. తరువాత, చేర్చితే right of resumption ఆంధ్రకు వర్తిస్తుంది, తెలంగాణాకు వర్తిస్తుంచదు, తెలంగాణాలో 1957 సెప్టెంబరుతో అయిపోయింది గనుక దానికి ఉండదు అనేది యిందులో స్పష్టంగాలేదు, అస్పష్టంగా ఉన్నది. ఎట్లాపడితే అలా సాగదీయడానికి వీలుగా పెట్టారు, అందువల్ల రక్షితకౌలుదార్లకు అన్యాయం జరుగుతుంది. Resumption right పునరుద్ధరించడం ప్రభుత్వ ఉద్దేశం కాదు అని స్పష్టంగా చెప్పాలి అస్పష్టంగా ఉంచకూడదు. కోర్టులకు యీడ్చకుండా ఉంటేనే రక్షణ కలుగుతుంది, ఈ విషయంగురించి మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

హైదరాబాదు టెనెన్సీ చట్టంలో యింకొక విషయం ఏమున్నదంటే వేరే చట్టముల ద్వారా రైతులకు హక్కులు సంక్రమిస్తే, అవి యీ చట్టం

ద్వారా రక్షణ కావు, ఉంటాయి. చట్టములో ఏమి ఉన్నప్పటికి ఇదివరకు ఉన్నట్టిమైన హక్కులు ఉంటాయి, అని ఉన్నది, ఇప్పుడు దేవాదాయ భూములు అనేక తరాలనుంచి, వంద సంవత్సరాలనుండి రైతులు టెనెంట్సుగా ఉండి సాగుచేసుకొంటున్నారు. వారు దేవాలయాలకు కౌలు చెల్లిస్తున్నారు. అటువంటి వారికి ఒక చట్టము ఉన్నది. అది తరువాత రిపీల్ అయినది, దాని ప్రకారం వారికి హక్కులు ఏర్పడినవి. వరుసగా 6 సంవత్సరాలు సాగుచేస్తూ ఉంటే అటువంటి వారందరూ పర్మనెంట్ టెనెంట్స్ అని హక్కు యిచ్చారు. వారిని తొలగించడానికి వీలులేదు. వారికి హైదరాబాదు టెనెన్సీ హక్కులు వర్తిస్తాయి. అయితే యీ బిల్లులో ఆవిషయం ఏమీలేదు, అటువంటివారికి ఏర్పడ్డహక్కులు దీనివల్ల పోవడానికి వీలు అవుతుంది. ఇందులో అస్పష్టముగా ఉన్నది. చాల నష్టం జరుగుతుంది గనుక ఆ విషయం చేర్చాలని మనవి చేస్తున్నాను.

డ్రైలేండ్ కు రేట్ ఆఫ్ రెంట్, కాష్ పేమెంట్ ఉంటుంది. కాని యిందులో కాష్ పేమెంట్సుకు అవకాశం యివ్వలేదు. హైదారాబాదు చట్టంలో కాష్ పేమెంట్సుకు అవకాశం యిచ్చారు. "In kind" యివ్వాలంటే అన్యాయం జరుగుతుంది. అత్యధిక భాగం తెలంగాణాలో డబ్బు రూపములో చెల్లిస్తారు. మొదటినుంచి ఆ ఆచారం ఉన్నది, అందువల్లనే హైదారాబాదు చట్టంలో లేండ్ రెవిన్యూకు మల్టిపుల్సె పెట్టారు. లీగలైజ్ చేసి ప్రొటెక్షన్ యిచ్చారు. ఎవరూ పెంచడానికి వీలులేకుండ, అనేక బాధలకు గురిచేయడానికి వీలులేకుండ చేశారు. అదేవిధంగా యీ బిల్లులో కూడా డ్రైలేండ్సు కైండ్ రూపంలో కాకుండ డబ్బు రూపములో చెల్లించుకొనుటకు అవకాశం కలగజేయాలని కోరుతున్నాము. దానివల్ల నష్టం జరగదు.

Transfer of ownership అన్నిటికంటె ముఖ్యమైన విషయం. రక్షిత కౌలుదార్లకు యాజమాన్యపు హక్కు కలుగజేయడం. చాలా ముఖ్యం. ఇదివరకు లేండ్ సీలింగ్ బిల్ కి. శే. కళా వెంకటరావుగారు ప్రవేశపెట్టినప్పుడు రక్షిత కౌలుదార్లగురించి ఒక విషయం చేర్చారు. ఆ బిల్ పాస్ అయి అమలులోకి వచ్చేలోగా హైదరాబాదు చట్టముప్రకారం ఎంతమంది రక్షిత కౌలుదార్లు ఉన్నారో వారంతా వారి భూమికి యజమానులై పోతారని చేర్చారు. తరువాత ఆ క్లాజు తీసేసి యీ సభ ముందుకు తేవడం, తర్జనభర్జనలు జరగడం, పాస్ అవడం జరిగింది. ఏ కారణం వల్ల అది తెస్తున్నారో రంగారెడ్డిగారు చెప్పారు. తీరా అది యీ బిల్లులో ఉన్నదేమోనని చూస్తే చాల అస్పష్టంగా

దాగుడుమూతల పద్ధతిలో ఉన్నది. ప్రభుత్వ ఉద్దేశం ఏమిటో తెలియదు; కేవలం పొరపాటువల్ల యింత అస్పష్టంగా వచ్చింది అనుకొనడానికి అస్కారం లేదు; ఉద్దేశపూర్వకంగా పెట్టారని అనుకొంటున్నాను Subject to the provisions of Section 30, the ownership of any land held by a protected tenant shall stand transferred to and vest in him on the expiry of thirty days from the date of issue of a certificate of reservation under sub Section (2) of Section 30 and from that date the protected tenant shall be deemed to be the full owner of the land. అంటే యిక్కడ ఏమి చెప్పారంటే లేండ్ లార్డు తను యీ భూమిని స్వంతసాగు చేసుకొంటాను, తనకు కావాలి అని దరఖాస్తు పెట్టుకొని రిజర్వు చేసుకొన్న తేదీ నుంచి **30** రోజుల లోపల అని దీనిలో ఉన్నది. అగడువు దాటిన నాటికి అంటే ఏమి అర్థము? ఆ కౌలు దారుకా? మొత్తం కౌలుదార్లు అందరికా? ఇట్లా రిజర్వు చేసుకోకుండా ఉన్న భూములు అత్యధిక భాగం **75 80** పర్సెంట్ వరకు ఉన్నవి. నా అభిప్రాయం ఏమిటంటే—రిజర్వు చేసుకొన్న లాండ్స్ **10** పర్సెంట్ కూడా లేవు. మనం ఎంత లెక్క వేసుకొన్నప్పటికి, రిజర్వ్ చేసుకోకుండా ఉన్న భూములు **75** పర్సెంట్ వరకు ఉంటాయి. ఆ లాండ్స్ గురించి దీనిలో ఏమీ లేదు. ఆ లాండ్స్‌పైన ఓనర్‌షిప్ వాళ్ళకు దొరుకుతుందా, లేదా అన్నది యీ బిల్లులో లేదు. ఆ విధంగా ఆ సమస్య అస్పష్టంగా వదలివేస్తే వారికి ఓనర్‌షిప్ దొరకదు; ఘోరమైన అన్యాయం జరుగుతుంది. కాబట్టి ఆ అస్పష్టత తొలగించటానికి మంత్రిగారు ఆలోచించాలని కోరుతూ, నేను చెప్పిన విషయాలకు మంత్రిగారు సమాధానం చెబుతారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ జి. నాగేశ్వరరావు (రాజోలు—రిజర్వుడు):- **1954** లో ఆంధ్రలో కౌలుదారీ చట్టం చేసిన తర్వాత అక్కడ ఉన్న కౌలురైతులందరినీ భూముల నుండి తొలగించటం జరిగింది. మనం మద్రాసు రాష్ట్రంలో ఉన్నప్పటినుండీ, కొత్తగా వచ్చిన ప్రతి రెవిన్యూ మంత్రి కౌలుదార్ల రక్షణ చట్టం తీసుకు వస్తామని ప్రకటించటము, అప్పటినుండి ఆంధ్రలో కౌలురైతులను భూముల నుండి తొలగించటము జరుగుతూవస్తున్నది. కౌలు రైతులందరిని తొలగించిన తర్వాత కౌలుచట్టం వచ్చింది, ఆ చట్టంలో అనేక లోపాలు ఉండటంవల్ల యీ నాడు వున్న కౌలు రైతులను భూములనుండి తొలగించటం, వారిపైన కేసులు పెట్టి గెలవటం జరిగింది. హైదరబాదు కౌలుదారీచట్టంలో కౌలురైతులకు ఎక్కువ రక్షణలు కల్పించారు. ఆంధ్రచట్టంలో అటువంటి రక్షణలు లేవు. ఇప్పుడు

తీసుకువచ్చిన యీ బిల్లులో ఆరు సంవత్సరాలనుండి కౌలుదార్లుగా ఉన్నవారు రక్షితకౌలుదార్లుగా పరిగణింప బడతారని ఉన్నది. అంటే **1954** సంవత్సరం నుండి ఉన్న కౌలు రైతులను రక్షిత కౌలుదార్లుగా గుర్తిస్తారు అన్నమాట. అలా కాకుండా **1950** సంవత్సరంనుండి ఉన్న కౌలురైతులందరిని రక్షిత కౌలు దార్లుగా పరిగణిస్తారని యీ బిల్లును సవరిస్తే ఉపయోగకరంగా ఉంటుంది. హైదరాబాదు కౌలుదారీ చట్టంలో ఆరు సంవత్సరాలనుండి కౌలుదార్లుగా ఉన్నవారు రక్షితకౌలుదార్లుగా పరిగణింపబడతారు అని ఉన్నది. అదే యీ బిల్లులోకూడా పెట్టారు. అయితే **1950** నుండి **54** వ సంవత్సరం వరకు ఉన్న కౌలు రైతులకు **1950** చట్టం ప్రకారం హక్కులు లభించి ఉంటాయనే ఉద్దేశంతో మంత్రిగారు ఆరుసంవత్సరాల నుండి (అంటే **1954** సం. నుండి) కౌలుదార్లుగా ఉన్నవారు రక్షితకౌలుదార్లుగా పరిగణింపబడతారు అని పెట్టి ఉండవచ్చును. అయితే ఆంధ్రప్రాంతంలో ఆ విధంగా జరగలేదు కాబట్టి **1950** వ సంవత్సరం నుండి ఇప్పటివరకు ఉన్నటువంటి కౌలుదార్లు రక్షిత కౌలు దార్లుగా పరిగణింపబడతారని యీ బిల్లులో ఉన్న క్లాజును సవరించవలసి ఉంటుంది. పది సంవత్సరాల కాలంలో మధ్యమధ్య ఏ సంవత్సరమైనా, లాండ్‌హోల్డర్ భూమి సాగుచేయకుండా ఉంటే, ఆ భూమి మీద కౌలురైతు పిటీషన్ పెట్టుకొంటే, ప్రభుత్వ ఉద్యోగి ఆ భూమిని కౌలురైతుకు ఇవ్వవచ్చు అని ఒకక్లాజు ఉంది. అక్కడ "పది సంవత్సరములు" అని పెట్టవలసిన అవసరం లేదు. నాలుగు సంవత్సరాలనో, ఐదు సంవత్సలనో పెట్టి—ఆ ఐదు సంవత్సరాలలో లాండ్‌హోల్డర్ తన భూమిని సరిగా సాగుచేసుకోలేక పోతే, లేదా, ఆ ఐదు సంవత్సరాలు కంటి న్యూయన్స్‌గా సాగుచేయకపోతే ఆ భూమి కౌలురైతులకు ఇచ్చే ఏర్పాటు యీ బిల్లులో కల్పించాలని కోరుతున్నాను. ఇప్పుడు మనం పాస్‌చేసిన సీలింగ్‌బిల్లు ప్రకారం తెలంగాణాలో కూడ నాలుగున్నర ఫేమిలీహోల్డింగ్స్ మేరకు కౌలు దార్లను తొలగించటానికి అవకాశం ఉంది. కాని మంత్రిగారు "అలా తొల గించము; తెలంగాణాలో ఆ 3 ఫామిలీ హోల్డింగ్స్ మేరకే చూస్తాము" అని ఏదో చెబుతున్నారుగాని—అది యీబిల్లులో మాత్రం ఎక్కడా లేదు. ఆ విధంగా తెలంగాణా రక్షిత కౌలుదార్లను చాలామందిని ఎవిక్ట్ చేయటానికి అవకాశం ఉన్నది. ఆంధ్ర ప్రాంతంలో తోట భూములకు కూడ కౌలురేటు ఎంత ఉండాలో నిర్ణయించలేదు. విలువైన తోటలు (కొబ్బరి మొదలైన తోటలు) ఉన్నవి. ఆ తోట భూములకు కూడ కౌలురేటు ఎంత ఉండాలో నిర్ణయించాలి. పల్లపు భూములకు, నూతుల క్రింద సాగయ్యే భూములకు ఐదారు రెట్లు వస్తు పరిహారం ఇవ్వాలని చెప్పి, మెట్ట భూములకు **15** రెట్లు ఇవ్వాలని ఎందుకు

చెప్పారో నాకు అర్థం కావటంలేదు. మెట్ట భూములకుకూడ ఐదారు రెట్లే ఇవ్వాలనే విధంగా యీ బిల్లును సవరించాలని కోరుతూ విరమిస్తున్నాను.

*శ్రీ కె.వి. రంగారెడ్డి: అధ్యక్షా, ఈ బిల్లుపైన 19 మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. ఈ బిల్లులో పేర్కొన్న విషయాలు స్పష్టంగా లేవని, చాలా అనుమాన గ్రస్తంగా ఉన్నవని కొందరు గౌరవ సభ్యులు చెప్పారు. ఈ బిల్లును తగురీతి సవరించాల్సి ఉంటుందని సూచించారు. ఈ బిల్లులో అనుమాన గ్రస్తమైన విషయాలు లేవు. అన్ని విషయాలు స్పష్టంగానే ఉన్నవి; యీ బిల్లు లా డిపార్ట్‌మెంట్ వారిచే డ్రాఫ్ట్ చేయబడింది. సక్రమమైన ఉద్దేశంతో కూడిన సవరణలను గౌరవ సభ్యులు సూచిస్తే, వాటిని తప్పకుండా అంగీకరిస్తామని నేను గౌరవ సభ్యులకు హామీ ఇస్తున్నాను. మూడు ఫేమిలీ హోల్డింగ్స్ ఉన్నప్పుడు మహ్ఫూజ్ కౌలుదార్లు అవుతారా లేదా అని కె. యల్. నరసింహారావు గారు ప్రశ్నించారు. "ఈ బిల్లు ప్రకారం సామాన్యమైన కౌలుదార్లనుండి భూస్వాములు భూమి తీసుకొనుటకు ఎట్టి అభ్యంతరము ఉండదు; వారినుండి భూమి తీసుకొనే అవకాశం ఎందుకు కలిగించారు?" అని వారు అన్నారు. మామూలు కౌలుదార్లకు ఒకసారి భూమి కౌలుకుఇస్తే ఆరు సంవత్సరాల వరకు వారిని భూమి నుండి తొలగించకూడదని స్పష్టంగా చెప్పబడింది. ఆరు సంవత్సరాలైన తర్వాత ఆ కౌలుదార్లు తిరిగి ఆరు సంవత్సరాలకు భూమి కౌలు తీసుకొనే హక్కు ఉన్నది. పట్టాదార్లు మళ్లీ వారికి కౌలుకు ఇవ్వవచ్చును. కాని వారు ఖచ్చితంగా ఇవ్వాలని నిర్బంధంలేదు. పట్టాదార్లు ఇష్టం ఉంటే ఇవ్వవచ్చును. లేకపోతే లేదు. కాని ఆరు సంవత్సరాల మధ్య మాత్రం వారిని తొలగించటానికిగాని, వారికిచ్చిన భూమిలో కొంత భాగం తీసుకోటానికిగాని అవకాశం లేదని మనవి చేస్తున్నాను. తెలంగాణా చట్టం ప్రకారం కౌలుదార్లకు ఎంతభూమి ఉంచుకొనే హక్కు ఉన్నదో, ఆ భూమిని తిరిగి భూస్వాములు తీసుకొనే అవకాశం ఇందులో కల్పించబడిందని వారు సెలవిచ్చారు. ఈ బిల్లులో అటువంటి అవకాశంలేదు. ఈ యాక్టుఅయిన తేదీనుండి ఆరుమాసాలవరకు మూడుఫామిలీ హోల్డింగ్స్‌వరకుతీసుకో వచ్చును. అంటే—కౌలుదార్లవద్దనున్న భూమిలో మూడుఫామిలీ హోల్డింగ్స్ అని కాదు. తన స్వాధీనంలో ఉన్న భూమికి మూడుఫామిలీ హోల్డింగ్స్ పూర్తి అయ్యే కొరకు ఎంత భూమి అవసరమో అంత తీసుకొనే అవకాశము ఉన్నది. కాని, తెలంగాణాలో తీసుకొనే అవకాశం లేదు., అయితే ఇప్పుడు గవర్నమెంట్ వద్ద పెండింగ్‌లో ఉన్న అప్లికేషన్స్ మాత్రము పరిష్కారము చేస్తాముగాని, క్రొత్తగా ఎవరి అప్లికేషన్స్ అంగీకరింపబడవని స్పష్టంగా అందులో చెప్పబడింది.

"అంతకు పూర్వము దరఖాస్తులు మాత్రము పరిష్కారము చేస్తాము అని ఉన్నది గాని—క్రొత్త అప్లికేషన్స్ తీసుకోము—అని యీ బిల్లులో ఎక్కడా లేదు." అని కొందరు గౌరవ సభ్యులు ఆక్షేపించారు. అది సరియైన విషయము కాదు. ఫలానా తేదీకి పూర్వము ఇచ్చిన అప్లికేషన్స్ మాత్రమే మేము పరిష్కారము చేస్తాము అంటే—తర్వాత ఇచ్చే అప్లికేషన్స్ పరిష్కారము చేయము అని అర్థము అందులోనే ఆ అర్థం స్పష్టంగా ఉన్నది. ఫలానా తేదీలోపల ఉన్న అప్లికేషన్స్ మాత్రమే మేము పరిష్కారము చేస్తాము అంటే—తర్వాత వచ్చిన అప్లికేషన్స్ పరిష్కారము చేయము అని వేరే చెప్పవలసిన అవసరం లేదు. 30 దినముల లోపల అప్పీలు చేసుకొనవచ్చును, అంటే—30 దినముల తర్వాత అప్పీలు వినము—అని వేరే వ్రాయవలసిన అవసరం లేదు. ఆ విధంగా వ్రాయవలసి ఉంటే—ప్రతిచోటూకూడ—"ఇది అవును—ఇది కాదు" అని రెండు విషయాలు కూడ వ్రాయవలసి ఉంటుంది. కాబట్టి గౌరవసభ్యులు యీ విషయంలో సందేహించవలసిన అవసరం లేదు. మళ్లీ చదువుకొని amendments పెట్టే అవకాశం ఉన్నది ఇప్పుడు యిది Select Committee కి పోతుంది బిల్లు ప్రవేశపెట్టి వారి ఉద్దేశములో, వారి ఉద్దేశ్యములో ఏమి భేదం లేదు కనుక ఇప్పుడు ఉన్నది ఉన్నట్లుగా ఉంచేనే పూర్తి అవుతుంది. లేకుంటే సవరించేందుకు కూడ నేను సిద్ధంగా ఉన్నాను. అంతకు పూర్వము exemptions కొరకు ఎవరైతే applications యిచ్చినారో దానికి కొన్ని వివరాలు చెప్పబడ్డవి. Certificate వారికి దొరికిన తేదీనుంచి ఒక నెలవరకు వారు application యివ్వవచ్చునన్నారు. అయితే అవన్నీ నిర్ణీత తేదీ అంటే పూర్వం యిచ్చినవాటికే సంబంధిస్తాయి. వాళ్లు భూమికొరకు application యివ్వవలసి వస్తే సదానత్‌నామా పొందిన తరువాతనే application యిచ్చే అవకాశం ఉంటుంది. Exemption కొరకు అయితే తేదీకంటే పూర్వమే application ఉండవలసి వస్తుంది తెలంగాణాలో క్రొత్తగా application యిచ్చి కౌలుదారునుంచి భూమి తీసుకొనే అవకాశం ఉన్నదనే సందేహానికి యిందులో ఏమీ అవకాశం లేదని మనవి చేస్తున్నాను. ఈ బిల్లు ఆంధ్రకు progressive గా ఉన్నదిగాని, తెలంగాణా వాళ్లకు చాల నష్టం అని జేతి కేశవరెడ్డిగారు అన్నారు. ఈ నష్టం ఏ విధంగా ఉన్నదో యితర సభ్యులు చెప్పినారు. భూమి మళ్లీ తీసుకోబడుతుందని వారు సందేహించినారు దానికి నేను మనవి చేశాను. వీరు ఏమి నష్టం కలుగుతుందో వివరంగా చెప్పలేదు కనుక నేనుకూడ వారికి ఏమి నష్టం కలుగదు అని చెబితే చాలు ననుకుంటాను. Rent లో కూడ భేదం వున్నదని అన్నారు. మొట్టమొదట ప్రవేశపెట్టినప్పుడు దాని ఉద్దేశ్యములు మనవిచేస్తూ కొన్ని విషయాలలో భేదం ఉన్నదని

నేను అంగీకరించాను. ప్రతిఫలంలో, rent లో కొద్దిగా భేదం అయినది అన్నాను. కాని వారు ఎంత అతిశయోక్తిగా భేదం అయినదని చెపుతున్నారో అంత భేదం కాలేదు. ఆ భేదం తెలంగాణాకు ముందు ఉన్నది. దీనివల్ల ఎంత భేదం అయినదో మనవి చేస్తాను. శిస్తుకు రేగడి అయితే 75 రెట్లు, చలకా అయితే 60 రెట్లు, wet అయినట్లయితే 24 రెట్లు అన్నారు. Dry land కు అక్కడ cash రూపంలో ఉన్నది. యిక్కడ ధాన్యం రూపంలో ఉన్నది అన్నారు. అది సరైనది కాదు. Cash కొరకే ధాన్య చూపించినారు. Cash యివ్వమనే అభిప్రాయం అక్కడ లేదు. కనుక ఇప్పుడు cash నిర్ణయించే కొరకు rules చేసే అధికారం ప్రభుత్వం తీసుకున్నది. ఆ అధికారం ప్రకారం ఏ జిల్లాలో ఏ ప్రాజెక్టు క్రింద ఎన్ని భూములలో ఎంత పంట పండుతుందో కమిషన్ నిర్ణయిస్తుంది. ఈ ప్రకారం rent తీసుకోబడుతుంది గాని ప్రతిసారి ఎంత పంట పండుతుందో ఆ పంటనుబట్టి 4 వ భాగం యివ్వవలెననిగాని, తీసుకోవలెననిగాని దీని అభిప్రాయం కాదని నేను మనవి చేస్తున్నాను. ఈ ఉద్దేశ్యం పూర్తి అయ్యేటందుకు కావలసిన శబ్దములనే అక్కడ ఉపయోగించినాము. ఇంకా గౌరవ సభ్యులకు అస్పష్టంగా, సందేహాస్పదంగా కనబడేటట్లయితే సవరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని నేను మనవి చేస్తున్నాను. Rate చాల పెరిగించా, అనే విషయం గురించి నేను మనవి చేస్తున్నాను. 60 రెట్లు అంటే 60 రెట్లకు 2 రూపాయల శిస్తు చొప్పున 120 రూపాయలు అవుతుంది. చలకాకు సర్వసామాన్యంగా 2 రూపాయలు లేవు. రూపాయిపై చిల్లర ఉన్నది. రూపాయి పై చిల్లర అయితే దాదాపు 100 రూపాయల వరకు వస్తుంది.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : Rate of tenancy 4 times to the land revenue, 3 times to the land revenue, 5 times to the land revenue ఉన్నది గాని 60 times లేదు. పాత Act లో "మాల్ గుజారికా తిగుణా" అన్నారు.

శ్రీ కె. వి. రంగారెడ్డి : అదే చెబుతున్నాను. ఆంధ్రలో ఉన్నది చెబుతున్నాను. Wet లో మాల్ గుజారీకి మూడు వంతులు అన్నారు. బావి క్రింద అయితే మూడు వంతులు, చెరువు క్రింద 4వ వంతు అన్నారు. తెలంగాణాలో 15 నుంచి 30 రూపాయల వరకు ఉన్నది. 15 రూపాయలు అయినా 4 వంతులు అంటే 60 రూపాయలు అవుతుంది. 30 ఉంటే 120 రూపాయలు అవుతుంది. ఇక్కడ సేద్యమునకు 25% అన్నారు. మంచి భూమికి

యింత అని, పెద్ద భూమికి యింత అని యిందులో లేదు. 25% అంటే average న 10 బస్తాలు తీసుకుంటే 2½ బస్తాలు అవుతుంది average 15 తీసుకున్నప్పటికి 5 బస్తాలు అవుతుంది. కొద్దిగా తక్కువ అవుతుంది 120 అవుతుంది. ఇక్కడకూడ 30 రూపాయలు శిస్తుఉన్నచోట్ల 120 రూపాయలు అవుతుంది, శిస్తు 15 రూపాయలు ఉన్నచోట 60 రూపాయలు అవుతున్నది. ఈ విధంగా కొద్ది భేదం వస్తుంది. కాని గౌరవ సభ్యులు అనుకున్నంత భేదం లేదని మనవి చేస్తున్నాను. Commission పెట్టిన తరువాత పెద్ద భూములలో శిస్తుకు యింత ధాన్యం అని, మంచి భూములలో యింత ధాన్యం అని నిర్ణయించిన తరువాత ఆ భేదం కూడ చాలా తగ్గిపోతుందని నేను భావిస్తున్నాను. ఆ ఉద్దేశ్యముతోనే ఈ విధంగా పెట్టబడ్డది. ముందర కంటె కొంచెం ఎక్కువ అయినదని నేనుకూడ అంగీకరిస్తున్నాను. ఇప్పుడు ఆంధ్రలో wet భూమి కౌలుదారుకు యిస్తే వర్షాకాలంలో పండిన పంట మొత్తం యజమానే తీసుకుంటూ ఉన్నాడు. రెండవ పంట శెనగ, మినుములు ఏవైనా వేస్తే అవి, గడ్డి కౌలుదారు తీసుకుంటూ ఉన్నాడు. ఈ విధంగా అక్కడ భూస్వాములకు చాలా లాభం వున్నది. కౌలుదారుకు చాలా నష్టం ఉన్నది. కౌలుదార్ల నష్టము తగ్గించాము. భూస్వాముల ఆదాయము తగ్గించాము. తెలంగాణాలో ఉన్న దానికి, దీనికి కొంత భేదము ఉన్నది. అది తప్పని సరిగా ఉండవలసి వచ్చింది కనుక ఉండిపోయింది. గౌరవ సభ్యులు ఆ అవసరాన్ని గురించి ఆలోచించవలెనని మనవి చేస్తున్నాను. కొన్ని విషయాలు గౌరవ సభ్యులు చెప్పిన తరువాత తెలిసినవి. ఎరువు వేయవలసి వచ్చినప్పుడు భూస్వామే యిచ్చేవాడు. కౌలుదారు యిచ్చేవాడు కాదు. సేద్యం కొరకు ఖర్చులు కూడా భూస్వామే యిచ్చేవాడు అని కొందరు గౌరవ సభ్యులు చెప్పినారు. ఇప్పుడు గడ్డి పూర్తిగా కౌలుదారుకు యిచ్చినాము. ఎరువు వేసే బాధ్యతలు అన్నీ కౌలుదారుమీదే పెట్టినాము. వ్యవసాయమునకు అగు ఖర్చులన్నీ కౌలుదారే భరించవలెను. ఇదివరకు ఆంధ్రలో వుండిన విధానము చాల మారిపోయిందని, దానికి గౌరవ సభ్యులు అంగీకరించవలెనని మనవి చేస్తున్నాను. ఈ చట్టం అమలులోనికి వచ్చిన తరువాత కౌలుదార్లు సమూలం అయిపోతారు అనే భయాన్ని వెలిబుచ్చారు. అలాజరగదని చెబుతున్నాను. వారికి యథావిధిగా ఒక సంవత్సర కాలంవుంటుంది. దీనివలన కౌలుదార్లకు నష్టమేమీ కలుగదని, వుపయోగమే జరుగుతుందని మనవి చేస్తున్నాను. శ్రీ కేశవరెడ్డిగారు 25 సెక్షనులో చెప్పినవి 26వ సెక్షనులో లేకుండా చేశారు అన్నారు, నేను ఆ రెండు సెక్షన్స్ పరిశీలించాను. అటువంటి అభిప్రాయం ఆ రెండు సెక్షన్స్‌లో లేదు. రక్షిత కౌలుదార్లు యథావిధిగా వుంటారు.

ఎవరయితే రక్షిత కౌలుదార్లు కారో వారు మాత్రం—నేను చెప్పినట్లుగా—ఒక సంవత్సరం వరకు వుంటారు. వారి కౌలు పరిమితి యింకా ఎక్కువ వుంటే ఆ సమయం వరకు వుంటారు. ఆ ఆరేళ్ళ తరువాత మరల కొత్త కౌలు తీసుకొనే హక్కు కూడ వుంది. పట్టేదారు యిచ్చినట్లయితే వారు ఆ విధంగా తీసుకోవచ్చు. అంతేగాని, వారు హక్కులు చేశారనడం సరియైనది కాదని నేను మనవి జేస్తున్నాను. స్పష్టముగా లేకపోయినట్లయితే, వుద్దేశాలను, సిద్ధాంతాలను స్పష్టం చేయడానికి ఎంత మాత్రం అభ్యంతరం లేదని రాజ గోపాల్ నాయుడు గారికి మనవి జేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: ఇది ఎలాగూ సెలెక్టు కమిటీ ముందుకు పోతున్నది గనుక మీరు యిప్పుడు పెద్ద వుపన్యాసం చేయవలసిన అవసరంలేదు.

శ్రీ కె. వి. రంగారెడ్డి: కౌలుదార్లు చాలామంది తొలగించబడ్డారని చెప్పారు. అది నిజమే అయితే తొలగించకూడదని అధికారాలు యివ్వబడినవి. ఎక్కడయినా అలా జరిగినట్లయితే ఉద్యోగులకు application పెట్టవచ్చు.

దేవస్థానం భూములగురించి యిక్కడ కొంత చెప్పవలసి వుంది. చాలా మంది గౌరవసభ్యులు వీటిగురించి మాట్లాడారు. దేవస్థానం భూములగురించి ఆంధ్ర ఆక్టులో ఏమీలేదు. అయితే కొంతవరకు యీనాం అబాలిషన్ ఆక్టులో వుంది. అందులో కౌలుదార్ల సమస్య రాలేదు.

శ్రీ బి. శంకరయ్య (బుచ్చిరెడ్డిపాలెం—జనరల్): ఆంధ్రలో దేవాదాయపు భూములు కౌలుదారీ చట్టంక్రిందకు వచ్చాయి.

శ్రీ కె. వి. రంగారెడ్డి:— ఎందుకంటే — యీనాం అబాలిషన్ ఆక్టుప్రకారం వాటిని అబాలిష్ చేయవలయునని వున్నది గనుక కౌలుదారీ సమస్య అక్కడ పెట్టలేదు. ఇక్కడ exempt చేశారు. నేను అప్పుడు ఎండో మెంటు మంత్రిగా వుంటిని. ఇక్కడకూడ సీలింగునుండి exempt చేశాము. అలాగే టెనెన్సీ ఆక్టును దీనికి వర్తింపజేశాము. దానివల్ల వాళ్ళుకూడ రక్షిత కౌలుదార్లు అవుతారు. వారుకూడ తొలగింపబడరు. వారుకూడ reasonable rent యివ్వడానికి బాధ్యులు అవుతారు. అయితే యితర రక్షితదార్లకు వున్న కొనుక్కొనే హక్కుమాత్రం వీరికి — దేవాలయపు యీనాంలోని వారికి —

యివ్వలేదు. దానిని విమర్శించారు. బహుశా అక్కడ వున్న విషయాలను అర్థం చేసుకోవడంలో పొరబడి వుండవచ్చునని అనుకుంటున్నాను.

శ్రీ వి. ఎల్లారెడ్డి: దేవాలయపు భూములను కొన్నిటిని యిప్పుడు auction కు పెడుతున్నారు. అయితే వారికి కొనుక్కునే right తప్ప మిగిలిన rights అన్నీ వున్నాయి అంటున్నారు. దీనిబట్టి అనేక ప్రమాదాలు కలుగుతున్నట్లు కాదా?

శ్రీ కె. వి. రంగారెడ్డి: చట్టం అమలులోనికి వచ్చిన తరువాత ఆ అవకాశం వుండదు, కౌలుదార్లకు తప్పక యీ చట్టం న్యాయం చేకూరుస్తుంది.

శ్రీ కె. యల్. నరసింహారావు: తెలంగాణాలో కూడా దేవాలయపు భూములకు exemption లేదు, యీనాములకే ఆ విధంగా వుంది.

మిస్టర్ స్పీకర్: ఇదివరకు ఆక్షన్ పెట్టారు, కొత్తగా జరగనివ్వమంటున్నారు.

శ్రీ కె. వి. రంగారెడ్డి: వేలంవేసే అవకాశం యిందులో లేదని మనవి చేస్తున్నాను. ఎక్కడయినా జరిగితే, వారు ఉద్యోగులకు అప్లికేషన్ పెడితే వారు విచారిస్తారు.

ఇంకొక విషయం యిద్దరు, ముగ్గురు గౌరవసభ్యులు చెప్పారు. కౌలు యిచ్చినదానిని గురించిన రశీదు వ్రాతపూర్వకంగా వుంటేనే చెల్లుతుంది, లేకపోతే లేదు అనేదే ఆ విషయం. ఈ చట్ట అమలులోకి వచ్చిన తరువాత ఏ కౌలు ఎంత యివ్వబడింది అనేది వ్రాతపూర్వకంగా యివ్వవలయునని, దాని కాపీ ఒకటి తహసీల్‌లో వుంచవలయునని చెప్పాను. అది కౌలుదారుయొక్క రక్షణకే వున్నదని, అందుకు అది చాలా అవసరమని మనవి చేస్తున్నాను.

వేలం వేస్తున్నారనీ, చట్టవిరుద్ధమైన పనులు జరుగుతున్నాయనీ అన్నారు. చట్టవిరుద్ధంగా జరుగకుండా ఉద్యోగులు చూడాలి కాని, చట్టంలో ఎటువంటి మార్పుకూడా చేసే అవకాశం లేదని మనవిచేస్తున్నాను. కొన్ని విషయాలు అస్పష్టంగా ఉన్నాయన్నారు. వారు ఆ విషయాలకు సంబంధించిన సవరణలు తేవచ్చు. ఈ బిల్లు సెలక్టు కమిటీకి పోతుంది కనుక నేనింతకంటె ఎక్కువ విషయాలు చెప్పి సభాసమయమును తీసుకోనక్కరలేదు కాబట్టి నేనింతటితో సమాప్తం చేస్తున్నాను.

Mr. Speaker: The question is.

"That the Andhra Pradesh Tenancy Bill (Bill No.22 of 1960) be read a first time".

The motion was adopted.

Sri K. V. Ranga Reddy: Speaker, Sir : I beg to move "That the Andhra Pradesh Tenancy Bill, (Bill No. 22 of 1960) be referred to a Joint Select Committee consisting of 32 members, 24 members from the Assembly and 8 members from the Legislative Council; that this Assembly recommends to the Council that the Council do join the said Joint Select Committee and communicate to the Assembly the names of members to be appointed by the Council to the said Joint Select Committee.

1. Sri K. V. Ranga Reddy, Minister for Revenue.
2. Sri R. Lakshmi Narasimham Dora.
3. Sri B. Srirama Murthy.
4. Sri Krishnam Raju Bahadur.
5. Sri Seerla Brahmayya.
6. Sri Kammil Appa Rao.
7. Sri Kalluri Chandramouli, Minister for Co-operation.
8. Sri V. Kodanda Rami Reddy.
9. Sri R. B. Ramakrishna Raju.
10. Sri C. P. Thimma Reddy.
11. Sri M. Rajaram.
12. Sri P. V. Narasimha Rao.
13. Sri K. Koti Reddy.

14. Sri Goka Ramalingam.

15. Sri Madhavrao Deshpande.

16. Sri M. N. Lakshmi Narasayya.

17. Sri P. Sundarayya.

18. Sri K. L. Narasimha Rao.

19. Sri Uppala Malsoor.

20. Sri A Venkatrama Raju.

21. Sri D. K. Satya Reddy.

22. Sri J. Chandramouli.

23. Sri P. Rajagopala Naidu.

24. Sri S. K. V. Krishnavataram."

Mr. Speaker: Motion moved.

Sri P. Sundarayya: By what time should that Joint Select Committee give the report to the Assembly. Some time limit should be fixed.

Sri P. Sundarayya: I beg to move an amendment :

"That the report of the Joint Select Committee be presented to this House before the next sitting of the House".

Mr. Speaker: Amendment moved.

(Pause).

Sri K.V. Ranga Reddy: I accept that amendment, Sir.

Mr. Speaker: The question is.

"That the Andhra Prades Tenancy Bill, (Bill No. 22 of 1960) be referred to a Joint Select Committee consisting of

32 members, 24 members from the Assembly and 8 members from the Legislative Council; that this Assembly recommends to the Council that the Council do join the said Joint Select Committee and communicate to the Assembly the names of members to be appointed by the Council to the said Joint Select Committee.

"That the report of the Joint Select Committee be presented to this House before the next sitting of this House"

1. Sri K. V. Ranga Reddy, Minister for Revenue.
2. Sri R. Laxmi Narasimham Dora.
3. Sri B. Srirama Murthy.
4. Sri Krishna Raju Bahadur.
5. Sri Seerla Brahmayya.
6. Sri Kammili Appa Rao.
7. Sri Kalluri Chandramouli, Minister for Co-operation.
8. Sri V. Kodanda Rami Reddy.
9. Sri R. B. Ramakrishna Raju.
10. Sri C. P. Thimma Reddy.
11. Sri M. Rajaram.
12. Sri P. V. Narasimha Rao.
13. Sri K. Koti Reddy.
14. Sri Goka Ramalingam.
15. Sri Madhavrao Deshpande.
16. Dr. M. N. Lakshmi Narasayya.

17. Sri P. Sundarayya.

18. Sri K. L. Narasimha Rao

19. Sri Uppala Malsoor.

20. Sri A. Venkatrama Raju.

21. Sri D. K. Satya Reddy.

22. Sri J. Chandramouli.

23. Sri P. Rajagopala Naidu.

24. Sri S. K. V. Krishnavataram

మిస్టర్ స్పీకర్: ఇది జాయింట్ సెలక్టు కమిటీకి రిఫర్ చేయబడినది. ఈ వేళ్టికి సభ వాయిదా వేస్తున్నాను. రేపు ఉదయాన ఎనిమిదిన్నర గంటలకు సమావేశమవుదాము.

(The House then adjourned)

Vol. IX
No 7

17th July, 196
Sunday
26th Ashadha, 188

नित्यमेव जयते

ANDHRA PRADESH LEGISLATIV ASSEMBLY DEBATES

Official Report

PART II - Proceedings other than Questions and Answers.

CONTENTS

PAG

Point of Information
re : Release of certain employees of the Government of India arrested in connection with their strike ... [48

Calling attention to matters of urgent public importance
re : Admission of Harijan students into the educational institutions in Telangana ... [482 -

Messages from the Council :
re : The Andhra Tenancy Rights Protection Bill, 1960 ... [48
re : Nominations to the Committee on Subordinate Legislation

Government Bill :
The Hyderabad Municipal Corporations (Andhra Pradesh Amendment) Bill, 1960. Passed ... [487 -

Note:—*at the commencement of the speech denotes confirmation not received in time from the Member.

Printed By Nagarjuna Printing Works, Hyderabad.
For the Director, Government Press, Hyderabad.

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[Part II - Proceedings other than Questions and Answers]

OFFICIAL REPORT

Twenty first day of the Tenth Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Sunday, the 17th July, 1960.

The House met at Half Past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

[Questions and Answers.]

(See Part I)

POINT OF INFORMATION

re :—Release of Certain Employees of the Government of India arrested in connection with their Strike

*శ్రీ పి. సుందరయ్య (గన్నవరం):— అధ్యక్షా, ఈరోజు పత్రికలలో కేంద్ర ప్రభుత్వోద్యోగస్థులు సమ్మెచేస్తున్న దానిని విరమించుకుంటున్నట్లు చూశాము. అందుచేత ప్రభుత్వము అరెస్టయిన వారిని వెనువెంటనే విడుదలచేస్తే వారు బయట యింతవరకు పనిలోకి పోకుండా ఉన్నవారికి చెప్పి— (రేపు ఆదివారము కనుక రాకపోవచ్చు)—సోమవారంనాడు పనిలోకి వెళ్ళడానికి తోడ్పడతారు. ప్రభుత్వముదానిగురించి ఏమయినా ఆలోచిస్తే, వెనువెంటనే ఏమిచర్య తీసుకుంటారో ముఖ్యమంత్రిగారు శలవిస్తే బాగుంటుంది.

*ముఖ్యమంత్రి (శ్రీ డి. సంజీవయ్య):— అధ్యక్షా, సమ్మెను విరమించుకోడం చాల సంతోషదాయకమైన వార్త. సమ్మెసందర్భంగా కొంతమందిని అరెస్టు చేయడం జరిగింది. కొంతమందిమీద కేసులు కూడా పెట్టడం జరిగింది. సమ్మెకు సంబంధించిన విషయాలు పరిష్కరించడానికి Cabinet Sub-Committee ఏర్పాటుచేశారు. వీలైతే యీరోజే Cabinet Sub-Committee meeting వేసుకుని యీ question ఆలోచనచేస్తాం. Sympathetic గా consider చేస్తామని మాత్రం మనవి చేయగలను.

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re :—Admission of Harijan Students into the Educatioual Institutions in Telangana

మిస్టర్ స్పీకర్ :— కూర్మయ్యగారూ, షెడ్యూల్డు క్యాస్టు పిల్లలను తెలంగాణాలో చేర్చమని కోరుతూ ఒక ప్రతిపాదన.

*శ్రీ వి. కూర్మయ్య :— అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత హరిజనులకు మాత్రం ఆంధ్రప్రదేశ్ ఒక యూనిట్‌గా ఉంటే బాగుంటుందని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. గత సంవత్సరం షెడ్యూల్డు క్యాస్ట్సు వారము ఉస్మానియాయూనివర్సిటీలోనే చదువుకుని ప్యాసై మేము పై తరగతులకు రావాలనుకున్నప్పటికీ అక్కడ ప్రిన్సిపాల్సు, వైస్ ఛాన్సలర్ అంగీకరించలేదు. "మీ రీజియనల్ కమిటీ డైరక్షను ఉంది" దానిక్రింద షెడ్యూల్డు క్యాస్ట్సు సీట్సు సర్‌ప్లస్‌గా ఉన్నప్పటికీ అర్జీలు లేనప్పటికీ ఆ సీట్లను జనరల్ సీట్లుగా కన్వర్టు చేయబోతున్నాం. కాబట్టి ఒకవేళ ఆంధ్రనుంచి వచ్చినట్టి షెడ్యూల్డు క్యాస్ట్సు అయినాసరే ఎవరైనాసరే ఇవ్వడానికి వీలులేదు" అని కాలేజి అథారిటీస్ చెబుతున్నారు. నేను ప్రిన్సిపాలుతో మాటలాడాను. ఇదిచాల అన్యాయం అనుకుంటాను. ఆంధ్రలోకూడా ప్రొఫెషనల్ కాలెజెస్‌కి సెలెక్షన్ కమిటీస్ ఉన్నాయి. ఒకవేళ శ్రీకాకుళం విశాఖపట్నం ప్రాంతాల సీట్లు మిగిలిపోతే సర్కార్లకి యిస్తారు. సర్కార్సులో మిగిలిపోతే సీడెడ్ డిస్ట్రిక్ట్సుకి యిస్తారు. ఆ విధముగా ఇస్తున్నారు. ఇప్పుడు ప్రభుత్వము హరిజనులకు చాల సహాయం చేస్తున్నది దానిని ఎవరూ కాదనలేరు. స్కాలర్షిప్సుద్వారా. సీట్సుద్వారా, మార్కుల్ని తగ్గించటంద్వారా సీట్సు ఇస్తున్నారు. మహావస్తే ఆంధ్రనుంచి ముగ్గురో నలుగురో వస్తారు. పాత విద్యార్థులు ఉన్నారు. అధ్యక్షా యిక్కడ, మా అమ్మాయి P.U.C- ఇక్కడ చదువుకుని fass అయినది. B.A. లో చేర్చాలంటే యీ విధముగా రూల్సు వచ్చాయని ప్రిన్సిపాలు చెబుతున్నారు. ఇంతవరకు అది announcement చేయలేదు. ఆంధ్రావారు వస్తే చేర్చుకోము అని యిదివరకు announce చేసిఉంటే ఇంకొక యూనివర్సిటీలో యితర కాలేజీలలో చేర్చుకునే వాళ్లం. అక్కడ ఆంధ్రా యూనివర్సిటీ కాలేజీలకు అడ్మిషన్సు అయిపోయాయి. ఎక్కడకువెళ్ళినా సీట్సు దొరకవు. వస్తాయని requisite amount కట్టిఉన్న విద్యార్థులు కొద్దిమంది ఉన్నారు. 1500 మందిఉన్న ఉస్మానియా వుమన్సు కాలేజీలో నలుగురు మాత్రమే షెడ్యూల్డు క్యాస్ట్సుకు చెందిన వారున్నారు. దాంట్లో

the Educational institutions in Telangana.

ఇద్దరు మాత్రమే నుసవై ప్రభుంచి వచ్చిన వారున్నారు. Last year rules ప్రకారం. ఈ సంవత్సరం రీజియనల్ కమిటీ రూల్సు డైరెక్షన్సు యిచ్చినట్లు తెలుస్తున్నది. అసిస్టెంటు శక్రెటరీల పిల్లలు. Last year ఇక్కడ చదువుకున్నవారికి యిక్కడ సీట్సు లేవంటే చాల బాధపడుతున్నారు. last year వరకూ ఉన్నాయి, ఉద్యోగస్థుల పిల్లలకు కొంత Percent ఈ కాలేజీలో యివ్వాలని, ఇక్కడ శెక్రెటేరియటులో పని చేస్తున్నవారు ఇక్కడ ఒక కుటుంబం, వైజాగ్ లోనో గుంటూరులోనో మరొక కుటుంబం ఉండడం చాల బాధగానే ఉంది. ఆంధ్ర ప్రదేశ్ capital అయిన తరువాత ఉద్యోగస్థుల పిల్లలకు సహాయం చేయడం, చిక్కులన్నీ తీర్చడం ప్రభుత్వం యొక్క విధి. ఇదంతా యూనివర్సిటీ పని, మాకేమీ సంబంధం లేదని ప్రభుత్వం అనవచ్చు. అప్పుడప్పుడు విద్యామంత్రిగారు అంటూ ఉంటారు. ప్రభుత్వమువారు డైరెక్షన్సు యిస్తున్నారు. మెడికల్ కాలేజీలలో "ఈ కులాలవారికి ఇన్ని సీట్లు, ఈ కులాలవారికి ఇన్ని సీట్లు." అని percentge of marks నిర్ణయించేది యూనివర్సిటీ అయినప్పటికీ డైరెక్షను ప్రభుత్వం యిస్తున్నది. కనీసం మెడ్యూల్డు క్యాస్ట్స విద్యార్థులకైనా సీట్సుయివ్వాలి ఆంధ్ర నుంచి యిక్కడకువచ్చిన కొద్దిమందికైనా యివ్వాలి. M. A. కొరకు 4 గురు స్టూడెంట్సు వచ్చారు. వారికి సీట్సు యివ్వడానికి వీలులేదని వైస్ ఛాన్సలరు, కాలేజి ప్రిన్సిపాలు చెప్పారు. కనీసం మెడ్యూల్డు క్యాస్ట్సకైనా యిప్పుడు మిగిలిన సర్ప్లస్ సీట్లలో, ఆంధ్రనుంచి వచ్చిన విద్యార్థులకు యిప్పించాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

*విద్యాశాఖమంత్రి (శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు) :— అధ్యక్షా. ఈ కాగితం నాకు ఇప్పుడే ఇచ్చారు. దీని భోగట్టా పూర్తిగా తెప్పించడానికి సాధ్యం కాదు. కాని నాకు తెలిసినంతవరకు తమ ముందు పెడతాను. సాధారణముగా విశ్వవిద్యాలయాలు స్వేచ్ఛను అనుభవించాలి. వారి autonomy ని enjoy చేయడం సబబైన పని. ప్రభుత్వం ఎప్పుడూ, విద్యామంత్రిగా వచ్చిన లగాయతు యింతవరకు నేను ఎప్పుడూ విశ్వవిద్యాలయాల విషయాలలో జోక్యము కలుగ జేసుకోలేదు. విశ్వ విద్యాలయాల వారు జోక్యము కలుగ జేసుకో వలసినదని అడిగినాకూడ మేము జోక్యము కలుగజేసుకోలేదు. అయితే ఇది ఒక చిత్రమైన విషయము. ఉస్మానియా యూనివర్సిటీలో మాత్రం వారికి పూర్తిగా స్వేచ్ఛ లేదు. ఈ విషయం రీజియనల్ కమిటీలో ఇంతకు ముందు ఒకసారి చెప్పాను. వారికి పూర్తి స్వేచ్ఛ యివ్వడం సరియైన పద్ధతి. విశ్వ విద్యాలయాల ఉపాధ్యక్షులు ఒక విద్యా వేత్త,

ఆయన తెలిసినవారు కనుక ఏ విషయం ఏమి చేసుకోవాలనే విషయం వా వదిలిపెడితే మంచిదని చెప్పాము. వారికి సంక్రమించిన తెలంగాణా హక్కు రీత్యా వారికున్న హక్కులను రీజియనల్ కమిటీ వినియోగించుకుని కొ rules and regulations అడ్మిషన్సు కొరకు చేశారు. ఉస్మానియా విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షులవారి పనల్లా యీ rules and regulations ప్రకా రం చెప్పడం తప్పితే ఆయనకు ఏ విధమైన స్వేచ్ఛా లేదు. ఇది విపరీతమైన విషయము. ఎక్కడా ఏ విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షులూ ఆ పరిస్థితిలో లేరు. అయితే ఉన్న సుగుణం ఏమంటే గౌరవ సభ్యులలో కొందరుసిండికేటు మెంబర్సుగా ఉన్నారు. వారు జాగ్రత్తగా దానిని పరిశీలిస్తారనే ఆశ మాకు లేకపోలేదు. అందు వలన న్యాయాన్యాయాలను వారు సరిగా చేసి, ఏదైనా rules and regulations లో ఒక్కొక్క సారి discretion ఉపయోగించుకోవలసిన అవసరం ఉంటుంది, మాటవరసకు మన రాష్ట్రంలో ఉన్న మూడు విశ్వవిద్యాలయా లల్లో ఆంధ్ర విశ్వవిద్యాలయం, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షు లకు పూర్తి స్వేచ్ఛ ఉంది. వారికి ఎవరిని చేర్చుకోవాలి, ఎవరిని చేర్చుకోకూడదు, ఏ విధముగా చేర్చుకోవాలి, ఏ విధంగా చేర్చుకోకూడదు అనే అంశాలలో పూర్తి అయిన స్వేచ్ఛ ఉంది. ఇక్కడ అలా లేదు. ఎందుకంటే హక్కుల పద్ధతిలో ఇక్కడ ఉన్న రీజియనల్ కమిటీయొక్క డైరెక్షన్సు ప్రకారం వారు act చేయాలి, వారికి పూర్తిస్వేచ్ఛ లేదు. ఇప్పుడు ఆంధ్ర విశ్వవిద్యాలయ ములో ఎక్కడ నుంచి ఎవరిని చేర్చుకోవాలి అనే అంశంపై వారికి పూర్తిస్వేచ్ఛ ఉంది. కేవలం ఆంధ్రి జిల్లాలలో మాత్రమే కాక విశాలాంధ్రలో ఉన్న అన్నిజిల్లా లలో ఉన్న పిల్లలను చేర్చుకోడానికి అవకాశాలున్నాయి. ఆంధ్ర విశ్వవిద్యా లయాలలో. అంతేకాదు. భారతదేశంలో ఉన్న పౌరుల బిడ్డలనుకూడా చేర్చుకో డానికి వారికి వీలుంది. ఇక్కడ అలాకాక ఆంధ్రలోనే ఆంధ్ర భాగంలో ఉన్న బిడ్డలనుకూడా చేర్చుకోడానికి వీలులేదు. అంతేకాదు. వారు ఇక్కడ కాపురం ఉండి M.L.A. లు గాని, Advocates గా, Doctors గా practice చే settle అయినవారి పిల్లలనుకూడా చేర్చుకోడానికి వీలులేని పరిస్థితి ఏర్పడి ఉంది అయితే సుగుణం ఏమంటే అయిదు సంవత్సరాలు మాత్రమే రక్షణ ఉందికను -ఇంకా దానిని పెంచకపోతే వచ్చేసంవత్సరంతో బహుశా యీ నిబంధన లేకుండ వీలవుతుందని ఆశించవచ్చు-ఈ సంవత్సరంలో వైస్ ఛాన్సలర్‌కు ఏవిధమైన ప్రి[illegible] లేదు. ఏమి చేయడానికి. కాని ఏదో కొంత reciprocal basis లో ఆ [illegible] విద్యాలయంతో ఇక్కడవారిని కొంతమందిని చేర్చుకుని అక్కడవారిని ఇక్క[illegible] కొంతమందిని చేర్చుకోడానికి కొన్ని subjects లో మాత్రమే. అంటే అక్క[illegible]

నీ subjects లో యిక్కడ ఉన్న subjects లో—అదే విధముగా మార్పుగా చేర్చుకోడానికి అవకాశాలు కల్పించారు. ఇక్కడకూడా scheduled castes కి scheduled tribes కి backward communities కి ఒక శాతము ఇచ్చారు. ఇవ్వకపోలేదు రీజియనల్ కమిటీ. ఆ ప్రకారం చేర్చుకుంటున్నారు. అయితే అది తెలంగాణాకు మాత్రం పరిమితమైనది. గౌరవ సభ్యులు కూర్మయ్య గారు సూచించినట్లుగా అక్కడనుంచి వచ్చి యిక్కడ చదువుకునే పిల్లలుగాని, ఇక్కడే కాలేజీలో చదువుకుని ఉత్తీర్ణులైన పిల్లలకుకూడా—అంటే మాటవరసకు Nizam's College లోనో మరొక కాలేజిలోనో B.A. pass అయాక M.A. చదుకోవాలంటే ఇక్కడ పరీక్ష యిచ్చినప్పటికీ సాధ్యం కాకుండా ఉంది. ఉన్న నిబంధనల ప్రకారం Vice-Chancellor చేయడానికి సాధ్యము కాదు. మన గౌరవసభ్యులు కొంతమంది సిండికేట్‌లో సభ్యులుగా వున్నారు కనుక వారి దృష్టికి తెస్తే మార్పుచేయడానికి వీలవుతుందేమో నాకు తెలియదు. నేను ఆలోచించే చూస్తే ఇది వారు చేయడానికి హక్కులేదు. ఒకసారి శాసనసభ శాసించి తరువాత ఎవ్వరు ఏమీ చేయడానికి సాధ్యముకాదు. This is the supreme body. అదే విధముగా తెలంగాణా రీజియనల్ కమిటీకి కూడా supreme powers వున్నవి. కనుక వారు direction ఇచ్చిన తరువాత ఆ direction దాటి చేయడానికి Vice-Chancellor కు గాని, సిండికేటుకుగాని, యూనివర్శిటీకిగాని అధికారము వుందని నేను అనుకోను. అయినా వారు చెప్పిన విషయానికి జవాబు చెప్పాలి కనుక నాకు తెలిసినంత భోగట్టా చెప్పాను. ప్రత్యేకమైన విషయములుంటే Vice-Chancellor గారికి వ్రాయమని సలహా చెబుతున్నాను.

*శ్రీ మౌలాసాహెబ్ (ఉదయగిరి) :— అధ్యక్షా, నేను నిన్న తమకు ఇచ్చిన ఉత్తరమును మంత్రిగారికి పంపినందుకు సంతోషము. హైస్కూల్సులో గాని, ఇతర స్కూల్సులోగాని చదివే పిల్లలకు ఒకే పర్యాయము 6 మాసాల జీతము కట్టవలెననియు, అట్లా కట్టనివారికి ప్రవేశము లేదనియు ఒక ఉర్దూ పత్రికలో పడిన విషయాన్ని చూశాము, అది ఎంతవరకు యదార్థమో తెలియదు.

మిస్టర్ స్పీకర్ :— గౌరవ సభ్యులు వెళ్ళి మంత్రిగారితో మాట్లాడారుకదా!

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు :— అధ్యక్షా, వారు [illegible] ఇచ్చారు. నేను కలెక్టరికి [illegible]కూడా ఇచ్చాను.

MESSAGES FROM THE COUNCIL

re :– The Andhra Tenancy Rights Protection Bill, 1960.

Mr. Speaker : I have received the following message from the Hon. Chairman, Legislative Council.

"In accordance with Rule 174 of the Andhra Pradesh Legislative Council Rules, I transmit a copy of the Andhra Tenancy Rights Protection Bill1,960 as passed and agreedto by the Legislative Council on 16th July without any amendment and signed by me.

re :– Nominations to the Committee on Subordinate Legislation.

Mr. Speaker: The Chairman, Legislative Council has agreed to nominate the following 4 members for the subordinate Legislation Committee for a period of one year :

1. Sri M. Anandam.
2. Sri Adikesavulu Naidu.
3. Sri H. K. Sherwani.
4. Sri M. V. Sastry.

ఆంధ్ర రైతుల రక్షణ బిల్లు కౌన్సిలులో ఏమీ సవరణలు లేకుండా pass అయినది. Tenancy Bill కు సంబంధించిన Joint Select Committee కి 24 మందిని అసెంబ్లీనుంచి, 8 మందిని కౌన్సిలునుంచి వేసినట్లుగా వున్నారు. సీలింగ్ అండ్ అగ్రికల్చరల్ హోల్డింగ్సు బిల్లు ఏమీ సవరణలు లేకుండా కౌన్సిలులో ప్యాసు అయింది అని చైర్మన్‌గారు వ్రాశారు. తరువాత హైదరాబాదు కార్పొరేషన్ బిల్లు గవర్నరుగారి దగ్గరకు పోయింది. వారి దగ్గర నుంచి తెలంగాణా రీజినల్ కమిటీకి పంపించవలసిందిగా తిరిగి వచ్చింది. అందువల్ల ఇప్పుడు రీజనల్ కమిటీకి పంపిస్తారు. పంపిస్తే మనదగ్గరకు మధ్యాహ్నమునకు వస్తుంది మళ్లీ 4½ గంటలకు సమావేశమవుదాము. అప్పుడు ఒక అరగంటలో అయిపోతుంది. Public opinion కు పంపడము మొదలైనవేమీవుండవు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- On a point of information, Sir. గవర్నరుగారు రీజినల్ కమిటీకి ఎందుకు పంపించమన్నారో చెపుతారా? ఆ text ను తెలియపరుస్తారా?

GOVERNMENT BILL : THE HYDERABAD MUNICIPAL CORPORATIONS (ANDHRA PRADESH AMENDMENT) BILL, 1960.

The Chief Minister (Sri D. Sanjivayya) : Sir, I beg to move the following motion :-

"That the Hyderabad Municipal Corporations (Andhra Pradesh Amendment) Bill, [illegible] be referred to the Regional Committee for [illegible] report to the Assembly immediately.

Mr. Speaker : Motion moved. (Pause)

మిస్టర్ స్పీకర్:- మన [illegible] గవర్నరుగారికి పంపించాము. గవర్నరుగారి [illegible] కుర్కి-ది.

Notwithstanding anything contained in Rules 104 to 128, the provisions hereinafter made in relation to regional Bills shall apply to all such Bills; and if any question arise wether a Bill is a regional Bill or not, the question shall be referred to the Governor and a certificate issued by him in this behalf shall be final.

ఇది రాష్ట్రపతి ఇచ్చిన ఆర్డరు. గవర్నరు డిసైడు చేయవచ్చునా, అనే సమస్య వస్తుంది. కాని 200 వ ఆర్టికల్ ప్రకారం గవర్నరుకు పంపిస్తాము.

When a Bill has been passed by the Legislative Assembly of a State or, in the case of a State having a Legislative Council, has been passed by both Houses of the Legislature of the State, it shall be presented to the Governor and the Governor shall declare either that he assents to the Bill or that he withholds assent therefrom or that he reserves the Bill for the consideration of the President.

Provided that the Governor may, as soon as possible after the presentation to him of the Bill for assent, return the Bill if it is not a Money Bill together with a message requesting that the House or Houses will reconsider the bill or any specified provisions thereof and, in particular, will consider the desirability of introducing any such

amendments as he may recommend in his message andwhen a Bill is so returned, the House or Houses shall reconsider the Bill accordingly and if the Bill is passed again by the House or Houses with or without amendments and presented to the Governor for assent, the Governor shall not withhold assent therefrom.

'ఈ క్లాజులను reconsider చేయండి' 'అనిగాని, ఈ లోపాలను సరిచేయండని' గాని అడిగినప్పుడు శాసనసభ reconsider చేయాలి కాబట్టి ఈ బిల్లు రీజినల్ పంపిస్తున్నాము.

Sri. K. Brahmananda Reddy: When it is sent to the Governor, the Governor can refer it back saying that is may be sent to the Regional Committee. You were kind enough to agree and sent it to the Governor. The Governor will send it to the Assembly so that it could be referred to the Regional Committee. There are two points to refer back the Bill. One is the point specifically raised in the House that it should be sent to the Regional Committee. Then it may be referred to the Governor in the usual course. The other point is this. If the Governor thinks that that there is any lacuna, he may send it back to us under Genral Powers also and then it may be considered straight, taking it that he has sent it for reconsideration.

*శ్రీ ఎస్. కె. వి. కృష్ణావతారం :- స్పీకరుగారు, చైర్మన్‌గారు సంతకం పెట్టి గవర్నరుగారికి పంపాలని రూల్స్‌లో వుంది. దానికి కారణం చెప్పవలసిన అవసరం లేకుండా, ఏ కారణం లేకుండానే, రికన్సిడరేషన్‌కు పంపే అధికారం గవర్నరుగారికి వుంది. కాని నిన్న మనం డిస్కషన్‌లో రీజినల్ కమిటీకి పంపించకుండా పొరబాటు చేశాము, అందువల్ల మనమే కోరామనే అర్థం రావచ్చునను కోండి. అది మనందరకూ తెలుసు. కాని ఏ కారణంతోనైనాగాని, లేదా కారణం చెప్పే అవసరం లేకుండానే గవర్నరుగారు రికన్సిడర్ చేయమని పంపించవచ్చు కనుక గోపాలకృష్ణయ్యగారు చెప్పినదానిలో సబ్‌స్టెన్స్ లేదు. గవర్నరుగారు రికన్సిడర్ చేయవలసినదని పంపారు. కనుక మొత్తం జరిగిన ప్రొసీడింగ్స్ అన్నీ క్వాష్ అయిపోతాయన్నమాట. మామూలు రూల్స్ ప్రకారం బిల్లుకు ఎమెండ్‌మెంట్ ఇప్పుడు తీసుకువస్తున్నారన్నమాట. అందువల్ల ఇక దీని విషయం చర్చించవలసిన అవసరం లేదని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

Mr. Speaker : I agree with the replies given by the three Hon. Members. దీనిలో తప్పు ఏమీ లేదు. గవర్నరుగారు కన్సిడర్ ది బిల్లు అనవచ్చు. లేకపోతే desirability of introducing such amendments as may be recommended అనవచ్చు. ఇవన్నీ ఎమెండ్ మెంట్స్ క్రిందకు వస్తాయి. కాబట్టి గోపాలకృష్ణయ్యగారూ, You have missed the point. బిల్లు సెకండ్ రీడింగ్ చదువుతున్నాము. ఇప్పుడు దీనిని రీజనల్ కమిటీకి పంపించాలని ఎవరైనా ఎమెండ్ చేయవచ్చు. కాబట్టే కన్సిడర్ చేయమని వచ్చింది. The amendment viz., that the bill at that stage be referred to the Regional Committee or Select Committee or public opinion is in order.

The question is :

That the Hyderabrd Municipal Corporations (Andhra Pradesh Amendment) Bill, 1960 be referred to the Regional Committee for consideration and report to the Assembly immediately.

The motion was adopted.

The House then adjourned to meet at 4 p.m. the same day.

The House reassembled at 4 p.m.

(Mr. Speaker in the Chair)

Sri K. Achuta Reddy : Sir, Under Rule 164-K of the Andhra Pradesh Legislative Assembly Rules, I beg to present the report of the Regional Committee on the Hyderabad Municipal Corporations (Andhra Pradesh Amendment) Bill 1960.

Sri D. Sanjivayya : Sir, I beg to move that the Hyderabad Municipal Corporations (Andhra Pradesh Amendment) Bill 1960 as reported by the Regional Com-mittee be read a second time.

Mr. Speaker : Motion moved

(Pause)

Mr. Speaker : The question is

That the Hyderabad Municipal Corporations (Andhra Pradesh Amendment) Bill 1960 as reported by the Regional Committee be read a second time

The motion was adopted.

Clauses 2—6.

Mr. Speaker : The question is :

That Clauses 2 to 6 do stand part of the Bill.

The motion was adopted.
Clauses 2 to 6 were added to the Bill.

Clause

Mr. Speaker : The question is :

That Clause 1 do stand part of the Bill.

The motion was adopted.
Clause 1 was added to the Bill.

Preamble

Mr. Speaker : The question is :

That the preamble do stand part of the Bill.

The motion was asdopted .
The preamble was added to the Bill.

Sri D. Sanjivayya : Sir. I move :
"That the Hyderabad Municipal Corporations (Andhra Pradesh Amendment) Bill, 1960 Bill be read a third time and passed."

Mr. Speaker : Motion moved.

(Pause)

Mr. Speaker : The question is :

" That The Hyderabad Municipal Corporations (Andhra Pradesh Amendment) Bill, 1960, be read a third time and passed."

The motion was adopted and the Bill passed into law.

Mr. Speaker : The House is now adjourned sine Die.

The House then adjourned since Die.